ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారము, సెప్టెంబర్ 01, 2008

ఐదవ సమావేశము, సంపుటము **V** నంబరు 5

సర్వధారి నామ సంవత్సర భాద్రపద శు. 2.

**MONDAY, THE 1ST SEPTEMBER, 2008**

**FIFTH SESSION, VOLUME V, NO.5**

**10 BHADRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు, సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ వి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## సోమవారము, సెప్టెంబర్ 01, 2008

## విషయ సూచిక

1. ప్రకటన :

ప్రభుత్వ బిల్లులలకు సవరణల గురించి.

2. సభా కార్యక్రమము :

వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

4. స్వల్ప వ్యవధి ప్రశ్నలు.

5. 311వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు.

   1. మెదక్ పురపాలక ప్రాంతంలో I.L.S. పథకం క్రింద లబ్ధిదారులకు డబ్బు చెల్లించుట గురించి.
   2. విశాఖపట్నం జిల్లా కసింకోట R.E.C.S. లో అవకతవకల గురించి.

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు :

7. సభా కార్యక్రమము ప్రత్యేక ప్రస్తావనల గురించి :

8. ప్రత్యేక ప్రస్తావనలు :

   1. క్షౌర వృత్తిదారుల సమస్యల గురించి.
   2. ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల గురించి.

9. లఘు చర్చ :

   1. పాఠశాల విద్య, ఉపకార వేతనాలు, ఇతర సంక్షేమ చర్యల గురించి. (కొనసాగింపు)

10. ప్రభుత్వ బిల్లులు :

   1. 2008, జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్ప శాస్త్ర మరియు లలిత కళల విశ్వవిద్యాలయ బిల్లు
      (2008 సం IIవ ఎల్.సి. బిల్లు నెం. 4)
   2. 2008, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల బిల్లు
      (2008 సంIIవ ఎల్.సి. బిల్ నెం.5)
   3. 2008, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (2వ సవరణ) బిల్లు.
      (శాసన సభ ఆమోదించిన విధంగా)
   4. 2008, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను విధింపు.
      (సవరణ) బిల్లు.
      (శాసన సభ ఆమోదించిన విధంగా.)
   5. 2008, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ) బిల్లు.
      (శాసన సభ ఆమోదించిన విధంగా.)
   6. 2008, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) బిల్లు.
      (ఎల్.సి. బిల్లు నెం. 6)
      ..... ఆమోదించబడినవి.......

11. అనుబంధము.

*****

ఉ.10.00

**THE ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**

**MONDAY, THE 01ST SEPTEMBER, 2008**

**(The House met at 10.00 a.m. with the Hon'ble Chairman in the Chair)**

ప్రకటన

ప్రభుత్వ బిల్లులకు సవరణల గురించి

**MR. CHAIRMAN:** I am to announce to the House that the following bills will be taken-up in the evening session and the amendments will be received upto 4.30 P.M today.

1. The Andhra Pradesh University of Law (Amendment) Bill, 2008 (L.A. Bill No.26 of 2008 (As passed by the Legislative Assembly)

2. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008 (L.A. Bill No. 27 of 2008) (As passed by the Legislative Assembly)

3. The Andhra Pradesh Metropolitan Development Authority (Amendment) Bill, 2008 (L.A. Bill No. 28 of 2008) (As passed by the Legislative Assembly)

4. The Andhra Pradesh Municipal Tramways (Construction, Operation and Maintenance) Bill, 2008 (L.A.Bill No. 30 of 2008) (As passed by the Legislative Assembly)

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానముల అనుమతి గురించి**

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, అంగన్ వాడీ వర్కర్సు , మహిళా ఉద్యోగులపై నిన్న నెల్లూరు, విశాఖపట్నాలలో చాలా దారుణంగా లాఠీ చార్జ్ చేయడం జరిగింది. పోలీసులు చాలా దారుణంగా హింసించారు. వారంతా శాంతియుతంగా ధర్నా చేస్తూ వుంటే , ప్రాక్టికల్ గా వారిని మాన్ హ్యాండ్లింగ్ చేయడం అన్నది జరిగింది. దాని మీద చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా తమకు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా, ప్రభుత్వ డాక్టర్సు విధులకు హాజరు కాకుండా సమ్మె చేస్తున్నారు. హై పవర్ కమిటీని అపాయింట్ చేపశారు. అది చేసిన నిర్ణయాలను అమలు జరుపకపోవడం మూలంగా రోగులకు ఇబ్బంది కరమైన పరిస్థితి వచ్చిందండీ. అందుకని డాక్టర్ల సమస్యలను పరిష్కారం చేసేందుకు చర్చలు చేయడానికి అవకాశం ఇవ్వవలసింది మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, దళితుల సమస్యలు చాలా తీవ్రంగా వున్నాయి. ఆ సమస్యల విషయంపై చర్చించాల్సిన అవసరం వుంది. అందువల్ల దాని మీద నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : మీరిచ్చింది 311 కింద డిస్కషన్ వుంది. There is a Short Discussion on the Welfare today.

శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, నేను ఎయిడెడ్ స్కూల్సుకు సంబంధించి లెటర్ ఇవ్వడం జరిగింది. అక్కడ వారు నిరాహార దీక్షకలు చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: మీరు లెటర్ ఇచ్చారా? ఇవ్వలేదే. సరే మీరు కూర్చోండి, మీరు ఇచ్చింది స్పెషల్ మెన్షన్. స్పెషల్ మెన్షన్ టీ బ్రేక్ తర్వాత వస్తుంది.

**నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు**

**విశాఖపట్టణంలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంటు**

ప్రశ్న నెం . 41(1668)

శ్రీమతి రేవు రత్న కుమారి :

గౌ. మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) విశాఖపట్నం నగరంలోని ఘన వ్యర్థ పదార్థాలను బహిరంగ ప్రాంతంలో పడవేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్లాంటును ప్రారంభించేందుకు ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ) అయితే, సదరు ప్లాంటు ఎప్పటిలోగా పని చేస్తుంది?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధా శ్ఖా మంత్రి( శ్రీ కోనేరు రంగా రావు ) : అధ్యక్షా,**

అ) లేదండీ, నగర ఘన వ్యర్థ పదార్థాలను నగరం నుండి దూరంగా వున్న ' కాపులుప్పాడ గ్రామంలో నెలకొని వున్న 100 ఎకరాల డంపింగ్ యార్డులో వేయడమవుతున్నది. ఇది నగరానికి దూరంగా , చుట్టూ కొండల మధ్య వున్నది.

ఆ) అవునండీ.

ఇ) ఒక వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంటును, వేస్ట్ నుండి ఎనర్జీ ప్లాంటును నెలకొల్పాలనే ప్రతిపాదన వుంది. ఈ ప్లాంట్లు రెండు సంవత్సరాలలో పని ప్రారంభించగలవు.

శ్రీమతి రేవు రత్న కుమారి: అధ్యక్షా, ఈ విశాఖపట్నం మత్స్యకారుల గ్రామం అండీ. దానిని నుంచి అది మునిసిపాలిటీగాను, కార్పొరేషన్‌గాను, గ్రేటర్ విశాఖగాను రూపొందింది. పారిశుధ్యం విషయంలో అంతగా అభివృద్ధి సాధించలేదు. అది పారిశ్రామిక వాడ కావడం వల్ల వాతావరణ కాలుష్యం కూడా వుంది. దానికి తోడు మునిసిపల్ కార్పొరేషన్ వారు చెత్తను క్లియర్ చేయడానికి ఒక కాంట్రాక్టరును నియమించారు. 880 మెట్రిక్ టన్నులు, 54 లారీలతో మధురవాడ దగ్గర వున్న కాపులప్పాడులో ఈ వేస్ట్ అంతా డంప్ చేస్తున్నారు. నగరం నలుమూలల నుంచి ఈ వేస్ట్‌ను కలెక్టు చేస్తూ అక్కడ వారు డంపింగ్ చేస్తున్నారు. చేసేప్పుడు ఈ చెత్తపై సరైన కవరింగ్ లేకపోవడం మూలంగా లారీలలోంచి ఎగిరే చెత్తంతా రోడ్ల మీద పడటంతో , దారిలో రోడ్ల మీద వెళ్లే ద్విచక్ర వాహకుల మీద, కాలినడకన వెళ్లే వారి మీద పడి వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాకాకుండా 54 లారీలు వాడుతున్నప్పటికీ, ఈ 880 మెట్రిక్ టన్నుల చెత్తను షిఫ్ట్ చేస్తున్నప్పటికి, ఏరియా పెద్దది అవడం మూలంగా, ఇంకా చాలా ఏరియాలను కవర్ చేయలేక పోతున్నారు. ఊరికి చివర మధుర వాడ లో ఈ ప్లాంట్ పెట్టడం మూలంగా , మొత్తం డస్ట్‌ను సమయానికి కలెక్టు చేయలేకపోవడం మూలంగా చాలా మటుకు మురికి వాడలు, మురికి వాడలుగానే మిగిలి పోతున్నాయి.

మార్కెట్ యార్డుల వద్ద, చికెన్ సెంటర్సు వద్ద రోడ్లమీద పడేసే డస్టు క్లియర్ చేయడానికి 4 లేక 5 రోజులు పడుతోంది. దానితో వర్షం పడేసరికి ఆ చెత్తంతా కుళ్లిపోయి, చుట్టు ప్రక్కల జనాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ దుర్గంధం మూలంగా మలేరియా, డయేరియా వ్యాధులు వస్తున్నాయి. ఇక్కడ పారిశుధ్యం నిమిత్తం సంవత్సరానికి రూ. మునిసిల్ కార్పొరేషన్ వారు రూ. 94 కోట్లను ఉపయోగిస్తున్నారు. ఇందులో చెత్తను రవాణా చేయడానికే దాదాపు రూ. 80 కోట్లు అంటే రోజుకు రూ. 2 లక్షల చొప్పున ఖర్చుపెట్టవలసి వస్తున్నది. దీని మూలంగా ఖర్చు ఎక్కువ కావడం, పారిశుధ్యం తక్కువ కావడం, రవాణా ఖర్చులు అవుతున్నాయి కాబట్టి, ఈ ప్లాంటును ఊరి చివర వున్న ఒక్క మధుర వాడ ను మాత్రమే కాకుండా , పారిశ్రామిక వాడకు దగ్గరగా గాజువాకలో ఒక డంపింగ్ యార్డు, సింహాచలంలో ఒక డంపింగ్ యార్డు ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది. దీని మూలంగా చెత్తను డంపింగ్ చేసేందుకు సమయం కలిసి వస్తుంది. ఆర్థికంగా మునిసిపల్ కార్పొరేషన్‌కు కూడా డబ్బు ఖర్చు తగ్గుతుంది.

అలాగే ఈ నాడు టూరిజం డిపార్టుమెంటు వారు ఈ నగరాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతున్నారు. అలాంటప్పుడు ఈ విధంగా డస్ట్ వుండటం మంచిది కాదు. కాబట్టి పారిశుద్ధం నిమిత్తం ఇక్కడ మూడు డస్ట్ డంపింగ్ ప్లాంట్సును తయారు చేయాలి. అందులో కూడా ప్లాస్టిక్ డస్ట్‌ను ఒక ప్లాంటులో, ఆర్గానిక్ వేరే ప్లాంటులో, మెటాలిక్ వేరే ప్లాంట్‌లో వేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటే ఉపయోగకరంగా వుంటుందని, ఇది ఎరువులుగా కూడా ఉపయోగించుకోవచ్చుననీ, మంత్రి గారి దృష్టికి ఈ విషయం వచ్చినట్లైతే మా విశాఖపట్నం బాగుపడుతుందన్న ఉద్దేశ్యంతో , అభివృద్ధి కార్యక్రమాలు బాగా జరుగుతాయన్న విధంగా నేను ఈ విషయాన్ని తమకు తెలియజేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, ఈ విషయంలో వారు అంత ఆందోళన చెందవలసిన అవసరం లేదు. పారిశుద్ధ్య కార్యక్రమాలు ఈ మహాపట్టణంలో దాదాపు 90 శాతం చేపట్టడం జరుగుతోంది. సోదరీమణి గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా మేం మరో రెండు మూడు ప్రాంతాలలో ఈ డంపింగ్ యార్డులు పెట్టడానికి ఆలోచన చేస్తున్నాము. చెత్తా చెదారాలను తీసుకుని పోయేందుకు, రవాణా చేసేందుకు అనేక వెహికల్సు వున్నాయి. అయితే డంపింగ్ యార్డులు పెట్టడానికి స్థలాలు కావాలి. అవి ఎక్కడ పడితే అక్కడ పెట్టడానికి వీల్లేదు. దానికొరకు అనేక ఇబ్బందులు వుంటాయి, అనేక మంది దానికి వ్యతిరేకిస్తున్నారు. కనుక దానిని నివారించడానికి రెండు మూడు చోట్ల డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని మా శాఖ కమీషనర్ గారు గట్టిగ ప్రయత్నం చేస్తున్నారు. గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా ఏర్పాటు చేస్తాము.

అలాగే వారు ప్లాంట్ ఎర్పాటు చేయాలని చెప్పారు. దాన్ని కూడా త్వరలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాం . జనరల్ బాడీలో ఈ విషయమై ఒక తీర్మానం చేయడం జరిగింది. ఈ కంపెనీ ఫిలిపైన్ వారిది. వారు తీర్మానం చేసాక, మనం కూడా కొంత మంది సభ్యులం వెళ్లి కార్యక్రమం సక్రమంగా జరుగుతుందా లేదా అన్నది చూసి రావాలని నిర్ణయం చేయడం జరిగింది. అక్కడకు వెళ్లి అది చూసి వచ్చిన తర్వాత వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. రెండవ విషయం వారు 10 ఎకరాల భూమి అడిగారు. మనం 5 ఎకరాలు లీజుకు ఇస్తామని చెప్పడం జరిగింది. ఒక పొలం మాత్రమే వారు 5 సంవత్సరాలు ఇవ్వమని అడిగారు. మనం మూడు సంవత్సరాలు మాత్రమే లీజుకు ఇస్తామని చెప్పడం జరిగింది. అయినప్పటికీ ప్లాంటు పెట్టేప్పుడు ఈ వున్నటువంటి విషయాలన్నింటినీ కూడా నెగోషియేషన్ ద్వారా సర్దుబాటు చేసుకుని తప్పకుండా ప్లాంటు వచ్చేట్లు చేస్తున్నాము. ఈ చెత్తాచెదారం 880 మెట్రిక్ టన్నులను ఇప్పుడు 100 టన్నులు మాత్రమే ఈ ప్లాంటు ద్వారా మనం ఉపయోగించుకుంటాము.

ఉ.10.10

మిగితాది కూడా ఉపయోగించుకోవడానికి వేరే కంపెనివారు, బ్రిక్స్, బిల్డింగ్ మెటీరియల్ తయారు చేసే ప్లాంట్ కూడా ఒకటి వచ్చింది. దాని మీద కూడా మేము చర్చలు జరుపుతున్నాము. వీలుగా ఉంటే అది కూడా ఏర్పాటు చేసి, ఏవిధమైన ఇబ్బంది లేకుండా ఉండేవిధంగా, ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. ప్రతి రోజు చెత్త సేకరించి బయటకు తీసుకువెళ్లడానికి, శుభ్రంగా ఉంచడానికి చాలా వెహికల్స్ పెట్టాము. ప్రతి నిత్యం కూడా కొండల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్‌కి, ఈ వెహికిల్స్ ద్వారా తీసుకువెళ్లడం జరుగుతుంది. గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలు కూడా దృష్టిలో పెట్టుకొని, సాధ్యమైనంతవరకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా, చేస్తాం. ఇంకా ఏవైనా ఇబ్బందులుంటే, అవికూడా పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని, తమరి ద్వారా గౌరవ సభ్యురాలికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి రేవు రత్న కుమారిః అధ్యక్షా, ఇటువంటి ప్లాంట్స్ ఇంకా ఎక్కడైనా పనిచేస్తున్నాయా? అవి ఏవిధంగా పనిచేస్తున్నాయి తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, అది చూడడానికే ఒక జనరల్ బాడీలో తీర్మానం చేశారు. వెళ్లి చూసివద్దాం, బాగా పనిచేస్తున్నాయా? లేదా? అని, అయితే, మన రాష్ట్రంలో శంశాబాద్ దగ్గర ఒక ప్లాంట్ ఉంది. అదేవిధంగా, విజయవాడలో కూడా ఉంది. ఎనర్జీకి సంబంధించిన ఈ ప్లాంట్స్ అన్నీ కూడా బాగా పనిచేస్తున్నాయి. అవే కాకుండా బిల్డింగ్ మెటీరియల్, తయారు చేసే ప్లాంట్స్ వాళ్లు ఒకళ్లిద్దరు వచ్చారు. అవన్నీ కూడా ఎగ్జామిన్ చేస్తున్నాం. అవి ఉపయోగమైనవైతే, వారికి మనకి సంబంధించిన ఒడంబడిక కుదిరితే, వాటిని కూడా తొందరగా ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, వ్యర్థ పదార్థాలు తీసుకు పోవడానికి వెహిక ల్స్ పెట్టామని మంత్రిగారు అంటున్నారు. కాని ఆ వెహికల్స్ సరిపోవడం లేదు. ఒక్క విశాఖపట్నంలోనే కాదు, చాలా పట్టణాలలో ఇదే పరిస్థితి ఉంది. రెండవది, మునిసిపాలిటీ వాళ్లు ముక్కుపిండి ట్యాక్స్‌లు వసూలు చేస్తున్నారు. మరి పట్టణాలను శుభ్రంగా ఉంచడానికి, అందంగా తీర్చిదిద్దడానికి, ప్రత్యేకమైన డబ్బు కేటాయించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా? అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా.కె.నాగేశ్వర్ః అధ్యక్షా, హైదరాబాద్‌లో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ గురించి, గతంలో మంత్రిగారు దానిని క్లియర్ చేస్తామని, సభలో హామీ ఇచ్చారు. ఇంతవరకు ఏమి పనులు జరగలేదు. ఇది ప్రతీనగరంలోను ప్రాబ్లం అవుతుంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ దగ్గరలో నేను నివాసం ఉంటున్నాను. అసలు నా వాయిస్ సూస్తే, మీకు అర్థమవుతుంది. అక్కడ ఉన్న పొల్యూషన్ నాకు ఎఫెక్ట్ కావడం వల్ల ఇబ్బంది పడుతున్నాను. సిటీస్ అన్నింటిలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉంది. సిటీస్ అంటే కేవలం హైదరాబాద్, వైజాగ్ అని కాదు, మహానగరల వేస్ట్ మ్యానేజ్‌మెంట్ కొరకు ఏదైనా ఒక పాలసీ ఆలోచిస్తే తప్పా, మార్గం లేదు. ఈ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పైన మంత్రిగారు ఇదివరకే హామీ ఇచ్చారు. ఆ హామి ఏమైందని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, సభ్యులు బి.మోహన్ రెడ్డిగారు చెప్పినట్లు, పారిశుధ్యానికి సంబంధించిన ఆర్థిక విషయాలలో పెద్ద ఇబ్బందులేమి లేదు. అన్ని విషయాలు కూడా ఈ నాలుగు సంవత్సరాలలో ఒక ప్రత్యేకమైన కమిటీని వేసి, పారిశుధ్యానికి సబంధించి చాలా ప్రత్యేకమైన చర్యలు తీసుకొని, చేయడం జరుగుతుంది. దీనికి 12th Finance Commission ద్వారా రూ.150 కోట్లు మునిసిపాలిటీలకు ఇవ్వడం జరుగుతుంది. అందుచేత, చాలా ఎక్కువ అమౌంట్ ఈ నాలుగు సంవత్సరాలలో మనం ఇచ్చాము, ఇంకా ఇవ్వాలనే ఉద్దేశం కూడా ఉంది. గనుక, గౌరవ సభ్యులు చెప్పినట్లు, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ చర్యనైనా మా దృష్టికి వచ్చినప్పుడు తప్పకుండా, దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తూ, బాధ్యతతో వారిచ్చిన సలహాలను పాటిస్తాం. తరువాత, డా.కె.నాగేశ్వర్ గారు

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ గురించి చెప్పారు. ఆ డంపింగ్ యార్డ్ వల్ల, పొల్యూషన్ ఎక్కువగా వస్తుందని, గతంలో మంత్రిగారు దానిని క్లియర్ చేస్తామని, సభలో హామీ ఇచ్చారని, దానిని నెరవేర్చలేదని చెప్పారు. దాని మీద చర్యలు తీసుకుంటాం. అదేదన్నా ఉంటే, వెంటనే ఇంకా తొందరగా స్పీడప్ చేసి, దానిని కొంత మార్చడానికి, ప్రయత్నం చేస్తాం. మీకందరికీ తెలుసు, డంపింగ్ యార్డ్ పెట్టడం అనేది చిన్న విషయం కాదు. దానివల్ల అనేకమైన ఇబ్బందులు, వ్యతిరేకతలు ఉంటాయి. ఇవన్నీ కూడా జాగ్రత్తగా పరిశీలన చేసి చేయవలసి అవసరం ఉంటుంది. తప్పకుండా గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని, వాటిని పరిష్కరించడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాం.

Qn.No.42(1777) and 44(1547)

MR.CHAIRMAN: Question Nos.42 and 44 are postponed at the request of the Members.

**CONSTRUCTION OF GRAVE YARDS**

Question No. 43: (1516):
Sri Gidugu Rudraraju,

Will the Minister for Energy, Minorities Welfare be pleased to state:

a) Whether it is a fact that the State Government is releasing funds for construction of Grave yards;

b) If so, the details of amounts released and utilised so far along with the number of constructions completed.

**MINISTER FOR ENERGY & MINORITIES WELFARE (SRI MOHAMMED ALI SHABBIR)**

a) Yes Sir, Government is releasing funds for construction of compound walls to Grave yards.

b) An amount of Rs. 3.50 crores has been released for the construction of Compound walls to Grave Yards during last four years covering about 238 grave yards.

## సిరిసిల్ల పట్టణానికి త్రాగు నీరు

ప్రశ్న నెం.45 (1487)
శ్రీ బి.కమలాకరరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) లోయల్ మానేరు రిజర్వాయరు (ఎల్ఎండి) నుండి కరీంనగర్ జిల్లా సిరిసిల్లా మునిసిపలు ప్రాంతాలలోని ప్రజలకు త్రాగు నీటి సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) కొన్ని కోట్ల రూపాయల మేరకు, కాంట్రాక్టర్ లబ్ధి కోసం కాంట్రాక్టరుతో అధికారులు కుమ్మక్కై, పైప్‌లైన్ దారిని మళ్లించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

ఈ) అధికారులు, కాంట్రాక్టర్ పై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

### మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ (శ్రీ కోనేరు రంగారావు)

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి.కమలాకర్ రావుః అధ్యక్షా, ఈ ప్రశ్న కొంత ఫార్మేషన్‌లో ఎక్కడో, ఆఫీసులో కొంత ఎడిట్ జరిగినట్లు అనిపిస్తుంది. అయినా ఇది ప్రజలకు సంబంధించిన ప్రశ్న కాబట్టి, రెండు విషయాలు ప్రశ్న రూపంలో తమరి ముందు ఉంచుతాను. 1) 2006లో సెంట్రల్ గవర్నమెంట్ ఫండింగ్, సిరిసిల్ల కొరకు స్పెషల్‌గా ఒక ప్యాకేజ్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. రెండు సంవత్సరాలైనా దానిని ఉపయోగించుకోలేదు గనుక, దానిని ఎక్స్‌ప్యాండ్ చేయడం కొరకు ఒక కన్సల్టెంట్ ద్వారా ఒక ప్రణాళికను నిర్ణయించింది కరెక్టా కాదా? ఆయనను ఎందుకు నియమించాల్సి వచ్చింది? 2) సిరిసిల్లకు త్రాగు నీరు సరఫరాలో జర్మన్ నుండి డాక్టర్ రమేష్ అని, Hembord University Professor ఒక ప్రణాళికను ఇచ్చాడా? లేదా? ఆ ప్రణాళికలో 50 percent aid N.G.O's నుండి వస్తుందని ఆయన ప్రభుత్వానికి తెలిపాడా లేదా? తెలిపితే దాని పరిణామం ఏమిటి?

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఇక్కడ అడిగిన ప్రశ్నలు ఏమిటంటే, సిరిసిల్లకు మంచి నీళ్లు తేవడానికి ఎలైన్‌మెంట్ మార్పు చేశారు, ఒక కాంట్రాక్టర్ ప్రయోజనం కోసం అనేది మాత్రమే వారు అడిగారు. గౌరవ సభ్యులకు ఈ వివరాలన్నీ నేను చెప్పాలంటే, వారు ఒక ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే, తప్పకుండా దానికి కావలసిన వివరాలన్నీ తీసుకువచ్చి, వారికి సమర్పిస్తాను.

అయితే, రూ.31.8 కోట్లతో సిరిసిల్లకు మంచినీరు సప్లై చేయాలనే ఉద్దేశంతో, ప్రభుత్వం ప్రత్యేకమైన స్కీము పెట్టడం జరిగింది. M/s Mega Engineering and Infrastructure Limited వారికి ఈ పని అప్పగించడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న ప్రకారం, లోయర్ మానేరు నుండి ఈ పైప్ లైన్ వేయాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. డిపార్ట్‌మెంటల్ సర్వే ప్రకారం తరువాత జరిగిందేమిటంటే, అప్పర్ మానేరు మీద ఒక బ్రిడ్జ్ కట్టడం జరుగుతుంది. లోయర్ మానేరు అంటే, డిస్టేన్స్ చాలా ఎక్కువగా ఉంది, ప్రభుత్వానికి ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. అందుచేత అప్పర్ మానేరు మీద కట్టేటటువంటి ఆ బ్రిడ్జి ప్రక్కనే ఈ పైప్‌లైన్ వేసినట్లయితే, డిస్టేన్స్ తగ్గి, రూ.2 కోట్ల వరకు ప్రభుత్వానికి బడ్జెట్‌లో మిగులుతుంది. కాని దీనిని కాంట్రాక్టరు ప్రయోజనానికి కాదు గాని, ప్రభుత్వం యొక్క ప్రయోజనానికి ప్రజలకు దగ్గరలో నీళ్లు రావడానికి మాత్రమే ఈ ఎలైన్‌మెంట్ మార్చడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

ఉ. 10.20

శ్రీ బి. కమలాకర్‌రావుః 2006 లో సెంట్రల్ గవర్నమెంటు సిరిసిల్లకు స్పెషల్ ప్యాకేజీ క్రింద Rs.31 crores సాంక్షన్ చేసిందని మంత్రిగారు చెప్పారు . 2006 నుంచి 2008 వరకు ఏం జరిగింది అధ్యక్షా . ఫండ్స్ ల్యాప్స్ అవుతున్న పరిమాణంలో కొత్త కన్సల్టెంట్‌ను పెట్టడం జరిగిందా ? ఈ రెండు సంవత్సరాలు గవర్నమెంటు ఏం చేసింది ? రెండవది అధ్యక్షా జర్మన్ రాపోట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సిరిసిల్లకు పంపించిన పథకం యొక్క స్థితిగతులు ఏమిటి అధ్యక్షా ?

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఇందాక తమరి ద్వారా నేను మనవి చేశాను ఇది జర్మనీ వారికి కాదండి. ఇది మేధా ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇచ్చాం . కాని దీనికి ఒక స్పెషల్ ప్యాకేజీ అనేది మా దగ్గర ఇంకా ఏమీ లేదు, రాలేదు కూడాను . రెండవది కమలాకర్‌రావు గారు అడిగినట్లు ఈ విషయాలు రూరల్ వాటర్ సప్లై స్కీంకు సంబంధించింది, మాకు సంబంధించింది కాదు . ఎందుకంటే మునిసిపాలిటీ కావలసిన విధంగా మా డబ్బుతో మా సిరిసిల్ల మునిసిపాలిటీకి తీసుకు వస్తున్నటువంటి స్కీం . కాని అది వాటర్ సప్లై స్కీమ్స్‌కు నిజంగా జర్మనీ వారో జపాన్ వారో ఏదైనా ఇచ్చారంటే వారికి ప్రశ్న వేస్తే దాని వివరాలు వారు ఇవ్వటానికి అవకాశం ఉంటుంది . అందుచేత మేము సిరిసిల్లకు మంచి నీళ్లు ప్రత్యేకంగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే ఈ యొక్క స్కీంను ఫైనలైజ్ చేసి ఒక కాంట్రాక్టర్‌కు ఇచ్చి చేస్తుండగా అలైన్‌మెంటులో మార్పులు వచ్చాయి . ఆ మార్పులు ఏ విధమైన దురుద్దేశ్యంతో కాదు, సదుద్దేశ్యంతోనే చేశాము. బడ్జెట్ తగ్గుతుందని, అదే విధంగా దగ్గరలో పైప్‌లైన్ వస్తుందన్న సదుద్దేశ్యంతోనే ఈ యొక్క స్కీంను అమలు జరుపుతున్నామని, అలైన్‌మెంట్సును మార్చామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ బి. మోహన్‌రెడ్డిః అధ్యక్షా, నా నియోజక వర్గంలో ఉంది సార్ ప్రభుత్వానికి డబ్బులు మిగులుతాయి అని చెప్పి అంటున్నారు, ప్రభుత్వానికి డబ్బులు మిగిలితే చాలా సంతోషకరం . ఎప్పటిలోగా ఇది కంప్లీట్ అవుతుంది? చర్యలు ఎప్పుడు తీసుకుంటారు? సార్

ఒప్పుకుంటున్నారు LMD నుండి తీసుకుని కడతాము, దాన్ని నిర్మిస్తాము అని అంటున్నారు కాని ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది?

శ్రీ యస్. ఇంద్రసేన్‌రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారిని నేను కోరేదేమిటంటే కమలాకర్‌గారు చెప్పినట్లుగా Let the Officers note it and give a detailed reply. So, that it will be easy. There is a point in what Sri B. Kamalaker Rao has told. You know that this Rs. 31 Crores were sanctioned by Urban Development Ministry.

శ్రీ కోనేరు రంగారావుః ఒకటి రెండు మాసాలలో దీన్ని పూర్తి చేస్తున్నాం కాని డీటైల్డ్ రిపోర్టు అంటే నేను ఇచ్చిందే చాలా డీడైల్డ్‌గా ఇచ్చాను . ఇంద్రసేనారెడ్డి గారు ఇంకొక ప్రశ్న వేసి ఏమేం డీటైల్స్ కావాలో అడిగితే నేను తప్పకుండా అవన్నీ ఇస్తాను . వారు వేసిన ప్రశ్నలన్నింటికి మా దగ్గర సమాధానాలు ఉన్నాయి, అది మీకు తెలుసు అధ్యక్షా . ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను . ఇంకా డీటైల్స్ అంటే జపాన్ వారా, జర్మనీ వారా, లేకపోతే ఫ్రాన్స్ వారా అంటే నేనెక్కడ డీటైల్స్ చెబుతాను? అక్కడ ఉన్నటువంటి స్కీంను అమలు జరుపుతున్న పద్దతి ప్రకారం తమరి ద్వారా గౌరవ సభ్యులకు ఇప్పటికైనా తెలియజేస్తాను .

**(INTERRUPTIONS)**

MR.CHAIRMANః What you wanted, Sri B. Kamalaker Rao wanted. He has asked already.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారికి ఒక చిన్న రిక్వెస్ట్ ఇదివరకేమో LMD నుంచి నీటి సరఫరా చేయాలనేటటువంటి ప్రతిపాదన ఉండవచ్చు . ఇప్పుడు మంత్రిగారు చెబుతున్న సమాధానం ఏమిటంటే అప్పర్ మేనేజ్‌మెంటు నుంచి నీళ్లను తీసుకువస్తున్నామనే మాట చెప్పారు . కాని ఇప్పుడు కొత్తగా మిడ్ మానేర్ ప్రాజెక్టు కూడా వస్తోంది . మిడ్ మానేర్ ప్రాజెక్టు పట్టణానికి దగ్గరగా ఉంటుంది . కాబట్టి అలైన్‌మెంటు మార్చి మిడ్ మానేరు నుంచి నీళ్లు తీసుకువెళ్లే ప్రతిపాదన ఏమైనా ఉందా? అది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా ఆ ప్రస్తావన ఏమీ లేదు . ఇప్పుడున్నటువంటి మార్పు చేసిన అలైన్‌మెంటు ప్రకారమే ఎక్కడినుంచి అయితే నీళ్లు తేవాలని నిర్ణయించుకున్నామో దాని పని కూడా జరుగుతోంది, అది రెండు మాసాలలో పూర్తి అవుతుంది . అందుచేత ఇంక మార్పులు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి మరియు డిపార్టుమెంటుకు లేదు .

Qn.No.46(1692)

MR.CHAIRMAN: Next question by Smt. Masala Padmaja is postponed at her request.

## మార్కెట్ యార్డులలో అక్రమ వ్యాపారం

ప్రశ్న నెం . 47 (1534) శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్

గౌరవనీయులైన మార్కెటింగు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

అ) కొంత మంది వర్తకులు రైతుల పేరిట అక్రమంగా జీరో బిజినెస్ చేస్తున్న మాట వాస్తవమేనా;

ఆ) ఇందువల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయలలో పన్ను నష్టం వాటిల్లుతున్న మాట కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

**మార్కెటింగు శాఖ మంత్రి (శ్రీ యం . మారెప్ప )**

అ ) లేదండి

ఆ ) లేదండి

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ః Advanced Trading Practices అనేది రాష్ట్రంలో చాలా చోట్ల జరుగుతున్నది వాస్తవమే . ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మార్కెట్ యార్డుల ద్వారా జరగవలసిన వ్యాపారాన్ని కొంతమంది వ్యాపారస్థులు డైరెక్టుగా రైతుల దగ్గరే నేరుగా కొనుగోలు చేసి లైసెన్సులు ఏ మాత్రం తీసుకోకుండా వాటిని పెద్ద మార్కెట్ యార్డులలోకి రైతుల పేరు మీదనే రసీదులు పేయింగ్ బిల్లులు తీసుకొని అమ్మడం, వ్యాపారం చేసుకోవడమనేది ఖచ్చితంగా జరుగుతున్న వాస్తవం అధ్యక్షా . ముఖ్యంగా రైతులకు అధిక వడ్డీకి పంట పండించుకోవడానికి ముందే అప్పులు ఇచ్చి వారు తిరిగి పంట చేతికి వచ్చిన తర్వాత ఆ యొక్క పంటను అప్పులు ఇచ్చిన వారు చెప్పిన రేటుకే పంటలను అమ్ముకుని దాన్ని వాళ్ల డైరెక్టుగా తీసుకువెళ్లి పెద్ద పెద్ద మార్కెట్ యార్డులలో అమ్ముకోవడం జరుగుతున్నది వాస్తవమే అని చెప్పి ఈ మధ్య కాలంలో చాలా చోట్ల వస్తున్న విమర్శ, వాస్తవం దానితో పాటు అనేక పత్రికలలో వచ్చిన కథనాలు కూడా దీన్ని బలపరుస్తున్నాయి అధ్యక్షా . ఇది లేదు అనడం అంత వాస్తవం కాదన్న మాట తెలియజేస్తూ ముఖ్యంగా ప్రస్తుత ప్రభుత్వం రైతులకు చాలా సహకారం అందిస్తున్నటువంటి తరుణంలో ముఖ్యంగా రైతు క్లబ్బుల ద్వారా రైతు విప్‌ల ద్వారా మనం పావలా వడ్డీకే రైతులకు ఋణాలు ఇస్తున్న తరుణంలో మధ్య దళారీలపై ఆధారపడవలసిన పరిస్థితిని తగ్గించవలసినటువంటి వాతావరణం ఉంది. అటువంటి పరిస్థితులలో మార్కెటింగ్ శాఖ మరింత జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా . ఈ వాస్తవాన్ని ఒక్కసారి పరిశీలించవలసిందిగా మంత్రిగారికి నేను విన్నవిస్తున్నాను .

శ్రీ యం . మారెప్పః అధ్యక్షా, గౌరవ సభ్యులు రైతుల పేరుతో కొందరు వ్యాపారస్థులు అక్రమంగా జీరో వ్యాపారం చేస్తున్న విషయం జరుగుతుందనేది చెప్పడం జరిగింది . జీరో బిజినెస్ అనగా మార్కెట్‌లోకి వచ్చే సరుకులు సరిగా నమోదు చేయకుండా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం ఎగురవేయడం ఒకటి, ప్రస్తుతం కొన్ని మార్కెట్లలో గేటువద్ద నమోదు చేయడం లేదు . అలాగే పెద్ద పెద్ద మార్కెట్లు అయిన గడ్డి అన్నారం అయితేనేమి నిజామాబాద్ అయితేనేమి, వరంగల్ అయితేనేమి, కర్నూలు, ఆదోని ఇంకా ఇతరత్రా చోట్ల గేటువద్ద నమోదు చేయడం జరుగుతోంది . ఎక్కువగా సరుకులు వచ్చిన సమయంలో కొన్ని వస్తువులు నమోదు చేయకపోవడం జరుగుతోంది . అలాగే వచ్చిన సరుకు అమ్మకం ద్వారా వర్తకులు తాఖీదు పట్టి జారీ చేయడం జరుగుతోంది . వర్తకులు కూడా ఒక్కొక్కసారి రైతుకు ఎక్కువ మొత్తం చెప్పి మార్కెట్ కమిటీలకు తక్కువ ఇచ్చిన విషయంలో జీరో వ్యాపారం క్రింద దీన్ని పరిగణించవచ్చు అధ్యక్షా . కావున పెద్ద పెద్ద మార్కెట్లలో వచ్చే సరుకును పకడ్బందీగా నమోదు చేసుకునే విషయం పరిశీలిస్తున్నాం . ఇటువంటి జీరో వ్యాపారంలో అక్రమ వ్యాపారాలను పకడ్బందీగా క్రమబద్ధీకరణ చేయడానికి ఇటువంటి మార్కెట్లు కంప్యూటరైజ్డ్ చేయడానికి మేం చర్యలు తీసుకుంటున్నాం . దాని వల్ల మార్కెట్‌కు వచ్చే సరుకుల వివరాలు మరియు వర్తకులు ఇచ్చే తాఖీదు పట్టీలు పరిశీలించి వచ్చే తేడాను గమనించి పూర్తిగా మార్కెట్ రుసుము వసూలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం . అలాగే కాకుండా గౌరవనీయులైన సభ్యులు ఏదైనా సలహాలు, సూచనలు ఇచ్చినచో వాటిని కూడా పరిగణలోనికి తీసుకొని మరింత ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకొని మార్కెట్ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది అధ్యక్షా . రాష్ట్రంలో మొత్తం మార్కెట్ కమిటీలు 315 ఉన్నాయి . సబ్ యార్డ్స్ 829 ఉన్నాయి . చెక్ పోస్టులు 811 ఉన్నాయి . బార్డర్ చెక్ పోస్టులు 30 ఉన్నాయి . అధ్యక్షా, ఇందులో మొత్తం సెలక్షన్ గ్రేడ్ కమిటీలు 2002 - 2003 మార్కెట్ ద్వారా వచ్చినది రూ.202 కోట్లు . 2003-2004 రూ.196 కోట్లు . 2004-2005 రూ. 203 కోట్లు . 2005-2006 రూ . 202 కోట్లు . 2006-2007 రూ.247 కోట్లు . 2007-2008 రూ. 397 కోట్లు, July వరకు 2008-2009 రూ. 112 కోట్లు . అయితే దీనికి పొలిటికల్‌గా అపాయింట్ అయిన 14 మంది డైరెక్టర్లు , మార్కెట్ పరంగా ఛైర్మన్‌లు పొలిటికల్‌గా అపాయింట్ అయిన వాళ్లు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, ప్రజలు ఇది ప్రభుత్వ సొమ్ము, ఇది ప్రజల సొమ్ము దీనికి మనం సహకరించాలి అనే ఆంగిల్‌లో ప్రతి ఒక్కరు సహకరించినట్లైతే ఐరో బిజినెస్‌ను అరికట్టవచ్చు .

ఉ. 10.30

శ్రీ మూలింటి మారెప్ప: ప్రభుత్వ సొమ్ము, ఇది ప్రజల సొమ్ము, దీనికి మనం సహకరించాలి అనే కోణంలో ప్రతి ఒక్కరు సలహా ఇవ్వడమే కాకుండా, ప్రతి ఒక్కరూ సహకరించినట్లయితే, ~~ఈ~~ జీరొ వ్యాపారాన్ని మనం అరికట్టవచ్చును.

(అంతరాయం)

దయచేసి వినండి సార్. Patience is the progress. నేను కూడా ఎంతో కొంత చెప్పడానికే వచ్చాను. మీరంతా మేధావులు. మీరు వివిధ రంగాల్లో ఎంతో విశిష్ట సేవలు చేసి ఇక్కడకు వచ్చినటువంటి మీకందరకు నేను నమస్కారం చేసి చెబుతున్నాను. నాకు చెప్పడానికి ఓపిక

వుంది. మీకు వినడానికి సమస్య వుంటే చెప్పండి, నేను వ్రాసుకొని వచ్చినటువంటి సమాధానం మీకు అప్పజెప్పుతాను. చదువుకొనవలసిందిగా మీ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

(సభలో నవ్వులు)

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, ప్రశ్నకు సమాధానం చెప్పండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారు సభ్యులకు క్లాస్ తీసుకోవడానికి సిద్ధంగా వుండి సభకు వచ్చినట్లున్నారు.

శ్రీ మూలింటి మారెప్ప: అధ్యక్షా, సభ్యులకు క్లాస్ ఏ మాత్రం తీసుకోను. You are a class person. You are an intellectual man. How can I take class.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: మంత్రి గారు చెప్పండి. మీరు చెబితే మేము నేర్చుకుంటాం.

శ్రీ మూలింటి మారెప్ప: సార్, మీరు మేధావులు. మీ ద్వారా నేను నేర్చుకోవాలి. నేను చెప్పేదేమిటంటే, మీరు ప్రశ్న వేసినారు. నేను జవాబు చెప్పక తప్పదు. అధ్యక్షా, మీరు న్యాయ శాస్త్ర కోవిధులు. మీరే సభ్యులకు చెప్పవలసిందిగా కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు మార్కెట్ కమిటి సెస్ ఎంత వచ్చింది. ఎంత లాభం వచ్చిందనేటటువంటి విషయానికొస్తే, 2003-04వ సంవత్సరం వరకూ రూ. 196.00 కోట్ల మేర మార్కెట్ సెస్ వచ్చింది. మా ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి 2007-08వ సంవత్సరం వరకు వచ్చిన మార్కెట్ సెస్ రూ. 397.00 కోట్లకు పెంచడం జరిగింది. (చప్పట్లు) ఈ నాలుగున్నర సంవత్సరాల్లో రూ. 105.00 కోట్ల ఆదాయం డిపార్టుమెంటుకు తెచ్చిన ఘనత మా పార్టీకి, ప్రభుత్వానికి దక్కిందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. జీరో వ్యాపారం అంటే, దాన్ని what goes out, what comes in అనేటటువంటిది ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఈ సమస్య రైతులకు సంబంధించినది, ప్రజలకు సంబంధించినది, పేద వాళ్లకు సంబంధించినది, వర్తక, వ్యాపార, కొనుగోలుదారులైతేనేమి ఎవరైతేనేమి, అందరూ ప్రభుత్వానికి సహకరించినప్పుడే ఆదాయం వస్తుంది. "కనులుండియూ గుడ్డివారగుచున్నాం" అనేటట్టు వుంది. మనదేమి పోతుందిలే అనే టటువంటి భావన ప్రతి కోణంలో ఆలోచిస్తూ, నిర్లక్ష్యానికి గురిచేస్తున్నాం కాబట్టి అన్యాయానికి గురై, డిపార్టుమెంటుకు సెస్ మిస్ అయిపోతుంది.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి: అధ్యక్షా, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ఫ్యూచర్ ట్రేడింగ్ విషయంలో కందులు మొదలైన టువంటి సరుకులు నిల్వ చేసినటువంటివి బయటకు వచ్చాయి. ఆ బయటకు వ చ్చినటువంటి విషయమై విచారణలో తేలిందేమిటంటే, ఒక్కొక్క రైతు దగ్గర నాలుగైదు ఎకరాల పొలం వుండి, నాలుగైదు వందల బస్తాల పంట పండినట్టుగా వివరాలు తెలియజేసారు. ఆ కోణంలో చూస్తే జీరో వ్యాపారం జరుగుతున్నదనేది నిర్వివాదాంశం. దాని గురించి, ఎవరైతే ఫ్యూచర్ ట్రేడింగ్ చేశారో, ఎవరినైతే పట్టుకున్నారో మార్కెటింగ్ శాఖ వారు

వారిపైన ఈ కోణంలో ఏమైనా చర్య తీసుకున్నారా? తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ప్రస్తుతం మార్కెట్ యార్డుల్లో జరుగుతున్నటువంటి అక్రమాలు చాలా తీవ్రంగా వున్నాయి. ఉదాహరణకు గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ విషయానికొస్తే, నల్లగొండ జిల్లాలో సుమారు మూడు వందల ఎకరాల్లో బత్తాయి తోటలున్నాయి. ఆ మార్కెట్లో మొత్తం బత్తాయి రైతులను నిలువున ముంచుతున్నారు. దానిపై మంత్రి గారికి, వివిధ సందర్భాల్లో అక్కడి మార్కెట్ యార్డ్ అధికారుల దృష్టికి, అక్కడ జరుగుతున్నటువంటి అక్రమాలపై మెమోరండం ఇవ్వడం జరిగింది. దానిపైన ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? ఆ అక్రమాలపై చర్య తీసుకోని కారణాన విచ్చలవిడిగా ఒక టన్నుకు ఒక క్వింటాలు తూకం తక్కువకు తీసుకుంటున్నారు. ధర లేదు, పైగా వున్నదాన్ని అక్రమంగా మధ్య దళారులు కాజేస్తున్నారు. మీ ద్వారా మంత్రి గారిని వాటిపైన ఏమైనా సత్వర చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ మూలింటి మారెప్ప: అధ్యక్షా, కర్నూలు గోదాములో ఫ్యూచర్ ట్రేడింగ్ జరిగిన విషయంపై అక్రమాలకు పాల్పడినటువంటి వారిపై చర్య తీసుకుంటాం. గతంలో వర్తకులు, కొన్ని సందర్భాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినప్పుడు వారిపై చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌లో ఎక్సెస్ కమీషన్ వసూలు చేసినందుకు వారి లైసెన్సులను తేది. 9.6.2008న సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే తేది. 5.7.2008న తక్కువ రేటిచ్చినందుకు గానూ సి.ఐ.ఎస్. నుండి 20% ఎక్కువగా ఇప్పించాం. ఎక్కువ కమీషన్ తీసుకున్నందుకు తేది. 30.8.3008న ఒక కమీషన్ ఏజెంట్ నుండి పెనాల్టి కూడా వసూలు చేయడం జరిగింది. ఎక్కువ కమీషన్ తీసుకున్న ఒక కమీషన్ ఏజెంటు నుండి తేది. 28.6.2007న ఆ వ్యత్యాసాన్ని వసూలు చేసి రైతుకు ఇవ్వడం జరిగింది. సూర్యాపేట మార్కెట్ యార్డ్‌లో ఒక వర్తకుడు మార్కెట్ యార్డ్‌కు తక్కువ తూకం చూపి ఇచ్చిన సందర్భంలో కూడా వారి లైసెన్స్‌ను రద్దు చేయగా, అతను కోర్టుకు వెళ్లి అప్పీలు చేయగా, కమీషనర్ గారు దాన్ని తిరస్కరించడం కూడా జరిగిందని సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. పెద్దలు ప్రభుత్వానికి సూచనలివ్వడం గాని, మీడియా ద్వారా గాని, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గాని మల్టీ మీడియా ద్వారా గాని తెలియజేయడం చేసినట్లయితే, ఇప్పటి వరకూ వచ్చిన వాటిని కూడా పాటించాం గనుక భవిష్యత్తులో కూడా పాటించడం జరుగుతుందని మీ ద్వారా సభకు తెలియజేయుచున్నాను. గడ్డి అన్నారం మార్కెట్‌పై వచ్చిన విషయాలపై, వెంటనే నల్లగొండ జిల్లా బత్తాయి రైతులతో తేది.29.8.2008న సమావేశమవడం జరిగింది. అలాంటివి ఇంకా ఏమైనా కూడా సరైన సూచనలిచ్చినట్లైతే, మేము ఖచ్చితంగా వారిపై చర్య తీసుకుంటాం. వేయింగ్ యంత్రాలపైగాని, మార్కెట్ యార్డ్‌ల్లో తెల్లకాగితాలపై సంతకాలు చేసి రశీదులిచ్చి, కొంత మోసం చేస్తున్నారనేటటువంటి ఆరోపణలు మా దృష్టికి వచ్చాయి. శాసనసభా సమావేశాలానంతరం ప్రభుత్వం తరఫున ఆకస్మిక తనిఖీలు జరిపి,ప్రభుత్వం తరఫున దానికి తగ్గట్టుగా ప్యారలల్‌గా రశీదులపై నెంబర్లు ముద్రించి వాళ్లు చేసిన పనులపై బేరీజు వేసుకుని, తప్పని బుజువైతే, వారిపై

క్రిమినల్ కేసులు బనాయించి, చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేను సభకు మీ ద్వారా తెలియజేయుచున్నాను.

**Qn.No.48(1806)**

MR. CHAIRMAN: Next Question on 'Reservation in the Local Bodies' is postponed at the request of the Members. Next Question by Mr. R.Venkatrama Reddy.

**AMENITIES AT BADA PAHAD (SHADULLA HUSSAINI) DARGA**

L.C.Q.No. 49 (1675) Sri R. Venkatrama Reddy

Will the Minister for Energy, Minorities Welfare be pleased to state:

a) The Revenue being derived by the Wakf Board at Bada Pahad (Shadulla Hussain) Dargah for the past 10 years –year wise:

b) Whether the Wakf Board has taken up any works for the convenience of pilgrims: and

c) If so, the details thereof along with the amount spent?

**MINISTER FOR ENERGY, MINORITIEDS WELFARE (SRI MOD.ALI SHABBIR)**

a)Year-wise revenue of Dargah Badpahad is furnished below:-

| **Year** | **Income (Rupees)** |
|---|---|
| 1998-1999 | 2257263.50 |
| 1999-2000 | 2664692.80 |
| 2000-2001 | 3327440.30 |
| 2001-2002 | 3051485.00 |
| 2002-2003 | 6041680.00 |
| 2003-2004 | 3304360.00 |
| 2004-2005 | 7427869.00 |
| 2005-2006 | 7346095.00 |
| 2006-2007 | 6331632.50 |
| 2007-2008 | 4965900.00 |
| Total | 46718418.10 |

b) Yes Sir,

c) Year-wise expenditure on construction and maintenance of Dargah Badapahad is furnished below:-

| **Year** | **Expenditure (Rupees)** |
| --- | --- |
| 1998-1999 | 1214450.00 |
| 1999-2000 | 1670494.00 |
| 2000-2001 | 1283955-00 |
| 2001-2002 | 53406-00 |
| 2002-2003 | 542582-00 |
| 2003-2004 | 83462-00 |
| 2004-2005 | 0-00 |
| 2005-2006 | 2216262-50 |
| 2006-2007 | 108363-00 |
| 2007-2008 | 35000-00 |
| Total | 7207974-50 |

శ్రీ ఆర్. వెంకట్రామారెడ్డి: సార్, నా ప్రశ్నకు గౌరవ మంత్రి గారిచ్చిన సమాధానంలో (c) ప్రశ్నకు సమాధానం చెప్పక పోయిన పర్వా లేదు. ఎందుకంటే మత సామరస్యానికి పెద్ద గుట్ట, హిందూ, ముస్లీంలకు సాంప్రదాయంగా వుంది. మనకు రూ. 4.67 లక్షల చిల్లర మేర ఆదాయం వస్తే, మనం ఖర్చు పెట్టింది మాత్రం రూ.72.00 లక్షలే. ఇప్పుడు అక్కడ పరిస్థితి ఏమి బాగోలేదు. అక్కడ హైజనిక్ కండీషన్స్ చాలా ఎక్కువగా చేయవలసివుంది. అదే విధంగా అక్కడ రామాలయం వుంది. అక్కడ స్నానపు ఘాట్‌లు నిర్మించాలని కొందరు కోరుతున్నారు. వాటిని కూడా పూర్తి చేయాలని నేను కోరుతున్నాను.

ఉ. 10.40

ఒక కాంప్లెక్సు కట్టి డ్రైనేజి కడితే బాగుంటుంది . గురువారం, శుక్రవారం, ఆదివారం రద్దీ విపరీతంగా ఉంటుంది. వీటితో బాటు రోడ్డు కూడా బాగు చేస్తారని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : గౌరవ సభ్యులు వెంకట్రామరెడ్డి గారు ఆ నియోజకవర్గం వారే కనుక వారికి డీటెయిల్సు బాగా తెలుసు. ఈ సంవత్సరం 2008-09 . గౌరవ హైకోర్టు సీనియర్ జడ్జి గారు అక్కడకు వెళ్లి నాతో అన్నారు, షబ్బీర్, మా ఫోర్‌ఫాదర్స్ నుంచి ఇక్కడకు వస్తున్నాము. అక్కడ సరిగ్గా లేదని అంటే, ఒక టీమును పంపించి, రూ.82 లక్షల వర్క్సు టేకప్ చేయడానికి, రూ.30 లక్షలు ఒక నెల క్రితం డిఆర్‌వో, నిజామాబాదుకు పంపించాము. మిగిలిన రూ.82 లక్షల వర్కు టేకప్ చేశాము. దానిలో గౌరవ సభ్యులు చెప్పినట్లు షాపింగ్ కాంప్లెక్సు ఉంది. సిసి రోడ్సు, కనస్ట్రక్షన్ ఆఫ్ సైడ్ డ్రైనేజి వంటివి కొన్ని వర్క్సు ప్రపోజ్ చేశారు. రూ.82 లక్షల వర్క్సుకు టెండరు పిలవడం అయిపోయింది. డబ్బులు కూడా రిలీజ్ చేయడం జరిగింది. రెండు మూడు నెలల్లో గౌరవ సభ్యులు అడిగిన వర్క్సు టేకప్ చేస్తాము. రాబోయే

రంజాన్ అయినాక నేను, అక్కడి లోకల్ ఎమ్మెల్యేతో కలిసి పర్సనల్‌గా వెళ్లి అక్కడ ఇంకా డెవలప్ చేయడానికి ఏమైనా వుంటే వక్ఫ్ బోర్డు చేయడానికి సిద్ధంగా వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చెప్పారు. అది చాలా పుణ్యస్థలం. శుక్రవారం, ఆదివారం చాలా పెద్ద ఎత్తున జనం పోతారక్కడికి. అయితే అక్కడ రాత్రి ఉండటానికి రెస్టు హౌస్ లేదు. మామూలుగా చిన్న వసతి చెట్ల కింద ఉంది. అవి సరిపోవడం లేదు. ఆ ప్లేస్ రోజు రోజుకు ఫేమస్ అవుతూ వుంది. రాత్రే కాదు, పగలు ఎండాకాలంలో ఇబ్బందిగా వుంటోంది కాబట్టి రెస్ట్ హౌస్‌ను కట్టే ప్రతిపాదన ఏదైనా వుందా?

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : ఆల్‌రెడీ ప్రపోజల్ ఉంది. Right now ఎంత డబ్బు కేటాయించిందీ నాకు తెలియదు. మోహనరెడ్డి గారు, వెంకట్రామరెడ్డి గారు, లోకల్ ఎమ్మెల్యేలతో కలిసి రంజాన్ మాసం తర్వాత నేను ఒక డేట్ ఇచ్చి, వారందరినీ పర్సనల్‌గా తీసుకుపోవాలనుకుంటున్నానని సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో ఖాళీ పదవులు

ప్రశ్న నెం. 50(1553)
శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు, డా.కె. నాగేశ్వర్ :

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. ఎయిడెడ్ కళాశాలల్లో ఖాళీ పదవుల సంఖ్య ఎంత;

ఆ. ఎప్పటిలోగా ఖాళీలను భర్తీ చేస్తారు;

ఇ. జిఓఎంఎస్ నెంబర్లు 12, 328 ల ప్రకారం అన్‌ఎయిడెడ్ లెక్చరర్ల సర్వీసుల క్రమబద్ధీకరణకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

**న్యాయ, కోర్టులు, ఉన్నత విద్య, సాంకేతిక విద్యా శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి ) :**

అ. 2972.

ఆ. ప్రస్తుతం ఎలాంటి పదవులను భర్తీ చేయడానికి ప్రతిపాదన లేదు.

ఇ. లేదండీ.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నత విద్యా రం గంలో ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల కృషి మనకు తెలిసిందే. ఈ హౌసులో ఉన్న అనేకమంది రోశయ్య గారితో సహా ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో చదివినవారే. రాష్ట్రంలో 179 ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వాటిలో సుమారు 3 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారిలో 83% ఎస్సి, ఎస్టి, బిసి కమ్యూనిటీలకు చెందినవారే. ఇటువంటి పరిస్థితులలో ఈ కళాశాలల్లో పోస్టులను భర్తీ చేయకపోవడం న్యాయమా అని అడుగుతున్నాను.

రెండవది, గత సమావేశాలలో ఆందోళన వ్యక్తం చేసినపుడు గౌరవనీయులైన రోశయ్య గారి చొరవతో అప్పటి ఉన్నత విద్యాశాఖ మంత్రి డి. శ్రీనివాస్ గారు ఒక మీటింగ్ ఏర్పాటు చేశారు. టీచర్ ఎమ్మెల్సీలు, ఉన్నత విద్యాశాఖ మంత్రి, అధికారులతో. ఒక నివేదిక తయారు చేసి, పది రోజులలో సమర్పిస్తామని అప్పుడు చెప్పారు. ఇప్పటికి 5 నెలలు అయింది. నివేదిక ఏమయింది? తయారు చేశారా? తెలియదు. మీ ద్వారా గౌరవ మంత్రి గారిని డిమాండు చేసేది, 3 లక్షల మంది ఈ కళాశాలల్లో ఉన్నత విద్య చదవాలంటే ఈ పోస్టులను తప్పనిసరిగా భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానంలో ఎయిడెడ్ కళాశాలల్లో 2972 వేకెన్సీలు ఉన్నాయని అన్నారు. అయితే వేకెన్సీలు ఉన్న మాట వాస్తవం. ప్రభుత్వం కొన్ని పోస్టులను నింపడం జరగలేదని అంగీకరించారు. అయితే ఆ పోస్టులలో ఆ ఎయిడెడ్ కళాశాలల్లో అన్‌ఎయిడెడ్ టీచర్సు చాలా మంది పని చేస్తున్నారు. ప్రభుత్వపరంగా వారికి ఎటువంటి ఆనరోరియం ఇవ్వడం లేదు. జూనియర్ కాలేజీలలో కాంట్రాక్టు లెక్చరర్సు, విద్యావాలంటీర్లకు వారి వారి క్వాలిఫికేషన్సును బట్టి హైస్కూల్స్‌లో అయితే రూ.3 వేలు, ఇంటర్మీడియెట్‌కు అయితే రూ. 7,500 ఇస్తున్నాము. డిగ్రీ కాలేజీలలో మాత్రం ఈ ఎయిడెడ్ కాలేజీలలో పని చేసే అన్‌ఎయిడెడ్ లెక్చరర్స్‌కి ఏ మాత్రం ఇవ్వడం లేదు. రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం జీవో 35 వల్ల ఆటంకం అవుతోంది. రెగ్యులర్ కావడానికి నివేదిక తెప్పించుకునే వరకు బతకడానికి రు.2 వేలు, రూ.1500 పిహెచ్‌డి, ఎంఫిల్ చేసిన వారికి ఇస్తే అవమానపరచినట్లు అవుతుంది. కాబట్టి, ఇంటర్మీడియట్‌లో లెక్చరర్స్‌కి ఏ విధంగా ఇస్తున్నామో ఆ విధంగా ఆనరోరియం ఉండాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి : అధ్యక్షా, ఒకప్పుడు ప్రభుత్వం కాలేజీలు పెట్టడానికి ముందుకు రాలేకపోతే ప్రభుత్వం ఖర్చు పెట్టలేకపోతే కొందరు ఫిలాంత్రపిస్టులు ముందుకు వచ్చి ఈ ఎయిడెడ్ కాలేజీలు పెట్టడం జరిగింది. ముందు ప్రైవేటు కాలేజీలు పెట్టారు. తర్వాత ఎయిడ్ రావడం జరిగింది. ఉదాహరణకు, నర్సాపురం గాని, భీమవరం గాని, పెద్దాపురం గాని ఇటువంటి చోట్ల గవర్నమెంటు కాలేజీలు లేవు. ఎయిడెడ్ కాలేజీలు ఏవైతే ఉన్నాయో, అవే ప్రభుత్వ కాలేజీలుగా పరిగణిస్తున్నాం. ఈ రోజు ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎయిడెడ్ కళాశాలల్లో పోస్టులను ఫిలప్ చేయకపోతే అవి ప్రైవేటు కళాశాలలుగా మారిపోతే, సామాన్య కుటుంబీకుడు దానిలో తమ పిల్లలను చదివించుకోగలడా? ఇండైరెక్టుగా మనం హయ్యర్ ఎడ్యుకేషనును

నెగ్లెక్టు చేస్తున్నాము. అందువల్ల ముఖ్యంగా సామాన్యులు, ఎస్‌సి, ఎస్‌టిలు వారి పిల్లలను చదివించుకోలేరు. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి, తప్పనిసరిగా ఎయిడెడ్ కళాశాలలను ప్రభుత్వం తీసుకోవడం గాని, లేకపోతే ఎయిడెడ్ కళాశాలలను మూసివేస్తే, ఆ ప్రదేశంలో ప్రభుత్వం కాలేజీలను ప్రారంభించే బాధ్యత తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : మానవ వనరుల శాఖ మంత్రి అర్జున్‌సింగ్ గారు 11 జిల్లాలు రాష్ట్రంలో హయ్యర్ ఎడ్యుకేషనులో వెనుకబడి ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిన మాట నిజమా? ఉన్నత విద్యలో 11 జిల్లాలు వెనుకబడి ఉన్న ఈ రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధికి దోహదం చేయాల్సిన ప్రభుత్వం ఎయిడెడ్ కళాశాలల్లో నియామకాలు చేయకపోవడం వల్ల ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పిల్లల భవిష్యత్తు ఏమిటి? ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా సంస్థలని ఏమి చేయదలచుకుంది? మూసివేయదలచుకుందా? ప్రైవెటైజ్ చేయదలచుకుందా? నడపదలచుకుందా? ఇది మూసివేయదలచుకోకపోతే, జీవో 35 ను వెంటనే ఉపసంహరించుకునే ఆలోచనేదైనా ప్రభుత్వానికి ఉందా?

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం : అధ్యక్షా, యుజిసి వాళ్లు 'నాక్' అక్రిడిషన్‌కు వచ్చినపుడు పోస్టులు భర్తీ కానందువల్ల యుజిసి నిధులు ఇవ్వలేము అని ఎయిడెడ్ కాలేజీల విషయంలో చెబుతున్న మాట నిజమేనా? ఎక్కడైనా ఒక ఎయిడెడ్ కాలేజీలో పిల్లలు లేకపోతే, అదనంగా ఉన్న చోటు నుంచి ఆ కాలేజీకి ట్రాన్స్‌ఫర్ చేయడం ద్వారా ఎయిడెడ్ కాలేజీలను బ్రతికించడానికి పూనుకుంటారా? ఆలాగే ఎయిడెడ్ కాలేజీ లెక్చరర్స్‌ని గవర్నమెంటు కాలేజీల వారు రీడిప్లాయ్ చేశారు. మాకు అవసరమని, వెనక్కి పంపించాలని వారు అడుగుతున్నారు. రూల్సు కూడా ఎయిడెడ్ లెక్చరర్సును గవర్నమెంటుకు పంపడానికి ఒప్పుకోవు. వాళ్లను ఎయిడెడ్ కాలేజీలకు పంపడం ద్వారా కొన్ని పోస్టుల నైనా మీరు కాపాడతారా?

శ్రీ చుక్కా రామయ్య : ఎయిడెడ్ కాలేజీలలో పోస్టులు నింపకపోవడం వల్ల 'నాక్' నుంచి రావలసిన గ్రాంట్సు రావడం లేదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా అని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, ఎడ్యుకేషనులో ప్రభుత్వ పోలసి ఏమిటి? గ్రాంటు ఇవ్వరు, మూసి వెయ్యరు. ఎయిడెడ్ కాలేజీలను మూసి వేసి, వాటిని గవర్నమెంటులో కలపండి. 100% ఎయిడ్ ఇస్తున్నపుడు మళ్లీ ఎయిడెడ్ కళాశాలలు అంటారు. ఎయిడ్ ఇస్తున్నామంటారు. 2,972 పోస్టులు ఖాళీ వుంటే స్టూడెంట్సు ఎట్లా చేరతారు? ఎట్లా నడుస్తుంది? అక్కడున్న అన్‌ఎయిడెడ్ లెక్చరర్సు నయా పైస వారికి ఇవ్వకుండా విద్యాబోధన చేస్తున్నారు. వారి సర్వీసులను రెగ్యులరైజు చేయడం లేదు. రెగ్యులరైజ్ చేస్తే నష్టం ఏమిటి? ఎందుకు వాళ్ల సర్వీసులను తీసుకుంటున్నారు?

రెండవది, ఈ విధంగా ప్రభుత్వం అవలంభిస్తే పిల్లలు రారు. స్థలానికి కోట్లాది రూపాయలు డిమాండు ఉంది. యాజమాన్యం వారు పిల్లలు నలుగురైదుగురు వుంటే వారిని పక్కకు తప్పించి, ఆ కాలేజీలను అమ్ముకోడానికి సిద్ధమవుతారు. అట్లా కూడా నష్టం అవుతుంది. ఎయిడెడ్ కాలేజీలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

ఉ.10.50

విద్యా పాలసీ ఏమిటి ? ఎయిడెడ్ కాలేజీలను ఉంచుతారా? లేక మూసేస్తారా? స్పష్టంగా చెప్పాలి.

శ్రీ దాచూరి రామిరెడ్డి: G.O.Ms.No.12, మరియు G.O.Ms.No.328 ప్రకారం కొంత మంది మాత్రమే అబ్జార్బ్ కాక మిగిలిపోయారు. వీరిని అబ్జార్బ్ చేసే సమయంలో బ్యాన్ పెట్టారు. ఈ బ్యాన్ పెట్టే వరకు ఎవరైతే అబ్జార్బ్ కాక మిలిపోయి ఉన్నారో వారి వరకైనా ఫస్ట్ ఫేజ్‌లో అబ్జార్బ్ చేయాలని కోరుతున్నాను. ఆ తరువాత ఖాళీలను రెండవ ఫేజ్ లో చేయాలని కూడా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, G.O.Ms.No.35ని 2006లో జారీ చేయడం వల్ల, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో ఖాళీలు ఏర్పడితే వాటిని భర్తీ చేయడం లేదు. 2006 వ సంవత్సరం కంటే ముందున్న ఖాళీలైనా భర్తీ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? భర్తీ చేయకపోతే ఆ కళాశాలల పరిస్థితి ఏమిటి? పిల్లలు చదువుకో రాదా? పిల్లలను చదువుకోకుండా చేసే అధికారం ఈ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట్రామిరెడ్డి : అధ్యక్షా, మహిళా ఎయిడెడ్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి? వారికి ప్రత్యేకమైన ఎయిడ్ ఇవ్వడానికి అవకాశం ఉందా? రాష్ట్రంలో ఏ జిల్లాలో, ఏ ప్రాంతంలో ఎయిడెడ్ కాలేజీలు ఉన్నాయో చెప్పాలి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, ఆర్.టి.సి.లో, ఎలక్ట్రిసిటీ బోర్డులో, ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీల్లో కాంట్రాక్ట్‌పై నియమించుకొన్న అభ్యర్థులను రెగ్యులరైజ్ చేశారు. అలాగే ఎయిడెడ్ కాళాశాలల్లో ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని రెగ్యులరైజ్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా. ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల పరిధిలో కాంట్రాక్ట్ వ్యవస్థను తొలగించి కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని, గెస్ట్ లెక్చరర్స్‌ని అప్పాయింట్ చేస్తున్నారా? రిటైరైన వారి పోస్టులను అబాలిష్ చేస్తున్నారు. అక్కడున్న సిబ్బందిని ప్రభుత్వ కాలేజీలకు తరలిస్తున్నారు. ఎయిడెడ్ కాలేజీలను మూసి వేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ పరిశీలనలో ఉందా?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, గతంలో డి. శ్రీనివాస్ గారు హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగా ఉండి ఎమ్.ఎల్.సి.లతో మీటింగ్ పెట్టారు. ఆ మీటింగ్ తరువాత నిర్ణయం ఏమిటో ఇంతవరకు తెలియదు. 15 రోజుల క్రితం హై కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ని సుప్రీం కోర్టు కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం హై కోర్టులో కేసు వేయడం వల్ల యాక్ట్ పై మధ్యంతర ఉత్తర్వులు రావడం జరిగింది. అన్ ఎయిడెడ్ సర్వీసుల్లో, ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయడం కానీ, ప్రమోషన్స్ ఇవ్వడం కానీ చేయడం లేదు. ప్రభుత్వం తీసుకువచ్చిన యాక్ట్‌ని కొట్టివేసిన నేపథ్యంలో ఏ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, నేను శతావధానం నేర్చుకొంటే బాగుండేది. ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యకి ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నారో గౌరవ సభ్యులందరికి తెలుసు. డా.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వం క్రింద కాలేజీలను పెంచడం, యూనివర్శిటీలను ఏర్పాటు చేయడంలో రాష్ట్రం నెంబర్ వన్ గా ఉంది. ఈ

సంవత్సరం లెక్కలేనన్ని కాలేజీలను పెడుతున్నాము. ఈ ఎయిడెడ్ కాలేజలు పెట్టడమన్నది సోషల్ రెస్పాన్సిబిలిటీగా ఉంది. Grant-in-Aid Private Educational Institutions ద్వారా A.P.Private Educational Institution Act ని 22/88లో చేయడం జరిగింది. అప్పుడు దానికి కావాల్సినటువంటి ఆర్థిక వనరులు కల్పించడం జరిగింది. అన్ని సదుపాయాలు ఎయిడెడ్ కాలేజీల వారికి కల్పించడం జరుగుతోంది. సర్వీస్ బెనిఫిట్స్‌లో గానీ, ఆటోమెటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్, పెన్షనరీ స్కీమ్స్, Periodic Pay Revision Commission వంటివి అన్నీ ఉద్యోగులందరికి కల్పించడం జరిగింది. ప్రైవేట్‌లో 1800 డిగ్రీ కాలేజీలు, 2800 జూనియర్ కాలేజీలు రావడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు 179 ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు, 2005 ఎయిడెడ్ జూనియర్ కాలేజీలు ఇవ్వడం జరిగింది. రెగ్యులరైజేషన్ విషయానికి వస్తే, మొదటి నుండి ఈ పోస్టులు జి.ఓ.నెం.212లో Finance Department Regularisation చేయడం జరిగింది. 1992వ సంవత్సరంలో జారీ చేసిన G.O.No.12 ప్రకారం జూనియర్ లెక్చరర్ల సెలక్షన్ ప్రొసీజర్‌ని ఏర్పాటుచేయడం జరిగింది. G.O.No22లో కూడా ఈ స్కీమ్ ఎక్స్‌టెండ్ చేసి, జి.ఓ. 212 ప్రకారం 5 సంవత్సరాల సర్వీస్ ఉన్న వారందర్నీ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. రెగ్యులరైజేషన్ అన్నది ఈ ఒక్క శాఖకే సంబంధించింది కాదు. అన్ని శాఖలకు సంబంధించింది. కాబట్టి, రెగ్యులరైజ్ చేయడంకానీ, దానికి ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించడం కానీ, మొత్తం మీద ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖలను కలిపి చేసుకోవాల్సిన అవసరం ఉందని గౌరవ సభ్యులు చెప్పారు. ఇంతకు ముందు మంత్రిగా ఉన్న డి. శ్రీనివాస్ గారు కౌన్సిల్‌లో మీటింగ్ పెట్టారు. దాంట్లోనే కొత్త రిక్రూట్‌మెంట్‌లు జరగడానికి వీల్లేదని నిర్ణయం తీసుకోవడం జరిగింది. జి.ఓ.నెం.12లో 90 నుండి వంద లెక్చరర్స్‌ని వారు అప్పాయింట్‌మెంట్ చేయడం జరిగింది, as against the total present vacancies 2972. ప్రస్థుతం ఉన్న ఎయిడెడ్ కాలేజీల్లో కో-ఎడ్యుకేషన్‌వి 148 ఉన్నాయి. అందు బాలికలకు సంబంధించినవి 31 కాలేజీలు ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నత విద్యకు ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతోంది. తెలంగాణాలో వంద డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఇంతకు ముందు 67 ఉండేవి. వీటికి 33 జత చేయడం జరిగింది.

**ఉ.11.00**

కోస్టల్ ఏరియాలో ఇప్పుడు 74 వున్నాయి. ఇంతకుముందు 65 వుండేవి. తొమ్మిది ఇంక్రీ జ్ చేయటం జరిగింది. రాయలసీమలో 52 ఇప్పుడు పెట్టడం జరిగింది. ఇంతకుముందు 46 వుండేవి. ఇక్కడ ఆరే ఇంక్రీజ్ చేయడం జరిగింది. మొత్తం 226 డిగ్రీ కాలేజీలు ప్రస్తుతమున్నాయి.ఇదివరలో 178 మాత్రమే వుండగా ఇప్పుడు 48 కొత్తగా ఇవ్వడం జరిగింది. కాబట్టి గవర్నమెంటుకు ఎయిడెడ్ కళాశాలల మీద ఏ మాత్రం చిన్న చూపు లేదు.

(ఇంటరప్షన్స్)

నేను చెప్పిన తరువాత మాట్లాడండి......

ఎయిడెడ్ కళాశాలలలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి, పదోన్నతులకు కూడా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఎయిడెడ్ కళాశాలలో అభివృద్ధి కొరకు ఉపయోగించే స్పెషల్ ఫీజు నిల్వల వినియోగానికి అనుమతులు కూడా త్వరితగతిన ఇవ్వబడుతున్నాయి. కార్పస్ ఫండుపై వడ్డీని అభివృ

ద్ధి కార్యక్రమాలపైన వెచ్చించటానికి ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వం అనుమతులు కూడా ఇవ్వటం జరుగుతున్నది. ఎయిడెడ్‌కళాశాలలలో విద్యార్థుల సంఖ్య తగ్గి తగినంత పని లేని అధ్యాపకులను జీవో నెంబర్ 33, తేది 24. 3.2005 ప్రకారం ఇతర ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలకు సర్దుబాటు చేయటం జరుగుతున్నది. ఉన్నత విద్యావకాశాలు పెంచటం కోసం వివిధ చర్యలు చేపట్టడం జరిగింది. వీటిలో భాగంగానే ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి రాష్ట్రం నలుమూలలా ఇంతకు ముందు చెప్పినట్లు ప్రైవేట్ పాఠశాలలు తమ వంతు పాత్రను పోషిస్తున్నాయి. ఈ విధంగా ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటం లేదు. కాకపోతే వాటిలో జనరల్ పాలసీ క్రింద రిక్రూట్‌మెంట్ చేయటం లేదు. ఎయిడెడ్ పాఠశాలలు కాని, జూనియర్ కాలేజీలు కాని డిగ్రీ కాలేజీలు కాని అన్నింటినీదృష్టిలో పెట్టుకొని తొమ్మిది మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. ఆ కమిటీ వారు చెప్పిందేమిటంటే after considering the case in terms of Government GO, the Committee felt that " These colleges can not be taken in isolation and their request can be considered only if the Government formulate a general scheme for regularization of all consolidated pay or part-time or temporary employees etc., in all the departments of Government in accordance with the provisions of such schemes.

Accordingly, the Government after taking into consideration the recent developments in the Educational Sector particularly in setting up a large number of un-aided colleges have reviewed the policy relating to aided sector and has decided that there should not be any necessity to create new posts in grant-in-aid further, in view of the financial commitment of the State, hence, decided not to fill up any vacant posts in the private aided colleges."

శ్రీ కె.ఎస్.లక్ష్మణ రావు: కనీసం వేకెంట్ పోస్టులనైనా భర్తీ చేయమని అడుగుతున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: సార్, మేము కొత్త రిక్రూట్‌మెంట్ తీసుకోమని చెబుతున్నారు. ఈక్వశ్చన్ యొక్క సమాధానంపై ఎవరూ శాటిస్ఫై కాలేదు. కాబట్టి అవసరమైతే మీరు చిన్నపాటి చర్చకు అలౌ చేస్తామంటే మాకేమీ అభ్యంతరం లేదు. మినిస్టర్ గారిచేత అంత పెద్ద స్టేట్‌మెంట్ చదివించారు. న్యాయం కూడా కాదు. సెపరేట్ చర్చకు అనుమతించండి. Sir, we are ready for a discussion.

శ్రీ దాచూరి రామిరెడ్డి: పోస్టులను భర్తీ చేయకూడదని మేం నిర్ణయం చేయలేదు. మీటింగ్‌తరువాత రిపోర్టు సబ్మిట్‌చేస్తామని అధికారులు చెప్పారు. ఆ రిపోర్టు మాకు ఇంతవరకు ఇవ్వలేదు. ఆ రిపోర్టు మాకు ఇవ్వకుండా నిర్ణయం తీసుకున్నామని మంత్రి గారు చెప్పడం ఎంతవరకు వాస్తవం?

SRI R.CHENGA REDDY: As per the information I got, ఆ విధంగా ఆ రోజు మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్‌లో ఆనిర్ణయం తీసుకున్నారు. మిగతా వాటిలో, rationalization of teaching staff in private colleges was done 2006 - 07లో 268 మందిని, 2007 - 08లో 50 మందిని మొత్తం 318 మందిని తీసుకున్నాము. ఇంకా చేస్తున్నాం. This is a continuous process కాకపోతే ఇప్పుడుకొత్తగా రిక్రూట్‌మెంట్‌చేసేపరిస్థితి లేదు. రెగ్యులరైజేషన్ కావాలనుకుంటే మొత్తం అన్ని డిపార్టుమెంటులకు కలిపి జనరల్‌పాలసీ క్రింద చేసుకోవాలి.

శ్రీ వి. బాలసుబ్రమణ్యం: అధ్యక్షా, అయితే ఎయిడెడ్ కళాశాలలను మూసివేస్తారా?

శ్రీ ఆర్.చెంగారెడ్డి: మూసివేస్తామని ఎక్కడ చెప్పాం? కొత్తగా పోస్టులను రిక్రూట్‌మెంట్ చేసే ప్రశ్నే లేదు. రెగ్యులరైజేషన్‌కూడా జనరల్ పాలసీ మీద ఆధారపడివుంటుంది.

శ్రీ బి..మోహన్ రెడ్డి: గ్రాంటిన్ ఎయిడ్ ఇవ్వమంటున్నారు. గ్రాంటిన్ ఎయిడ్ ఇవ్వాలంటే డబ్బు కావాలి సరే. కాని రిటైర్ అయిన వాళ్లకు సంబంధించిన వేకెంట్‌పోస్టులనైనా భర్తీ చేయవచ్చు కదా? ఆ పోస్టులను భర్తీ చేయడానికి అభ్యంతరమేమిటి?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్.చెంగారెడ్డి: కాని ప్రభుత్వం ఇప్పుడు రిక్రూట్‌మెంట్ చేసే పరిస్థితి లేదు.

శ్రీ దాడి వీరభద్ర రావు: సార్, ఎయిడెడ్‌కళాశాలల్లో కొన్ని మేనేజ్‌మెంట్లు ఆర్థిక స్తోమతు కలిగి, భరించగలిగే స్థితిలోవున్నాయి. మరి కొన్నికళాశాలలు ఆర్థిక స్తోమతు లేని కారణంగా టెంపరరీగా పది వేల రూపాయల జీతం క్రింద నియమించుకున్న వారికి కూడా జీతాలు చెల్లించలేని స్థితిలో వున్నాయి. చాలా కాలేజీలు ఆర్థికస్తోమతు లేని కారణంగా పోస్టులు భర్తీ చేసుకోలేకుండా దాదాపు 70 శాతం ఖాళీలు వుండిపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థికస్తోమతు లేని అలాంటి కాలేజీలను ప్రభుత్వం టేకోవర్ చేసుకోవటానికి సిద్ధంగా వుందా?

(ఇంటరప్షన్స్ )

MR. CHAIRMAN : Why can’t you call another meeting ?

శ్రీ ఆర్.చెంగారెడ్డి: అధ్యక్షుల వారు అవసరమనుకుంటే మీటింగ్‌పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు.

ఉ.11.10

**స్వల్ప వ్యవధి ప్రశ్నలు**

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 18–డి
శ్రీ బి. మోహన్ రెడ్డి,

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వేతన సవరణ సంఘాన్ని నియమించిన విషయం వాస్తవమేనా?

బి) ఆ సంఘం పరిశీలనాంశాలు ఏమిటి?

సి) ఆ ఉద్యోగుల తాత్కాలిక సహాయాన్ని మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

డి) కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు గత వేతన సవరణలో కేంద్ర స్కేళ్లను అనుసరించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ప్రస్తుత సవరణ తర్వాత ఈ విషయాన్ని పరిశీలిస్తారా?

**శ్రీ కె. రోశయ్య (ఆర్థిక, ప్రణాళిక, శాసన వ్యవహారాలు, చిన్న మొత్తాల పొదుపు, లాటరీల శాఖ)**

ఎ) అవునండీ . ప్రభుతం 7.7.2008 తేదీ గల ప్రధాన పరిపాలన(స్పెషల్.ఎ) శాఖ, జీ.ఓ. ఎంఎస్. నెం 438 లో నిర్ధిష్టపరచిన పరిశీలనాంశాలతో రిటైర్డ్ ఐఏయస్ అధికారి శ్రీ సి.యస్. రావు అధ్యక్షతన 9వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసింది.

బి) పరిశీలనాంశాల ప్రతిని సభా సమక్షంలో ఉంచడమైంది. ఎక్కువ డీటెయిల్స్ వున్నాయి కాబట్టి సభ్యుల టేబుల్స్ మీద ఉంచడం జరిగింది.

సి) తాత్కాలిక సహాయాన్ని మంజూరు చేసే విషయాన్ని త్వరలో పరిశీలించడమవుతుంది.

డి ) సంబంధిత సమాచారం ప్రభుత్వం వద్ద లభ్యంగా లేదు.

**9వ వేతన సవరణ సంఘం పరిశీలనాంశాలు**

(7.7.2008 తేదీ గల ప్రధాన పరిపాలన(స్పెషల్.ఎ) శాఖ, జి.ఓ.యం .యస్ నెం . 438 సారాంశం)

ఉద్యోగులకు లభ్యమయ్యే అన్ని ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని అందులో వాంఛనీయమైన, సాధ్యమైన మార్పులను సూచిస్తూ, ఆర్థిక భారం ఉన్నట్టి రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఎయిడెడ్ సంస్థలకు చెందిన వివిధ కేటగిరీల ఉద్యోగులు, ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని జాతీయ సాంకేతిక సంస్థ(మునుపటి ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాల)తో కలుపుకుని విశ్వవిద్యాలయాల బోధనేతర సిబ్బంది, వర్క్ ఛార్జ్‌డ్ సిబ్బంది, పూర్తికాలిక కంటింజెంట్ ఉద్యోగుల జీతభత్యాల స్వరూపానికి వర్తించే సూత్రాలను, సర్వీసు నిబంధనలను రూపొందించడం.

అయితే, ఆ సంఘం యుజిసి/ఎఐసిటిఇ, ఐసిఎఆర్ స్కేళ్లను పొందుతున్న ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్ ప్రైవేటు కళాశాలల్లోని బోధనా సిబ్బందితో వ్యవహరించకూడదు . మొదటి జాతీయ న్యాయ వేతన సంఘం సిఫారసు చేసిన వేతన స్కేళ్లను పొందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైయర్ జుడీషియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జుడీషియల్ సర్వీసు అధికారులతో కూడా ఆ సంఘం వ్యవహరించకూడదు.

2. ప్రస్తుతమున్న డిఏ ను ఏ మేరకు వేతనంలో కలపాలనే విషయాన్ని పరిశీలించడం, డిఏ కలిపిన కొత్త వేతన స్కేళ్లను రూపొందించడం, సవరించి వేతన స్కేళ్లలో వేతన నిర్ధారణ విధానాన్ని సూచించడం .

3. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు పథకం అమలులో ఏర్పడిన వ్యత్యాసాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు సవరించినట్టి ఆ పథకాన్ని అధ్యయనం చేయడం . ఆ పథకాన్ని ప్రస్తుత విధానం మాదిరిగా కొనసాగించాలా అనే విషయాన్ని పరిశీలించి, ఈ విషయమై సిఫారసులను చేయడం .

4. వివిధ ప్రత్యేక వేతనాలను, పరిహార, వివిధ ఇతర భత్యాలను నగదు రూపంలోగానీ మరే ఇతర రూపంలో గానీ ఇప్పుడు అనుమతించిన ఇతర అనుషంగిక ప్రయోజనాల అవసరాన్ని పరిశీలించి వాటిని కొనసాగించాలా వద్దా అనే విషయంలో సిఫారసులు చేయడం, కొనసాగించాలని సిఫారసు చేసినట్లయితే ఇకముందు వాటికి వర్తించే రేట్లు, నిబంధనలు, ఇతర షరతుల విషయంలో ఏవేని సముచిత, సబబైన మార్పులు సూచించడం .

5. పింఛనుదార్ల పింఛను స్వరూపాన్ని పరిశీలించి సమీక్షించడం, వాంఛనీయమైన సాధ్యమైన సిఫారసులు చేయడం.

6. సంఘం పదవీకాలంలో ప్రభుత్వం దానికి నిర్ధేశించిన ఏదేని ఇతర విషయంలో సిఫారసులు చేయడం .

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో గల పది లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పిఆర్‌సి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. వాస్తవంగా నేను రాజశేఖర్ రెడ్డిగారి గవర్నమెంటును అభినందిస్తున్నాను. ఈ పిఆర్‌సిలను వేయించడానికి గతంలో ఎన్నో ఉద్యమాలను చేసేవాళ్లం. ర్యాలీలు, ధర్నాలు ఎన్నో చేసిన తర్వాత ముఖ్యమంత్రులు పిఆర్‌సి లను వేసేవారు. కానీ నేటి ముఖ్యమంత్రిగారు జూన్ 30 కాగానే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ఉద్దేశ్యాన్ని గమనించి తక్షణమే పిఆర్‌సిని వేయడం, గతంలో ఫైనాన్స్ సెక్రటరీగా పని చేసిన, అనుభవజ్ఞులైన సి.యస్. రావుగారిని ఛైర్మన్‌గా వేయడం, దానికి ఆయన ఒప్పుకోవడం జరిగింది, కావున నిజంగా నేను రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పిఆర్‌సి వేశారు కానీ, రిపోర్టు సమర్పించడానికి ఒక సంవత్సర కాల పరిమితి పెట్టారు. అధ్యక్షా, అసెంబ్లీ ఎన్నికల కంటె ముందు పిఆర్‌సి రిపోర్టు వస్తే మంచి పిఆర్‌సి వస్తుంది, మంచి పే స్కేల్స్ వస్తాయి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత పిఆర్‌సి వస్తే మరొక రకంగా పిఆర్‌సి వస్తుంది.

అధ్యక్షా, నేను ఐదు పిఆర్‌సి లలో కీలక పాత్ర పోషించాను. ముఖ్యమంత్రులతో చర్చించి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు మంచి పే స్కేల్స్ ఇప్పించడం జరిగింది. రాజశేఖర్ రెడ్డిగారు పిఆర్‌సి రిపోర్టు సమర్పించడానికి ఒక సంవత్సరం టైము పెట్టారు. అసెంబ్లీ ఎన్నికల కంటె ముందు, అంటే ఆరు నెలల్లోనే రిపోర్టును సబ్‌మిట్ చేస్తే, మీకు మంచి ఫలితాలు వస్తాయి, వారికి మంచి ఫలితాలు వస్తాయి. రెండో విషయం ఏమంటే, డీజిల్, పెట్రోలు ధరలు ఏవిధంగానైతే పెరుగుతున్నాయో అదే విధంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయి. కావున ఇమ్మీడియేట్‌గా ప్రభుత్వం ఇంటెరిమ్ రిలీఫ్ ఇస్తే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులందరూ కూడా సంతోషిస్తారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సంగతి మీకు తెలియందేముంది సార్ . పెరుగుతున్న ధరలకు వాళ్లు తట్టుకోలేకపోతున్నారు. పిఆర్‌సి వేసి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల కోరికను ఎలాగూ తీర్చారు కాబట్టి, రోశయ్య

గారు పెద్ద మనసు చేసుకుని వెంటనే ఐ.ఆర్.ను ప్రకటిస్తే బ్రహ్మాండంగా వుంటుంది. కేంద్ర ప్రభుత్వ పే స్కేల్స్ సమాచారం తమ దగ్గర లేదన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మనం దేవులాడేదాని కంటె, కేంద్రప్రభుత్వం లాగా పదేళ్లకొకసారి పిఆర్‌సి ని వేసి, కేంద్రం ఏవిధంగానైతే పే స్కేల్స్, టిఏ,డిఏ లు ఇస్తోందో అదే మాదిరిగా రాష్ట్రంలో కూడా అమలు చేస్తే బ్రహ్మాండంగా వుంటుందని మీద్వారా రోశయ్యగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మామూలుగా గత పిఆర్‌సి వేసిన తర్వాత ఐదు సంవత్సరాలకు మళ్లీ పిఆర్‌సి వేయాలి. పెద్దలు మోహన్‌రెడ్డిగారికి, ఇతర గౌరవ సభ్యులకు తెలుసు . ఐదు సంవత్సరాలు 24.2.2009 కు అవుతుంది. కానీ 7.7.2008 నాడే ఈ ప్రభుత్వం కొత్త పిఆర్‌సి ను వేయడం జరిగింది. అంటే ఐదు సంవత్సరాల గడువు ముగియకముందే, గడువుకంటే ముందుగానే పిఆర్‌సిని వేశాం . నాకు తెలిసినంత వరకు ఈ రాష్ట్ర చరిత్రలో ఐదు సంవత్సరాల కంటె ముందే, something like four and half years లో మరొక పిఆర్‌సి ని వేయడమన్నది ఇంతవరకు జరగలేదు. బహుశా ఏ రాష్ట్రంలోకూడా ఇలా జరగదు . కానీ మన రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డిగారి నేతృత్వంలో గల ఈ ప్రభుత్వం ఉద్యోగులు మన కుటుంబ సభ్యులు అనే ఉద్దేశ్యంతో, ఉద్యోగులను మేము ఎప్పుడూ వేరుగా చూడలేదు . ప్రభుత్వమంటే, ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగస్వాములే కాబట్టి, మనమంతా ఒక కుటుంబంగా భావించి, వారి సంక్షేమం చూసే ప్రభుత్వం కాబట్టి, సదుద్దేశ్యంతో, ఉద్యోగ, ఉపాధ్యాయుల నుంచి డిమాండ్ గానీ, ఉద్యమాలు గాని లేకుండానే పిఆర్‌సి వేశాం . మోహన్‌రెడ్డిగారు, జెఏసి నాయకులు ముఖ్యమంత్రిగారిని కలిసి పిఆర్‌సి కావాలని అడిగారు. అప్పుడు ముఖ్యమంత్రిగారు స్పందించి వెంటనే పిఆర్‌సి వేయడం జరిగింది.

రెండో విషయం – ఇంటెరిమ్ రిలీఫ్ గురించి అడిగారు. మోహన్‌రెడ్డిగారికి తెలుసు . వారు చాలా పిఆర్‌సి లలో వున్నారు. ఇంటెరిమ్ రిలీఫ్ ఎప్పుడు ఇస్తారు? దయచేసి ఆలోచించండి. మీరు ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకుని, ఎలక్షన్స్‌కు ఆరు నెలల ముందు రిపోర్టు ఇస్తే మంచి పే స్కేల్స్ వస్తాయంటే, ఎలక్షన్స్ వస్తాయి పోతాయి. రాష్ట్రంలో ఎప్పుడు పిఆర్‌సి వేసినా దానికి ఐదు సంవత్సరాల టెర్మ్ వుంటుంది. రిపోర్టు సమర్పించడానికి ఒక సంవత్సరం టైము ఇవ్వడం మామూలే. మొదటి పిఆర్‌సి ను 1.1. 1978 న వేస్తే 17.9.1979 న రిపోర్టు సబ్‌మిట్ చేశారు. ఒక సంవత్సరం ఎనిమిది మాసాల తర్వాత పిఆర్‌సి రిపోర్టు ఇవ్వడం జరిగింది. అందులో ఐ.ఆర్. నెలకు రూ. 25 ల చొప్పున ఇచ్చారు. 1.4.1978 నుంచి మూడు నెలల తర్వాత నెలకు రూ. 25 ల చొప్పున ఐ.ఆర్. ఇచ్చారు. రెండో పిఆర్‌సి ని 10.5.1985 న ఎపాయింట్ చేయడం జరిగింది. వారు ఒక సంవత్సరం రెండు మాసాల తర్వాత రిపోర్టు ఇచ్చారు, అంటే 13.8.1986 నాడు రిపోర్టు ఇవ్వడం జరిగింది. దాంట్లో నెలకు రూ. 75 ల చొప్పున హై పే స్కేల్స్ వున్న వారికి, లో పే స్కేల్స్ వున్న వారికి నెలకు రూ. 35 లు ఐ.ఆర్. ఇవ్వడం జరిగింది. ఇంటెరిమ్ రిలీఫ్ పిఆర్‌సి వేసిన తారీఖున నుంచి గాకుండా జ్యూట ఛ్ఛీ నుంచి ఇచ్చారు. మూడో పిఆర్‌సి ని 13.5.1991 న వేయడం జరిగింది. వాళ్లు 8.4.1993 నాడు రిపోర్టు ఇచ్చారు. అంటే ఒక సంవత్సరం పదకొండు నెలల తర్వాత రిపోర్టు సమర్పించడం జరిగింది. ౢ్ౖషి ్ఛుఛిజిజీఽజ ట్టుజజ థీటు జీఛిజూఋీఛీ జీ్కటరుుట ాజ టుజుటుఃఛి , అందువల్ల డిలే అయిందన్నారు. అంతకు ముందు పిఆర్‌సి కి ఈ పిఆర్‌సి మధ్య ఏడేళ్ల గ్యాప్ వుంది. ఒకటవ, రెండవ పిఆర్‌సి ల మధ్య కూడా ఏడేళ్ల గ్యాప్ వుంది, మూడవ, నాలుగవ పిఆర్‌సి ల మధ్య ఆరేళ్ల గ్యాప్ వుంది. నాలుగు

– ఐదు పిఆర్‌సి ల మధ్య ఆరేళ్ల గ్యాప్ వుంది. పిఆర్‌సి ను ఎపాయింట్ చేసిన తర్వాత, పెరుగుతున్న ధరల విషయం ప్రభుత్వ నోటీసులో వుంది. ధరలను తగ్గించడానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసు కుంటోంది. ఉద్యోగులకే గాకుండా, ప్రజానీకం మొత్తానికి భారం గాకుండా చర్యలు తీసుకుంటున్నాం . పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, పప్పులు, ఆయిల్ ఇస్తున్నాం . పామాయిల్ లీటర్ రూ. 75 లున్న రోజుల్లో రూ. 45 లకే ఇవ్వడం జరిగింది. అదృష్టవశాత్తు, అనేక అంతర్జాతీయ కారణాల వల్ల గాని, దేశీయ కారణాల వల్ల గానీ ఇది రూ. 47 లకు తగ్గుతూ వచ్చింది. రూ. 45 లకు తగ్గితే ఇంకా సంతోషం . పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలన్నింటినీ తీసు కుంటోంది. ఉద్యోగులకు సంబంధించి మరీ మరీ చెబుతున్నాను, గవర్నమెంటు ఉద్యోగులను మా కుటుంబ సభ్యులుగానే భావించి, వారి సంక్షేమం చూసే ప్రభుత్వం మాది. వారికి ఎన్నో సందర్భాలలో వారికి సదుపాయాలు కల్పించడం జరిగింది. ఆరు నెలల్లోనే పిఆర్‌సి రిపోర్టు ఇవ్వడం సాధ్యమయ్యే పని కాదు. సి.యస్. రావు కాదు, మోహన్‌రెడ్డిగారిని పెట్టినా అది సాధ్యం కాదు. వాస్తవ డేటాను తీసు కుని, రియలిస్టిక్‌గా రిపోర్టు ఇవ్వడానికి మినిమమ్ వన్ ఇయర్ కావాలి. వన్ ఇయర్ కంటె మించి టైము తీసుకున్న సందర్భాలున్నాయి. మీ కోరికను దృష్టిలో పెట్టుకుని, వన్ ఇయర్ టైములో రిపోర్టు ఇవ్వమని బిగినింగ్‌లోనే సియస్ రావుగారిని కోరడం జరిగింది. ఐ.ఆర్. కు సంబంధించినంత వరకు ఆ విషయాన్ని చూస్తున్నాం, అది ప్రభుత్వ పరిశీలనలో మాత్రం వుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను రోశయ్యగారితో అంగీకరిస్తున్నాను. ఉద్యోగ, ఉపా ధ్యాయులు ఎన్నో రకాలుగా ఉద్యమాలు చేసిన తర్వాతే గతంలో పిఆర్‌సి లను వేసేవారు. ఆరోజుల్లో యన్.టి. రామారావుగారు ఉద్యోగులకు 56 రోజుల జీతం ఇవ్వకపోతే, నేను, స్వామినాథన్ మరియు రమణయ్యలం కలిసి జాయింట్ యాక్షన్ కమిటీని స్థాపించాం . రాష్ట్రంలోని అన్ని సంఘాలను కలిపి జెఏసి ను ఏర్పాటు చేశాం . వెంటనే యన్.టి. రామారావుగారు మమ్ములను చర్చలకు పిలిచారు. మేము ఇంత పవర్‌ఫుల్‌గా వున్నప్పటికీ కూడా– గడువు ముగిసిన తర్వాత వెంటనే పిఆర్‌సి లను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇప్పటి వరకు ఒక పిఆర్‌సి ని కోల్పోయాం . అదేమిటో నాకు అర్థం కావడం లేదు, ఇచ్చేదేదో సకాలంలో ఇస్తే ఉద్యోగులు సంతోషంగా వుంటారు కదా అధ్యక్షా ! ఇప్పుడు మంత్రి పదవులు కోరుకునే వారికి సకాలంలో మంత్రి పదవులిస్తే, ఎంతో బ్రహ్మాండంగా పని చేస్తారు, మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఊరించుకుంటూ ఇవ్వకపోతే ఎంత నిరుత్సాహంగా వుంటారో , ఈ ఉద్యోగులు, ఉపాధ్యా యులు కూడా అలాగే వుంటారు. (కం)

11.10am

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 18–డి .. శ్రీ బి. మోహన్ రెడ్డి, ఎంఎల్‌సి

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వేతన సవరణ సంఘాన్ని నియమించిన విషయం వాస్తవమేనా?

బి) ఆ సంఘం పరిశీలనాంశాలు ఏమిటి?

సి) ఆ ఉద్యోగుల తాత్కాలిక సహాయాన్ని మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

డి) కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు గత వేతన సవరణలో కేంద్ర స్కేళ్లను అనుసరించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ప్రస్తుత సవరణ తర్వాత ఈ విషయాన్ని పరిశీలిస్తారా?

శ్రీ కె. రోశయ్య( ఆర్థిక, ప్రణాళిక, శాసన వ్యవహారాలు, చిన్న మొత్తాల పొదుపు, లాటరీల శాఖ)

ఎ) అవునండీ . ప్రభుతం 7.7.2008 తేదీ గల ప్రధాన పరిపాలన(స్పెషల్.ఎ) శాఖ, జీ.ఓ. ఎంఎస్. నెం 438 లో నిర్దిష్టపరచిన పరిశీలనాంశాలతో రిటైర్డ్ ఐఏయస్ అధికారి శ్రీ సి.యస్. రావు అధ్యక్షతన 9వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసింది.

బి) పరిశీలనాంశాల ప్రతిని సభా సమక్షంలో ఉంచడమైంది. ఎక్కువ డీటెయిల్స్ వున్నాయి కాబట్టి సభ్యుల టేబుల్స్ మీద ఉంచడం జరిగింది.

సి) తాత్కాలిక సహాయాన్ని మంజూరు చేసే విషయాన్ని త్వరలో పరిశీలించడమవుతుంది.

డి ) సంబంధిత సమాచారం ప్రభుత్వం వద్ద లభ్యంగా లేదు.

9వ వేతన సవరణ సంఘం పరిశీలనాంశాలు

(7.7.2008 తేదీ గల ప్రధాన పరిపాలన(స్పెషల్.ఎ) శాఖ, జి.ఓ.యం .యస్ నెం . 438 సారాంశం)

ఉద్యోగులకు లభ్యమయ్యే అన్ని ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని అందులో వాంఛనీయమైన, సాధ్యమైన మార్పులను సూచిస్తూ, ఆర్థిక భారం ఉన్నట్టి రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఎయిడెడ్ సంస్థలకు చెందిన వివిధ కేటగిరీల ఉద్యోగులు, ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని జాతీయ సాంకేతిక సంస్థ(మునుపటి ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాల)తో కలుపుకుని విశ్వవిద్యాలయాల బోధనేతర సిబ్బంది, వర్క్ ఛార్జ్‌డ్ సిబ్బంది, పూర్తికాలిక కంటింజెంట్ ఉద్యోగుల జీతభత్యాల స్వరూపానికి వర్తించే సూత్రాలను, సర్వీసు నిబంధనలను రూపొందించడం.

అయితే, ఆ సంఘం యుజిసి/ఎఐసిటిఇ, ఐసిఎఆర్ స్కేళ్లను పొందుతున్న ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్ ప్రైవేటు కళాశాలల్లోని బోధనా సిబ్బందితో వ్యవహరించకూడదు . మొదటి జాతీయ న్యాయ వేతన సంఘం సిఫారసు చేసిన వేతన స్కేళ్లను పొందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైయర్ జుడీషియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జుడీషియల్ సర్వీసు అధికారులతో కూడా ఆ సంఘం వ్యవహరించకూడదు.

7. ప్రస్తుతమున్న డిఏ ను ఏ మేరకు వేతనంలో కలపాలనే విషయాన్ని పరిశీలించడం, డిఏ కలిపిన కొత్త వేతన స్కేళ్లను రూపొందించడం, సవరించి వేతన స్కేళ్లలో వేతన నిర్ధారణ విధానాన్ని సూచించడం .

8. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు పథకం అమలులో ఏర్పడిన వ్యత్యాసాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు సవరించినట్టి ఆ పథకాన్ని అధ్యయనం చేయడం . ఆ పథకాన్ని ప్రస్తుత విధానం మాదిరిగా కొనసాగించాలా అనే విషయానిన పరిశీలించి, ఈ విషయమై సిఫారసులను చేయడం .

9. వివిధ ప్రత్యేక వేతనాలను, పరిహార, వివిధ ఇతర భత్యాలను నగదు రూపంలోగానీ మరే ఇతర రూపంలో గానీ ఇప్పుడు అనుమతించిన ఇతర అనుషంగిక ప్రయోజనాల అవసరాన్ని పరిశీలించి వాటిని కొనసాగించాలా వద్దా అనే విషయంలో సిఫారసులు చేయడం, కొనసాగించాలని సిఫారసు చేసినట్లయితే ఇకముందు వాటికి వర్తించే రేట్లు, నిబంధనలు, ఇతర షరతుల విషయంలో ఏవేని సముచిత, సబబైన మార్పులు సూచించడం .

10. పింఛనుదార్ల పింఛను స్వరూపాన్ని పరిశీలించి సమీక్షించడం, వాంఛనీయమైన సాధ్యమైన సిఫారసులు చేయడం.

11. సంఘం పదవీకాలంలో ప్రభుత్వం దానికి నిర్ధేంచిన ఏదేని ఇతర విషయంలో సిఫారసులు చేయడం .

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో గల పది లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పిఆర్‌సి ఎప్పడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. వాస్తవంగా నేను రాజశేఖర్ రెడ్డిగారి గవర్నమెంటును అభినందిస్తున్నాను. ఈ పిఆర్‌సిలను వేయించడానికి గతంలో ఎన్నో ఉద్యమాలను చేసేవాళ్లం. ర్యాలీలు, ధర్నాలు ఎన్నో చేసిన తర్వాత ముఖ్యమంత్రులు పిఆర్‌సి లను వేసేవారు. కానీ నేటి ముఖ్యమంత్రిగారు జూన్ 30 కాగానే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ఉద్దేశ్యాన్ని గమనించి తక్షణమే పిఆర్‌సిని వేయడం, గతంలో ఫైనాన్స్ సెక్రటరీగా పని చేసిన, అనుభవజ్ఞులైన సి.యస్. రావుగారిని ఛైర్మన్‌గా వేయడం, దానికి ఆయన ఒప్పుకోవడం జరిగింది, కావున నిజంగా నేను రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పిఆర్‌సి వేశారు కానీ, రిపోర్టు సమర్పించడానికి ఒక సంవత్సర కాల పరిమితి పెట్టారు. అధ్యక్షా, అసెంబ్లీ ఎన్నికల కంటె ముందు పిఆర్‌సి రిపోర్టు వస్తే మంచి పిఆర్‌సి వస్తుంది, మంచి పే స్కేల్స్ వస్తాయి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత పిఆర్‌సి వస్తే మరొక రకంగా పిఆర్‌సి వస్తుంది.

అధ్యక్షా, నేను ఐదు పిఆర్‌సి లలో కీలక పాత్ర పోషించాను. ముఖ్యమంత్రులతో చర్చించి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు మంచి పే స్కేల్స్ ఇప్పించడం జరిగింది. రాజశేఖర్ రెడ్డిగారు పిఆర్‌సి రిపోర్టు సమర్పించడానికి ఒక సంవత్సరం టైము పెట్టారు. అసెంబ్లీ ఎన్నికల కంటె ముందు, అంటే ఆరు నెలల్లోనే రిపోర్టును సబ్‌మిట్ చేస్తే, మీకు మంచి ఫలితాలు వస్తాయి, వారికి మంచి ఫలితాలు వస్తాయి. రెండో విషయం ఏమంటే, డీజిల్, పెట్రోలు ధరలు ఏవిధంగానైతే పెరుగుతున్నాయో అదే విధంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయి. కావున ఇమ్మీడియేట్‌గా ప్రభుత్వం ఇంటెరిమ్ రిలీఫ్ ఇస్తే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులందరూ కూడా సంతోషిస్తారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సంగతి మీకు తెలియందేముంది సార్ . పెరుగుతున్న ధరలకు వాళ్లు తట్టుకోలేకపో

తున్నారు. పిఆర్‌సి వేసి ఉద్యో, ఉపాధ్యాయ, కార్మికుల కోరికను ఎలాగూ తీర్చారు కాబట్టి, రోశయ్య గారు పెద్ద మనసు చేసుకుని వెంటనే ఐ.ఆర్.ను ప్రకటిస్తే బ్రహ్మాండంగా వుంటుంది. కేంద్ర ప్రభుత్వ పే స్కేల్స్ సమాచారం తమ దగ్గర లేదన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మనం దేవులాడేదాని కంటె, కేంద్రప్రభుత్వం లాగా పదేళ్లకొకసారి పిఆర్‌సి ని వేసి, కేంద్రం ఏవిధంగానైతే పే స్కేల్స్, టిఏ,డిఏ లు ఇస్తోందో అదే మాదిరిగా రాష్ట్రంలో కూడా అమలు చేస్తే బ్రహ్మాండంగా వుంటుందని మీద్వారా రోశయ్యగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మామూలుగా గత పిఆర్‌సి వేసిన తర్వాత ఐదు సంవత్సరాలకు మళ్లీ పిఆర్‌సి వేయాలి. పెద్దలు మోహన్‌రెడ్డిగారికి, ఇతర గౌరవ సభ్యులకు తెలుసు . ఐదు సంవత్సరాలు 24.2.2009 కు అవుతుంది. కానీ 7.7.2008 నాడే ఈ ప్రభుత్వం కొత్త పిఆర్‌సి ను వేయడం జరిగింది. అంటే ఐదు సంవత్సరాల గడువు ముగియకముందే, గడువుకంటే ముందుగానే పిఆర్‌సిని వేశాం . నాకు తెలిసినంత వరకు ఈ రాష్ట్ర చరిత్రలో ఐదు సంవత్సరాల కంటె ముందే, something like four and half years లో మరొక పిఆర్‌సి ని వేయడమన్నది ఇంతవరకు జరగలేదు. బహుశా ఏ రాష్ట్రంలోకూడా ఇలా జరగదు . కానీ మన రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డిగారి నేతృత్వంలో గల ఈ ప్రభుత్వం ఉద్యోగులు మన కుటుంబ సభ్యులు అనే ఉద్దేశ్యంతో, ఉద్యోగులను మేము ఎప్పుడూ వేరుగా చూడలేదు . ప్రభుత్వమంటే, ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగస్వాములే కాబట్టి, మనమంతా ఒక కుటుంబంగా భావించి, వారి సంక్షేమం చూసే ప్రభుత్వం కాబట్టి, సదుద్దేశ్యంతో, ఉద్యోగ, ఉపాధ్యాయుల నుంచి డిమాండ్ గానీ, ఉద్యమాలు గాని లేకుండానే పిఆర్‌సి వేశాం . మోహన్‌రెడ్డిగారు, జెఏసి నాయకులు ముఖ్యమంత్రిగారిని కలిసి పిఆర్‌సి కావాలని అడిగారు. అప్పుడు ముఖ్యమంత్రిగారు స్పందించి వెంటనే పిఆర్‌సి వేయడం జరిగింది.

రెండో విషయం – ఇంటెరిమ్ రిలీఫ్ గురించి అడిగారు. మోహన్‌రెడ్డిగారికి తెలుసు . వారు చాలా పిఆర్‌సి లలో వున్నారు. ఇంటెరిమ్ రిలీఫ్ ఎప్పుడు ఇస్తారు? దయచేసి ఆలోచించండి. మీరు ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకుని, ఎలక్షన్స్‌కు ఆరు నెలల ముందు రిపోర్టు ఇస్తే మంచి పే స్కేల్స్ వస్తాయంటే, ఎలక్షన్స్ వస్తాయి పోతాయి. రాష్ట్రంలో ఎప్పుడు పిఆర్‌సి వేసినా దానికి ఐదు సంవత్సరాల టెర్మ్ వుంటుంది. రిపోర్టు సమర్పించడానికి ఒక సంవత్సరం టైము ఇవ్వడం మామూలే. మొదటి పిఆర్‌సి ను 1.1. 1978 న వేస్తే 17.9.1979 న రిపోర్టు సబ్‌మిట్ చేశారు. ఒక సంవత్సరం ఎనిమిది మాసాల తర్వాత పిఆర్‌సి రిపోర్టు ఇవ్వడం జరిగింది. అందులో ఐ.ఆర్. నెలకు రూ. 25 ల చొప్పున ఇచ్చారు. 1.4.1978 నుంచి మూడు నెలల తర్వాత నెలకు రూ. 25 ల చొప్పున ఐ.ఆర్. ఇచ్చారు. రెండో పిఆర్‌సి ని 10.5.1985 న ఎపాయింట్ చేయడం జరిగింది. వారు ఒక సంవత్సరం రెండు మాసాల తర్వాత రిపోర్టు ఇచ్చారు, అంటే 13.8.1986 నాడు రిపోర్టు ఇవ్వడం జరిగింది. దాంట్లో నెలకు రూ. 75 ల చొప్పున హై పే స్కేల్స్ వున్న వారికి, లో పే స్కేల్స్ వున్న వారికి నెలకు రూ. 35 లు ఐ.ఆర్. ఇవ్వడం జరిగింది. ఇంటెరిమ్ రిలీఫ్ పిఆర్‌సి వేసిన తారీఖున నుంచి గాకుండా [illegible] నుంచి ఇచ్చారు. మూడో పిఆర్‌సి ని 13.5.1991 న వేయడం జరిగింది. వాళ్లు 8.4.1993 నాడు రిపోర్టు ఇచ్చారు. అంటే ఒక సంవత్సరం పదకొండు నెలల తర్వాత రిపోర్టు సమర్పించడం జరిగింది. [illegible] , అందువల్ల డిలే అయిందన్నారు. అంతకు ముందు పిఆర్‌సి కి ఈ పిఆర్‌సి మధ్య ఏడేళ్ల గ్యాప్ వుంది. ఒకటవ, రెండవ పిఆర్‌సి

ల మధ్య కూడా ఏడేళ్ల గ్యాప్ వుంది, మూడవ, నాలుగవ పిఆర్‌సి ల మధ్య ఆరేళ్ల గ్యాప్ వుంది. నాలుగు – ఐదు పిఆర్‌సి ల మధ్య ఆరేళ్ల గ్యాప్ వుంది. పిఆర్‌సి ను ఎపాయింట్ చేసిన తర్వాత, పెరుగుతున్న ధరల విషయం ప్రభుత్వ నోటీసులో వుంది. ధరలను తగ్గించడానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసు కుంటోంది. ఉద్యోగులకే గాకుండా, ప్రజానీకం మొత్తానికి భారం గాకుండా చర్యలు తీసుకుంటున్నాం . పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, పప్పులు, ఆయిల్ ఇస్తున్నాం . పామాయిల్ లీటర్ రూ. 75 లున్న రోజుల్లో రూ. 45 లకే ఇవ్వడం జరిగింది. అదృష్టవశాత్తు, అనేక అంతర్జాతీయ కారణాల వల్ల గాని, దేశీయ కారణాల వల్ల గానీ ఇది రూ. 47 లకు తగ్గుతూ వచ్చింది. రూ. 45 లకు తగ్గితే ఇంకా సంతోషం . పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలన్నింటినీ తీసు కుంటోంది. ఉద్యోగులకు సంబంధించి మరీ మరీ చెబుతున్నాను, గవర్నమెంటు ఉద్యోగులను మా కుటుంబ సభ్యులుగానే భావించి, వారి సంక్షేమం చూసే ప్రభుత్వం మాది. వారికి ఎన్నో సందర్భాలలో వారికి సదుపాయాలు కల్పించడం జరిగింది. ఆరు నెలల్లోనే పిఆర్‌సి రిపోర్టు ఇవ్వడం సాధ్యమయ్యే పని కాదు. సి.యస్. రావు కాదు, మోహన్‌రెడ్డిగారిని పెట్టినా అది సాధ్యం కాదు. వాస్తవ డేటాను తీసు కుని, రియలిస్టిక్‌గా రిపోర్టు ఇవ్వడానికి మినిమమ్ వన్ ఇయర్ కావాలి. వన్ ఇయర్ కంటె మించి టైము తీసుకున్న సందర్భాలున్నాయి. మీ కోరికను దృష్టిలో పెట్టుకుని, వన్ ఇయర్ టైములో రిపోర్టు ఇవ్వమని బిగినింగ్‌లోనే సియస్ రావుగారిని కోరడం జరిగింది. ఐ.ఆర్. కు సంబంధించినంత వరకు ఆ విషయాన్ని చూస్తున్నాం, అది ప్రభుత్వ పరిశీలనలో మాత్రం వుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, నేను రోశయ్యగారితో అంగీకరిస్తున్నాను. ఉద్యోగ, ఉపా ధ్యాయులు ఎన్నో రకాలుగా ఉద్యమాలు చేసిన తర్వాతే గతంలో పిఆర్‌సి లను వేసేవారు. ఆరోజుల్లో యన్.టి. రామారావుగారు ఉద్యోగులకు 56 రోజుల జీతం ఇవ్వకపోతే, నేను, స్వామినాథన్ మరియు రమణయ్యలం కలిసి జాయింట్ యాక్షన్ కమిటీని స్థాపించాం . రాష్ట్రంలోని అన్ని సంఘాలను కలిపి జెఏసి ను ఏర్పాటు చేశాం . వెంటనే యన్.టి. రామారావుగారు మమ్మలను చర్చలకు పిలిచారు. మేము ఇంత పవర్‌ఫుల్‌గా వున్నప్పటికీ కూడా– గడువు ముగిసిన తర్వాత వెంటనే పిఆర్‌సి లను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇప్పటి వరకు ఒక పిఆర్‌సి ని కోల్పోయాం . అదేమిటో నాకు అర్థం కావడం లేదు, ఇచ్చేదేదో సకాలంలో ఇస్తే ఉద్యోగులు సంతోషంగా వుంటారు కదా అధ్యక్షా ! ఇప్పుడు మంత్రి పదవులు కోరుకునే వారికి సకాలంలో మంత్రి పదవులిస్తే, ఎంతో బ్రహ్మాండంగా పని చేస్తారు, మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఊరించుకుంటూ ఇవ్వకపోతే ఎంత నిరుత్సాహంగా వుంటారో , ఈ ఉద్యోగులు, ఉపాధ్యా యులు కూడా అలాగే వుంటారు. (కం)

ఉ.11.20

అలాగే 5 సంవత్సరాలకు ఒకసారి ఉద్యోగ ఉపాధ్యాయులకు వచ్చే ఈ పిఆర్‌సి ఇస్తే బాగుంటుంది. అది వస్తే ఇంత జీతం వస్తుంది అన్న ఆలోచనలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు వుంటారు. రోశయ్య గారు అంటున్నారు ఒక సంవత్సరం లోపల కమిషన్ స్టడీ చేయాలి, అందరి అభిప్రాయాలూ తీసుకోవాలి అంటున్నారు. వాస్తవమే. మీరు చెప్పింది హండ్రెడ్ పర్సెంట్ కరెక్టే. అయితే, ఉద్యోగస్తులుగా, ఉద్యోగస్తుల నాయకులుగా మేం ఏమి కోరతాం? ఇంతకు ముందే పిఆర్‌సి ఇస్తే మాకు లాభం వస్తుందనే ఆలోచన మాకు వుంటుంది. అది సహజమే. కాబట్టి ఐఆర్ 40 శాతం

ఉద్యోగస్తులు అడుగుతున్నారు. మీరు నవ్వకండి 40 పర్సెంట్ అంటే 40 పర్సెంట్ అని కాదు. మేం అడగడం మా హక్కు. మీరు చర్చించండి . ఎంత ఇస్తారో, ఏ విధంగా సాధ్యం అవుతుందో, ఎంత ఇస్తారో మీరు ఆలోచన చేస్తారు కదా. ఇప్పుడు జె.ఎ.సి మళ్లీ ఉద్యమం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నది. రాజ శేఖర రెడ్డి గారు నిజంగానే ఉద్యోగులు, ఉపాధ్యాయులను తన కుటుంబ సభ్యులుగానే చూస్తున్నారు. భూములు, హౌసింగ్ టి.ఎన్.జీవోలకు, ఆంధ్ర ఎన్‌జీవోలకు కాస్ట్‌లీ భూములు వేలాది కోట్లు విలువ చేసే భూములు ఇచ్చారు. మేం కాదనడం లేదు. ఇది కూడా తొందరగా ఐఆర్ ఇస్తే అంతా హ్యాపీగా వుంటారు. ప్రభుత్వం కూడా మంచిగా వుంటుందని ఆలోచించవలసిందిగా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఇందాకే చెప్పాను. నేను ఇందాక చెప్పినటువంటి సమాధానమే మరల చెప్పవలసి వస్తున్నది. పిఆర్‌సి అప్పాయింట్ మెంటే 6 నెలల ముందేచేశాం. పిఆర్‌సి అపాయింట్ మెంట్ చేసిన తర్వాత కొంత కాలం చూసిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితులు కూడా చూడాలి. ఇది వారికి తెలియంది కాదు. ఇక్కడ వున్నటువంటి విజ్ఞులైన సభ్యులందరికీ తెలుసు. ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో పెట్టినటువంటి ప్రతిపాదనలు కాకుండా, ఆమోదించబడినటువంటి బడ్జెటుకు అదనంగా చాలా కార్యక్రమాలు చాలా పెద్ద ఎత్తున ఖర్చయ్యేవి చేపట్టడం జరిగింది. నేను ఏమంటున్నానంటే , నేను నో అనడం లేదు. ఎగ్జామిన్ చేస్తున్నాం . మీరు ఆందోళన చేస్తాం, సిద్ధం అవుతుంది అంటున్నారు. దయచేసి ఇది సబబైనటువంటి మాట కాదు. దీనికి ఆందోళన చేయవలసిన అవసరం లేదు. మిమ్మల్ని ఆందోళన చేయడానికి సిద్ధంగా చూస్తూ కూర్చోలేదు. అలా ఆలోచించి , ఇంటీరియం రిలీఫ్ గురించి నేను ఇందాకే చెప్పాను. ఫస్ట్ పిఆర్‌సిలో ఇంటీరియం రిలీఫ్ నెలకు 25 రూపాయలు ఇచ్చారు. రెండవ పిఆర్‌సిలో నెలకు 35-75 రూపాయలు ఇవ్వడం జరిగింది. తర్వాత థర్డ్ పిఆర్‌సిలో రూ. 100 ఇవ్వడం జరిగింది. ఫోర్త్ పిఆర్‌సిలో 11 శాతం, ఫిఫ్త్ పిఆర్‌సిలో వారికి కూడా తెలుసు 8.5 శాతం ఇవ్వడం జరిగింది. ఫైనల్‌గా ఇచ్చింది 16.5 శాతం . ఏదీ పిఆర్‌సి రిపోర్టులో 10 శాతం అని వస్తే , వీరు గవర్నమెంటుతో కూర్చుని మాట్లాడిన తర్వాత ప్రభుత్వం కూడా ఉదారమైనటువంటి దృక్పథంతో వ్యవహరించి వారి డిమాండును దృష్టిలో పెట్టుకుని 16.5 శాతం ఇవ్వడం జరిగింది. కనుక ఇంటీరియం రిలీఫ్ మోహన్ రెడ్డి గారు ఇప్పుడు 40 శాతం అడిగారు. అడగడంలో ఉదారత్వం వుండాలని నేను కోరుకోను. ఎంతైనా అడగవచ్చు. తప్పు లేదు. కాని పరిస్థితులను చూసి ఇవ్వవలసి వుంటుంది. నేను మనవి చేసేది ఒకటే. రాష్ట్రంలో మీ డిమాండును కాని , సంక్షేమాన్ని గాని విస్మరించే ప్రభుత్వం కాదు. కాని అన్ని కోణాలలో చూడాలి , ప్రజలందరినీ చూడాలి. దయచేసి మీరు కూడా ఇన్ని కార్యక్రమాలలో మనకు ప్రభుత్వం సదుపాయం కల్పిస్తూ వుంది. మన పట్ల ఈ పభుత్వం కక్షతో వుందా? కోపంతో వుందా? లేదు. కనుక మీరు కూడా సానుభూతితో ఆలోచించాలి. మీరు ఎన్నికలు వస్తున్నాయి. ఇప్పుడైతే బాగుంటుంది అంటున్నారు. సార్, నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఎన్నికలలో ఇదొక్కటే అంశం కాదు. మీరు ఆలోచించవలసిన మేధావులుగా అనేక అంశాలో, ఏ పార్టీ పాలక పక్షంగా వస్తే రాష్ట్రానికి సుభిక్షంగా వుంటుంది. సకాలంలో వర్షాలు పడతాయి, రాష్ట్రం బాగుపడుతుంది. పంటలు పండుతాయి, ఈ అంశాలన్నీ కూడా ఆలోచించుకోవాలి. అందుచేత అన్నీ ఆలోచించండి. దయచేసి, మీరు మేం వేరు కాదు. కలిసి ఆలోచిద్దాం. ఆలోచనలో వుందనే మాట మాత్రం మరల రిపీట్ చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, రోశయ్య గారు ఉద్యోగస్తులందరూ మా కుటుంబ సభ్యులు అన్నారు. ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు అవునో కాదో మాకు అర్థం కాలేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దయచేసి నేను నా మాటను కరెక్టు చేసుకుంటాను. ఆ అవకాశం కూడా ఇవ్వకపోతే ఎలా? ఉద్యోగులు అంటే, ప్రభుత్వోద్యోగులతోబాటుగా , ఉపాధ్యాయ వర్గాలు కూడా వున్నాయనే తప్ప, మీరు లేరు, మీరు వేరు అని అనుకోవడం లేదు. కాకపోతే మేం యూజ్ చేసింది ప్రభుత్వ ఉద్యోగులు అంటే మమ్మల్ని కూడా మీరు కలపలేదని అనుకుంటున్నారు. కలిపి ఒకటికి రెండు సార్లు స్ట్రెస్ చేసి చెబుతున్నాను. ప్రభుత్వోదోగులలో మీరు కూడా వున్నారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని నేను రిక్వెస్టు చేసేదేమంటే, ఆయన స్టాటిస్టిక్స్ అన్నీ చెప్పారు. పెద్దలు ఆర్థిక శాఖ . గతంలో 1978, 1982 రీ గ్రూపింగ్ ఆ తర్వాత 1986 పే స్కేల్సు, ఆ తర్వాత 1992 పే స్కేల్సు, ఆ తర్వాత 2003 వచ్చినటువంటి వాటిని గురించిన నేపథ్యం చెప్పారు. కాని కమిటీ వేయడం వేరు. కమిటీ డేట్ వారు చెప్పారు. వారు చెప్పిన దాని ప్రకారం అమలయ్యేటువంటి డేట్‌కు మానిటరీ బెనిఫిట్ డేట్‌కు తేడాలున్నాయి. కాని ఇప్పుడు ప్రెజెంట్ గవర్నమెంట్ సరైన టైంలోనే , అంటే వెయ్యవలసిన డేట్‌లోనే ప్రభుత్వం కమిటీని వేసింది. కాబట్టి తేది. 1-7-2008 కే వేయాలి. 30-6-2008 కి అయిపోతుంది. 7 రోజులకే వేసినందుకు మేం వారికి కృతజ్ఞతలు చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య : 24 ఫిబ్రవరి 2009 కి 5 సంవత్సరాలు పూర్తి అవుతుంది. రిపోర్టు వచ్చాక 5 సంవత్సరాలకు వేయాలి వారు చెప్పిన దాని ప్రకారం .

శ్రీ బి. రాధా కృష్ణయ్య : అధ్యక్షా, ఫైనాన్సు మినిష్టరు గారు ముందుగానే కమిటీ వేశారు. చాలా సంతోషం . అలాగే, మిత్రులు చెప్పారు. పే కమిషన్ వేసినపుడు ప్రతి సారీ ప్రభుత్వోద్యోగులకూ, టీచర్సుకు మాత్రమే అది వర్తిస్తుంది. కాని ప్రభుత్వ పార్ట్‌నర్‌షిప్‌తో నడుస్తున్నటువంటి కార్పొరేషన్స్ కానివ్వండి, లోకల్ బాడీస్ కానివ్వండి , ప్రభుత్వ యాజమాన్యం వున్నటువంటి ఇతర సంస్థలకు వర్తించకుండా చేయడం , తర్వాత ప్రతిసారీ వాళ్లు ఆందోళన చేయడం, ఎవరు బలమైన ఆందోళన చేయగలిగితే వారికి మాత్రమే ఎక్స్‌టెండ్ చేయడం, కొరవారికి వదలి వేయడం ప్రతిసారీ ఆనవాయితీగా జరుగుతున్నది. అలాంటిది కాకుండా స్పెషల్‌గా ఈ ప్రభుత్వం ఉద్యోగులపట్ల సానుభూతి వున్నటువంటిది కాబట్టి ఈ ప్రభుత్వం వేసినటువంటి ఈ పే కమిషన్‌లో, గవర్నమెంట్ పార్ట్‌నర్‌షిప్‌తో నడుస్తున్న కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్, కార్పొరేషన్స్, లోకల్‌బాడీస్‌గాని చేర్చే అవకాశం వుందా లేదా? దానిని పరిశీలిస్తారా అని నేను మంత్రి గారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: రాధయ్య గారూ టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్సు టేబుల్ మీద వుంది దయచేసి చదవండి. 'To evolve the principles which may govern the structure of emoluments and those conditions of service of various categories of employees of the State Government, LocalBodies and Aided Institutions, Non-teaching staff of the Universities including Acharya N.G. Ranga Agricultural University, Jawaharlal Nehru Technological University, National Institute of Technology (former Regional Engineering College), Warangal, Work charged employees and full time contingent

employees, which have a financial bearing taking into consideration of the total packet of benefits available to them and suggest changes therein which may be desirable and feasible.

**311వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు.**

1. మెదక్ పురపాలక ప్రాంతంలో I.L.S. పథకం క్రింద లబ్ధిదారులకు డబ్బు చెల్లించుట గురించి.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, 1998-99 సంవత్సరంలో 3 వేల 525 ఐఎల్‌సిఎస్ యూనిట్స్ నిర్మాణం కోసం మెదక్ మునిసిపాలిటీలో ఐఎల్‌సిఎస్ పథకాన్ని మంజూరు చేయడం అయింది. 2 వేల 864 ఐఎల్‌సిఎస్ యూనిట్సును లబ్ధిదారులు నిర్మించారు. ఈ అన్ని యూనిట్లకు చెల్లింపులు చేయడం అయింది. రికార్డుల ప్రకారం, ఎటువంటి చెల్లింపులు బకాయిలు పెండింగ్‌లో లేవు. మునపటి సమావేశంలో శాసన పరిషత్తులో కొంతమంది ఎల్‌సిఎస్ లబ్ధిదారులకు చెల్లింపులు చేయలేదన్న విషయం ప్రస్తావించారు. 3 నెలల లోపల చెల్లింపులు చేయడమవుతుందని పరిషత్తుకు తెలియజేయడమయింది.

అయితే, రికార్డుల ప్రకారం, లబ్ధిదారులకు ఇదివరకే చెల్లింపులు చేయలేదు. తదనంతరం బకాయిలను చెల్లించవలసిందిగా అభ్యర్థిస్తూ 464 మంది లబ్ధిదారుల పేర్లతో ఒక విజ్ఞాపన అందినది. హైదరాబాదులోని మునిసిపల్ పరిపాలన ప్రాంతీయ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమీషనర్ పర్యవేక్షణలో వెరిఫికేషన్ అధికారులను నియమించడం ద్వారా 464 ఐఎల్‌సిఎస్ యూనిట్లన్నింటినీ ఇంటింటికీ తిరిగి తనిఖీ చేయడం అయింది. ఫీల్డ్ వెరిఫికేషన్, రికార్డులతో క్రాస్ చెకింగ్ చేసిన తర్వాత, మెదక్ పట్టణంలోని ఐఎల్‌సిఎస్ లబ్ధిదారులందరికీ మొత్తాన్ని చెల్లించినట్లు తెలియవచ్చింది.

ఉ. 11.30

శ్రీ బి.రాధా క్రిష్ణయ్య: అధ్యక్షా, వెరిఫికేషన్ జరిగిన తరువాత మిగతావారందరికీ పేమెంట్ చేయడం జరిగింది అని మంత్రిగారు అంటున్నారు. గతములో ఇదే శాసన మండలిలో మూడు నెలలోపల పేమెంట్ చేస్తామని అస్యూరెన్స్ ఇచ్చిన తరువాత, వెరిఫికేషన్ జరిగి పేమెంట్ చేసినారా? లేక అంతకు ముందే పేమెంట్ చేసినారా? అనే విషయం చెప్పవలసినదిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, వెరిఫికేషన్‌కి ముందే ఈ పేమెంట్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఇచ్చిన లిస్ట్ ప్రకారం మేము విచారించి, మూడు మాసాలలో చెల్లిస్తామని చెప్పాము. ఆ తరవాత మేము కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసి, కమిటీ ద్వారా వెరిఫికేషన్ చేస్తే, ఏవిధమైన చెల్లింపులు చేయవలసిన అవసరం లేదని తేలింది. నాకు కౌన్సిల్లో ప్రశ్న వేసినప్పుడు మేము ఒక సమంజసమైన హామీ ఇవ్వాలి కాబట్టి, సభ్యులు ఇవ్వలేదన్నారు గనుక, ఇవ్వకపోయినట్లయితే వెరిఫై చేసి, దాని మీద ఎంక్వైరీ జరిగిన తరువాత, ఒక వేళ చెల్లింపులు జరగనట్లయితే, మూడు మాసాలలో ఈ చెల్లింపులు చేస్తాం అన్నాం. కాని, మేము వెరిఫై చేస్తే, ఎవరికి కూడా చెల్లింపులు చేయవలసిన అవసరం లేదు.

మరొకటి ఏమి చేశారంటే, ఆ 464 మందితో, మాకు చెల్లింపులు జరగలేదని ఒక వినతి పత్రం ఇచ్చారు. ఆ వినతిపత్రం పై మేము కమిటీ వేసి, డోర్ టు డోర్ వెరిఫై చేస్తే, మాకందరికీ చెల్లింపులు జరిగాయని లబ్దిదారులు స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది. అదుచేత చెల్లింపులు జరిగాయని నిర్ధారించడం జరిగింది. కాని, ప్రశ్న వేసిన పెద్దలు దాని పుర్తి వివరాలు తెలుసుకోకుండా, ఈవిధంగా చెల్లింపులు జరగలేదని అడిగారు. దానిని పూర్తిగా ఎంక్వయిరీ చేసిన తరువాత చెల్లింపులు జరిగినవని తెలిసింది.

శ్రీ బి.రాధా క్రిష్ణయ్య: అధ్యక్షా, ఇంకా కొంత మందికి చెల్లించలేదు అనేది మా అభిప్రాయం. పూర్తిగా చెల్లించామని మంత్రిగారు అంటున్నారు. దీని మీద వాదోపవాదాలకు మేము రాదలచుకోలేదు. కాని, హన్రెడ్ పర్సెంట్ చెల్లించామని అంటున్నారు. కాని, ప్రాక్టికల్గా అక్కడ లెట్రిన్స్ కట్టినట్లయితే, అవి ఈరోజున అక్కడ ఉండేవి. అవి పారిపోయేవి కాదు, కనిపించకుండా పోయేవి కాదు. కాబట్టి, ఏదైనా మాతోగాని, ఇతర సభ్యులతో గాని, ఒక సభ్యుడు తోడుగా ఉండేటట్లు నియమించి, మీ అధికారులను అక్కడికి పంపించి, వెరిఫై చేపించడానికి సిద్ధపడతారా?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన విషయాన్ని కూడా మేము పరిశీలన చేస్తాం. కాని మేము వెరిఫై చేశాం. 464 మందికి రాలేదని స్పెసిఫిక్గా ఒక లిస్ట్ ఇచ్చారు. ఆ లిస్ట్ వెరిఫై చేపించాం, లబ్దిదారులందరూ మాకు డబ్బులొచ్చాయని చెప్పారు. గౌరవ సభ్యులు ఏదైనా లిస్ట్ ఇచ్చినట్లయితే, మీరు కోరినటువంటి వారిని కూడా మేము దగ్గర పెట్టుకొని, వెరిఫై చేయడానికి మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు.

## 2. విశాఖపట్నం జిల్లా కశింకోట R.E.C.S. లో అవకతవకల గురించి.
## (అనుబంధము)

SRI DADI VEERABADRA RAO: Mr. Chairman, Sir, as we have already received copies of the statement of the Hon'ble Minister, first we will seek clarifications and then let the Minister give his reply.

అధ్యక్షా, ఆర్.ఇ.సి.ఎస్. చాలా ముఖ్యమైన సంస్థ కాశింకోటలో, అందులో చాలా కాలంగా కాంపెటెంట్ ఎం.డిలను, కాంపెటెంట్ పి.ఇలను అపాయింట్ చేయకపోవడం, తరువాత అండర్ క్వాలిఫికేషన్స్ ఉన్న వారిని, ర్యాటిఫైచేయడం అనే చర్యలు జరుగుతున్నాయి. దాని వల్ల అడ్మినిస్ట్రేషన్ కొల్యాప్స్ అయిపోయి, అది సక్రమంగా జరిగే పరిస్థితి లేదు. సర్వీసు యాక్టివిటీస్ కూడా కుంటుపడిపోయాయి. కాబట్టి, అక్కడ ప్రస్తుతం కొనసాగుతున్న వారు కూడా ఇన్-చార్జిగా, ఎఫ్.ఏ.సి మీద అన్-క్వాలిఫైడ్ పర్సన్ ఉండడం జరిగింది. వారికి టెక్నికల్ నాలెడ్జ్ ఏమాత్రం లేనటువంటి పరిస్థితి ఉంది. వాస్తవానికి ఒక డి.ఇ కెపాసిటీ ఉన్న వారు గాని, Joint Registrar Co.operative గాని, ఎం.డిగా అధికారికంగా డెప్యుటేషన్ మీద వేసినట్లయితే, ఆ సంస్థ బాగుంటుంది. కనీసం ఫుల్ ఛార్జ్ ఉండే ఒక ఎం.డిని నియమించే వరకు, డెపుటేషన్ మీద ఒక డి.ఇని గాని, ఒక Joint Registrar ని గాని మీరు అపాయింట్ చేస్తారా?

రెండవది , ఇక్కడ మొన్న జరిగిన దాంట్లో, రూ.10 కోట్ల లతో REGGY అనే గ్రాంట్‌కు టెండర్స్ పిలవడం జరిగింది. తొమ్మిది మంది టెండర్ షెడ్యూల్స్ తీసుకున్నారు. షెడ్యూల్స్ తీసుకున్న తరువాత క్వాలిఫికేషన్స్ మార్చారండి. షెడ్యూల్స్ తీసుకున్న తరువాత క్వాలిఫికేషన్స్ మార్చకూడదు. ఆ రకంగా క్వాలిఫికేషన్స్ మార్చి, కాంపిటీషన్‌ని తగ్గించడం జరిగింది. ప్రాపర్ అడ్వర్‌టైజ్‌మెంట్ కూడా లేకుండా చేయడం జరిగింది. అది సరైన విధానం కాదు. టెక్నికల్‌గా కూడా అందులో ల్యాప్సెస్ ఉన్నాయి. కాబట్టి, తిరిగి వాటన్నింటినీ కూడా మీరు ఢిల్లీ పంపించినట్లుగా రిప్లై ఇవ్వడం జరిగింది. అది మధ్యలో ఉన్న పరిస్థితులలో, క్వాలిఫికేషన్స్ మార్చి, కాంపిటేషన్ లేకుండా చేశారు కాబట్టి, టెండర్స్‌ని రద్దు చేసి, మళ్లీ టెండర్స్‌ని పిలిచి, దానికి ఎక్కువ స్థాయిలో పబ్లిసిటీ ఇచ్చి, మంచి కాంపిటేటివ్ రేట్స్‌ని మీరు attract చేస్తారా?

మూడవది, అక్కడ ఉన్న ఎంప్లాయిస్ ఎవరైతే ఉన్నారో, సుమారు 80 మందిని అపాయింట్ చేసారు. తరువాత 50 మందిని ప్రమోట్ చేయడం అనేది జరిగింది. అపాయింట్ చేసిన ఒక సంవత్సరం కూడా పూర్తి కాకుండానే, ఒక Collusive Writ Petition ను హైదరాబాద్‌లో మేనేజ్‌మెంట్, ఎంప్లాయిస్ వేసారు. ఇందులో చాలా అవినీతి చోటుచేసుకుంది. కనీసం Cash Roster Maintain చేయలేదు, అడ్వర్‌టైజ్‌మెంట్ పిలవలేదు. పబ్లిక్‌ను పిలవలేదు. అవకాశం ఉన్న క్వాలిఫైడ్ పీపులందరూ కూడా అప్లై చేసుకోవడానికి అవకాశం లేకుండా, తమ ఇష్టంవచ్చినట్లు, వారు అపాయింట్ చేసేసి, ఒక Collusive Writ వేయించి, అందులో మేనేజ్‌మెంట్ కూడా లాలూచి పడిపోయి, ఒక Interim Order ఇస్తే, ఆ Interim Order కి సరైన కౌంటర్ వేయకుండా, దానిని ఆధారం చేసుకొని, మొత్తం అంతా కూడా ర్యాటిఫికేషన్ చేసేశారు.

ఇవ్వాళ, లెక్చరర్స్‌ని పర్మినెంట్ చేయమంటే పర్మినెంట్ చేయరు. అనేక సంస్థలలో, కనీసం 15 సంవత్సరాల సర్వీసు ఉన్న వారిని కూడా రెగ్యులరైజ్ చేయమంటే, చేయరు. ఇవ్వాళ్ల, ఒక్క సంవత్సరం క్రితం అడ్డ దారిలో, అవినీతితో వచ్చిన వారిని రెగ్యులరైజ్ చేయడమనేది జరిగింది. Irregular గా ప్రమోషన్స్ ఇవ్వడం అనేది జరిగింది. వీటన్నింటి మీద విచారణ జరిపిస్తారా? తరువాత un-authorized expenditure చాలా ఇంకర్ అవుతుంది. చాలా amount un-authorized గా సొసైటీ బై-లాస్‌లో గాని కో-ఆపరేటీవ్ సొసైటీ యాక్ట్స్‌లో గాని, ప్రొవిజన్ లేనటువంటి వాటి ఎక్స్‌పెండీచర్ ఎంతో ఉంది, ఆ డిటేయిల్స్ జోలికి నేను వెళ్లదలచుకోలే దు. Writ Petitions కూడా పెట్టడం జరిగింది. వీటన్నింటి మీద విచారణ జరిపించడానికి 51 ఎంక్వారీ వేస్తారా? మంచి ఉన్నతాధికారి చేత ఈ టోటల్ ఎక్స్‌పెండీచర్ మీద, Irregularities మీద ఒక ఎంక్వైరీ జరిపించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా?

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ (సహకార శాఖ మంత్రి) : అధ్యక్షా, M.D full additional charge గురించి, గౌరవ సభ్యులు అడగడం జరిగింది. శ్రీ ఎస్.ఎ.దావుద్ అలీ 30.09.2004 న పదవి విరమణ చేయడంతో, 01-10-2004 నాడు మేనేజింగ్ డైరెక్టర్ పోస్ట్ ఖాళీ ఏర్పడినది. ఆ నాటికి సంఘంలో ప్రాజెక్ట్ ఇంజనీయరుగా పనిచేయుచూ, అర్హత ఉన్న శ్రీ వి.రాఘవరావు మేనేజింగ్ డైరెక్టర్ పదవిలో పూర్తి అదనపు బాధ్యతలతో తేది.1-10-2004 నుండి 06-10-2006 వరకు పని చేసినారు. తదుపరి శ్రీ వి.రాఘవరావు పదోన్నతిపై రెగ్యులర్ మేనే జింగ్ డైరెక్టర్ గా 07.10.2006 నుండి

30.11.2006 వరకు అంటే వారు పదవీ విరమణ చేయువరకూ కొనసాగారు. తరువాత అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా పనిచేయుచున్న, శ్రీ పి.వి.సత్యనారాయణ గారిని మేనేజింగ్ డైరెక్టర్ పదవిలో పూర్తి అదనపు బాధ్యతలతో తేది.1-12-2006 న నియమించగా, ఈరోజు వరకూ కొనసాగుతున్నారు.

అయితే, మేనేజింగ్ డైరెక్టర్‌ని నియమించుకోవడానికి, సొసైటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. కాకపోతే, గౌరవ సభ్యులు చెప్పినట్లు, వీరు అర్హత కలిగిన వ్యక్తి కాదనే మాట వాస్తవం కాదు. ఎందుకంటే, ఈయనకు కూడా ఎక్స్‌పీరియన్స్ ఉన్నది, దాదాపు 10 సంవత్సరాల నుండి అదే సంస్థలో పనిచేస్తున్నాడు. అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా పనిచేశాడు కాబట్టి, ఈయనకు కూడా అర్హత ఉన్నది. కాబట్టి, ఆయనను నియమించుకున్నారు. ఏదేమైనప్పటికీ, సరైన వ్యక్తి దొరికినప్పుడు, వారిని మార్చడానికి ఆదేశాలివ్వడం జరుగుతుంది.

ఉ. 11.40

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ ః ఇక నియామకాలు జరిగిన సంగతి గురించి వారు ప్రస్తావన చేశారు . అధ్యక్షా, సహకార సంఘంలో కమీషనర్ మరియు రిజిస్ట్రార్ వారిని తమ లేఖ నెం . ECS-EDM/Estt./VW/JLM/2005-2006 తేది.11.11.2005 లో గ్రామీణ విద్యుత్ వర్కర్లను A.P.Transcoలో జూనియర్ లైన్‌మెన్‌లుగా కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించుటకు అనుమతి కోరి యున్నారు . రిజిస్ట్రార్ వారి లేఖ నెం . 38386/2006/ECS తేది. 21.11.2005 లో ఈ యొక్క ప్రతిపాదనకు అనుమతినిస్తూ ఈ క్రింది నిబంధనలపై అనుమతినిచ్చారు . సంఘం గ్రామీణ విద్యుత్ వర్కర్లను అర్హతను బట్టి సంఘం బైలాస్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ వారి మార్గదర్శక సూత్రాలను అనుసరించి కాంట్రాక్టు పద్ధతిని నియమించవచ్చును . కాని సిబ్బంది జీత భత్యాల మీద చేసే ఖర్చులు ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల చట్టం 1964 అధికరణ 116(c) లో చెప్పిన పరిమితికి లోబడి ఉన్నాయి . ఈ ప్రకారంగా అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సరఫరా సహకార సంఘం పరిశీలించిన కమిటీ తేది. 22.12.2006 న మరియు 28.02.2007 న జరిగిన బోర్డు సమావేశంలో పెరుగుతున్న విద్యుత్ సరఫరా కనెక్షన్ల వల్ల, పెరుగుతున్న పని భారంకు అనుగుణంగా వివిధ క్యాడర్లలో 78 పదవులకు కాంట్రాక్టు పద్ధతులలో నియమించడానికి నిర్ణయం తీసుకున్నారు . మేనేజింగు డైరెక్టర్ గారు చెప్పిన దానిని బట్టి వి.ఆర్.యస్ అమలు చేసిన 2003 నాటికి ఉన్న 70,564 సర్వీసు కనెక్షన్‌ల నుండి డిశంబర్ 2003 నాటికి 80,078 కి పెరిగినందున, రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తూ భర్తీ చేయడం జరిగింది . ఇకపోతే టెండర్సులలో అవకతవకలు జరిగాయి అన్న విషయం చెప్పారు . అయితే ఈ యొక్క టెండర్లు Government of India ఆదేశాల మేరకు జరిగింది .

The Government of India launched a scheme titled Rajeev Gandhi Grameena Vidyut Yojana (RGGVY) under which electrification of Below Poverty Line (BPL) households in Rural Areas has to be undertaken against payment of Rs. 125/- only per household. The Rural Electrification Corporation (REC), New Delhi is financing the said scheme. The Scheme is sanctioned in the state to all the 4 DISCOMs and the 4 working RESCOs including Anakapalli RESCO. A tripartite agreement is also entered among the REC, Government of Andhra Pradesh and the RESCO in the year 2006. the Project submitted by Anakapalli RESCO was sanctioned on 06.03.2008 with clear guidelines for execution.

As per the guidelines issued by REC, New Delhi, the Society issued notice calling for tenders for execution of the Scheme and out of the 9 bidders who purchased the Schedules of tenders only 4 participated on the bid opened on 18.08.2008 in the presence of all other bidders. Out of the 4 received bids, one bid was disqualified on account of lack of requisite experience and the other 3 eligible bids along with a comparative statement were forwarded to the Project Office, Rural Electrification Corporation, Hyderabad for onward submission to REC, New Delhi for taking a decision on finalization of the tender.

Thus, the tender for undertaking electrification of BPL Households is yet to be finalized by the REC, New Delhi and hence there is no role of the Society in finalization of the said tender.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఇందులో అపోజీషన్ లీడర్ ఒక స్పష్టమైన అలిగేషనో లేకపోతే తమకున్న సమాచారం మేరకు ఇక్కడ హౌజ్ దృష్టికి తీసుకువచ్చారు . కాసింకోట దీనికి సంబంధించినంత వరకు ఒక మేనేజింగ్ డైరెక్టర్‌ను అర్హత లేని వాళ్లను వేశారు . ఆయన కాలంలో ఏవో అవకతవకలు కూడా జరిగాయి . రెండవ అంశం షెడ్యూల్ పిలిచిన తర్వాత క్వాలిఫికేషన్స్, కండీషన్స్ మార్చారు . క్వాలిఫికేషన్ ఎప్పుడైతే మార్పు చేస్తారో తప్పనిసరిగా మళ్లీ రీ- టెండరు పిలవాలి . రీ-టెండరు పిలవకుండా మళ్లీ దాన్ని అక్కడకు పంపించడం అంటే కోర్టులోనేమో కుమ్మక్కైపోయి పేమెంట్సు జరిగే పరిస్థితి వచ్చింది. నష్టం జరుగుతుందని ఒక స్పష్టమైన అలిగేషన్ ఉంటే ఎంక్వైరీ చేయించండి, లేకపోతే సభా సంఘాన్ని వేయించండి . It will be proved beyond doubt. ఒక రెస్పాన్సిబుల్ అపోజీషన్ లీడర్ from that district says that there is something wrong. పై ఆఫీసర్‌ను పంపిస్తారేమో పంపించండి . మీరు చదివిన స్టేట్‌మెంటును పదే పదే చదవడం వల్ల ప్రయోజనం లేదు . గవర్నమెంటులో ల్యాప్సెస్ ఎవరికైనా ఉండవచ్చు, ల్యాప్సెస్ ఉంటే సరిచేయాలి . ఈ అంశంలో స్పష్టమైన అలిగేషన్ ఉంది కాబట్టి సభా సంఘాన్ని వేయిస్తే మంచిదన్న అభిప్రాయం మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను .

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇంతకు ముందు DC లేక DLC వస్తే పిటిషన్ ఎంక్వైరీ చేయించారు . ఏ ఆరోపణ, నిరూపణ రుజువు కాలేదు . అందుచేత మరో విచారణ ప్రస్తుతం అవసరం లేదని నేను భావిస్తున్నాను .

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, 51 ఎంక్వైరీ వేయడానికి మీకు రైట్ ఉంది . 51 ఎంక్వైరీ వేస్తారా? రెండవది మీరు చెప్పిన విషయాలు చాలా సత్యదూరమైనవిగా ఉన్నాయి . అందుచేత మేము ఇందుకు ఏకీభవించడం లేదు . అందుచేత మీరు సభా సంఘాన్ని వేస్తారా లేదంటే 51 ఎంక్వైరీ వేస్తారా? మీరు చెప్పిన విషయాలన్నీ కరెక్ట్‌గా ఉన్నాయనుకుంటే తప్పకుండా సభా సంఘాన్ని వేయండి . ఒక వీక్ పర్సన్‌ను అక్కడ మేనేజింగ్ డైరెక్టర్‌గా పెట్టి అతన్ని ఉపయోగించుకొని మొత్తం ఫండ్స్ అన్నీ మిస్ యూజ్ చేసేసి వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా గ్రాంట్స్ అన్నీ కూడా దుర్వినియోగం చేస్తే ఎట్లా? ఇవన్నీ కూడా పబ్లిక్ ఫండ్స్ . మెంబర్సే కంప్లైంట్ ఇచ్చారు . కంప్లైంట్ ఇచ్చిన దాని మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . కాబట్టి అనేక రకాలైన క్వాలిఫైడ్ పీపుల్ ఉన్నారు, కాని వారినెవరినీ అపాయింట్ చేయకుండా సంవత్సరంలోనే ఎనభై మందిని పక్కాగా డబ్బులు తీసుకొని అపాయింట్ చేశారు . అనేక మంది

క్వాలిఫైడ్ పర్సన్స్‌ను వదిలేశారు . ఆ విధంగా వదిలేసి ఈ రకంగా చేయడం సరైన విధానం కాదు . నాగేశ్వరరావు గారు చెప్పినట్లుగా సభా సంఘాన్ని వేస్తారా లేదంటే 51 ఎంక్వైరీ వేస్తారా? ఒక కాంపిటెంట్ అథారిటీని 51 ఎంక్వైరీకి వేయండి లేకపోతే డిప్యుటేషన్ మీద టెక్నికల్‌గా క్వాలిఫైడ్ అయిన వారిని గాని జాయింట్ రిజిస్ట్రార్ కో-ఆపరేటివ్‌ను గాని లేదంటే B.Tech చదివినటువంటి ఒక డి.ఇ ని గాని మీరు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తారా? కనీసం టెక్నికల్‌గా అది బాగుపడుతుందండి .

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, మేనేజింగ్ డైరెక్టర్‌ను నియమించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు కాకపోతే పూర్తి అధికారాలు సొసైటీకి ఉన్నాయి . అందువల్ల సొసైటీకి ఒక సూచన లేక ఒక డైరెక్షన్ ఇస్తాం, అందులో ఏం ఇబ్బంది లేదు . కాకపోతే 51 ఎంక్వైరీ అనే దానికి ఆస్కారం లేదు . Sec.51 ఎంక్వైరీలో APCS Act రుజువైతేనే 51 ఎంక్వైరీ వేస్తారు లేకుంటే వేయడానికి ఆస్కారం లేదు. కాబట్టి ప్రస్తుతం ఉన్న మేనేజింగ్ డైరెక్టర్ మీద అటువంటి ఆరోపణలు ఏం రుజువు కాలేదు అందువల్ల ఎంక్వైరీ వేయడానికి వీలు లేదు .

శ్రీ దాడి వీరభద్రరావు: పబ్లిక్ ఇచ్చినటువంటి ఆరోపణల మీద ఎంక్వైరీ జరుగలేదు . ఎంక్వైరీ చేయాలంటే కంప్లైంట్ ఇచ్చినటువంటి వారిని పిలిచి వారి సమక్షంలోనే ఎంక్వైరీ జరగాలి . అంతే కాని కంప్లైంట్ ఇచ్చిన వాళ్లు లేకుండా వారికి వారే ఎంక్వైరీ చేయడం అనేది it cannot be treated as enquiry.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, తప్పకుండా విచారణ జరిపిస్తాం . టెండర్లలో కూడా అవకతవకలు జరుగలేదు, అవకతవకలు చేయడానికి ఆస్కారం కూడా లేదు . వారికి ఏం అర్హత కూడా లేదు . టెండర్లు ఇప్పటి వరకు ఫైనలైజే కాలేదు. ఇదంతా మెయింటెనెన్స్ మొత్తం REC Delhi చేస్తున్నది .

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఒకసారి షెడ్యూల్ ఇచ్చిన తర్వాత అర్హతలను మార్చకూడదు కాని అర్హతలను మార్చారు . అర్హతలు మార్చినందువల్ల కాంపిటీషన్ ఎక్కువైంది . అర్హతలు మార్చినప్పుడు మళ్లీ రీ షెడ్యూల్ పిలవాలి . మీరు రూల్స్ ఏం పాటించకుండా మధ్యలో అర్హతలను మార్చేసి ఎవరికైతే మీరు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఇవ్వదల్చుకున్నారో వారికి తగ్గట్లుగా అర్హతలు పెట్టి ఇవే అర్హతలు ఉన్న వారినే తీసుకుంటాం అనే పద్ధతిలో పెట్టారు .

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: సొసైటీలో అవకతవకలు జరుగుతున్నాయి అనే మాట మీరు చెబుతున్నారు కాని ప్రస్తుత performance చూసినట్లైతే 1997 లో రూ.పది లక్షల ప్రాఫిట్‌తో పని చేస్తున్న సొసైటీ ఈ రోజు రూ. నాలుగు కోట్ల ప్రాఫిట్‌తో పని చేస్తున్నది . అధ్యక్షా, మళ్లీ DCOతో తిరిగి విచారణ జరిపించి అవసరమనుకుంటే చర్యలు తీసుకుంటాం .

MR.CHAIRMAN: All papers are deemed to be laid on the Table of the House.

**సభా సమక్షంలో ఉంచిన పత్రము**

A Copy of the Annual Report and Accounts of Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 2003, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956 along with reasons for delay.

MR.CHAIRMAN: Now the House is adjourned for tea break for 15 minutes.

(Then the House was adjourned for tea break for fifteen minutes at 11-58 a.m.).

మ. 12.10

**(తేనేటి విరామానంతరం మ. 12.17 ని.లకు సభ తిరిగి సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)**

**సభా కార్యక్రమము**

**ప్రత్యేక ప్రస్తావన గురించి**

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, స్పెషల్ మెన్షన్ క్రింద మాట్లాడడానికి అవకాశమివ్వమని కోరాం. మాట్లాడేందుకు అవకాశం కల్పించవల్సిందిగా మిమ్ములను కోరుతున్నాం.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ఇవాళ డిస్కషన్ పూర్తి అయ్యేటట్లు చూడండి. ఇంకా మిగితా సబ్జెక్ట్సు వున్నాయి. వాటిని మీరు కూడ బి.ఎ.సి.లో అంగీకరించారు. వాటన్నింటిపై చర్చించి ముఖ్యంగా రైతుల సమస్యలైన ఎరువుల కొరతపై చర్చించాలి. My appeal to this House is that today it must be completed.

(శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి గారు సభలో లేచి మాట్లాడబోగా)

MR. CHAIRMAN: Mr. Sudhakar Reddy garu. చాలా మంది మాట్లాడడానికి సమయం సరిపోదు. ఎవరూ కూడా రెండు నిమిషాలే మాట్లాడరు. రెండో రోజు కూడా విద్యపై చర్చ పూర్తి చేయలేకపోయాం. ఇంకా ఇతర విషయాలపై చర్చించాలి. We have to adjust others. You know well, that other subjects will come for discussion. మంత్రి గారితో చర్చించి ఆ విషయమై మాట్లాడుతాను. Now, if the Minister agrees to give his statement, you can ask for clarification. దానిపై మీ అభిప్రాయమేమిటో చెప్పండి? ఎందుకంటే You have to respect the sentiments of other leaders also. దయచేసి కూర్చోండి. అదిగో మంత్రి గారు కూడా ఇప్పుడే వస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: సార్, కనీసం ఐదు నిమిషాలైనా మాట్లాడకుంటే ఎట్లా సార్.

మిస్టర్ ఛైర్మన్: సుధాకర్ రెడ్డి గారు, మీరు మాట్లాడకుండా ఎప్పుడు వున్నారో చెప్పండి? You are taking part in every discussion on every day. Your role is very important and effective.

(శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు గారు సభలో లేచి మాట్లాడబోగా)

మిస్టర్ ఛైర్మన్: శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు గారు కూర్చొండి. అందరు సభ్యులు ఏమంటున్నారో కూడా మీరు కొంచెం అర్థం చేసుకోవాలి. ఒకే సబ్జెక్టుపై మూడు రోజులు చర్చా అని అందరూ అనుకుంటున్నారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి: సార్, మేము కూర్చుంటున్నాం. మీ ఇష్ట ప్రకారం నిర్ణయం తీసుకొండి.

మిస్టర్ ఛైర్మన్: సీతారాములు గారు స్పెషల్ మెన్షన్ క్రింద మాట్లాడండి.

మ.12.20

**ప్రత్యేక ప్రస్థావనలు**

**1. క్షౌర వృత్తిదారుల సమస్యల గురించి.**

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, క్షౌర వృత్తిదారులు నాలుగు రోజుల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నందున వారు తీవ్ర అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి వున్నది. వారి డిమాండ్లు సభ దృష్టికి తీసుకురావడానికి తమరికి ఆ డిమాండ్స్ నోటీసు కూడా ఇస్తాను. వారిచ్చిన డిమాండ్స్‌లో ముఖ్యమైనవి చెబుతాను. ప్రధానంగా ఫెడరేషన్‌కు వంద కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. కాని ఫెడరేషన్‌కు కేవలం 50 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారు. వారంటున్నదేమంటే భక్తులు తిరుపతిలో క్షవరం చేయించుకున్న వెంట్రుకల అమ్మకం ద్వారా రు. 150 కోట్ల ఆదాయం వస్తుంది. కాని వాళ్ల ఫెడరేషన్‌కు రు. 50 లక్షలు మాత్రమే ఇస్తున్నారు కాబట్టి కనీసం వంద కోట్ల రూపాయలైనా కేటాయించాలనేది వారి ప్రధాన డిమాండు. అదేవిధంగా ప్రతి క్షౌర వృత్తిదారునికి షాపు పెట్టుకోవడానికి లక్ష రూపాయలు పావలా వడ్డీకే ప్రభుత్వం రుణంగా ఇవ్వాలని కోరుతున్నారు. అదేవిధంగా కాస్మటిక్స్ పన్నును రద్దు చేసి 50 శాతం సబ్సిడీతో సరఫరా చేయాలని, వాళ్లు క్షౌరశాలలు ఏర్పాటు చేసుకోవడానికి అవససరమైన స్థలాలు మంజూరు చేయాలని, ఉచిత బీమా వర్తింప చేయాలని, వాళ్ల రుణాలు రద్దు చేస్తూ జీవో తక్షణమే జారీ చేయాలని, వాళ్ల క్షౌర వృత్తి, వ్యాపారంలోకి పెట్టుబడిదారుల ప్రవేశాన్ని నిషేధించాలని,వాళ్ల కు వృత్తి పన్ను రద్దు చేయాలని వాళ్ల న్యాయమైన కోరికలడిమాండ్ల సాధన కోసం నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

**2. ఎయిడెడ్ పాఠశాలోపాధ్యాయుల సమస్యల గురించి.**

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల గురించి ప్రస్తావిస్తున్నాను. ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు నిరాహార దీక్షలు, ధర్నాలు చేస్తూ వీధుల్లో వున్నారు. అసలు ఎయిడెడ్ విద్యా వ్యవస్థను ఏమి చేయాలనుకుంటున్నది ఈ ప్రభుత్వం? ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలను మూసివేస్తారా? ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుతున్న ఆ విద్యాసంస్థల్లో ఆరు వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటి భర్తీ విషయంలో కోర్టు మధ్యంతర

ఉత్తర్వు కూడా వచ్చింది. దాని కోసం దీర్ఘకాలికంగా ఆ సంఘాల వారు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారు. మేం ఎమ్మెల్సీలుగా మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కూడా కలిసి కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వు మేరకు యాక్ట్‌ను రద్దు చేస్తూ ఏలాంటి చర్యా చేపట్టడం లేదు. దయచేసి మంత్రి గారు దీనిపై సమాధానమివ్వాలని కోరుతున్నాను.

**లఘు చర్చ**

**పాఠశాల విద్య, ఉపకార వేతనాలు, ఇతర సంక్షేమ చర్యల గురించి.**

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు జీవో ఎమ్ఎస్ నెం. 18 జారీ చేయడం ద్వారా బీసీ విద్యార్థులకు ఎవరి మీదా ఆధారపడకుండా మంచి ఉన్నత విద్య చదువుకోవడానికి అవకాశాలు లభించాయి. అందుకు వారికి ఈ సభ ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఉన్నత విద్య చదివిన తరువాత వాళ్లు కాంపిటీటివ్ పరీక్షలలో ఉత్తీర్ణులవటానికి గాను ప్రతి జిల్లాలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం వంటి వెనుకబడిన జిల్లాలలో వాటి ఏర్పాటుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డ్స్ ద్వారా ప్రభుత్వం పేద వారిని ఆదుకుంటున్నది. అట్లాగే మిడిల్ క్లాస్ ఉద్యోగులకు కూడా హెల్త్ కార్డ్స్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలామంది విద్యార్థుల ఎడ్యుకేషన్ పరిస్థితిని ఒకసారి పరిశీలించినట్లయితే టెన్త్ క్లాస్ వచ్చేసరికి ప్రతి వంద మందిలో 67 మంది డ్రాపవుట్ అవుతున్నందున కేవలం 33 మందే టెన్త్ క్లాస్ పూర్తి చేస్తున్నారు. ఒక ప్రత్యేకమైన కమిటి ద్వారా దీనిపై అధ్యయనం జరిపించి వాటిపై నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అట్లాగే ఉపాధ్యాయ పోస్టులలో ప్రమోషన్లకు సంబంధించి కోర్టు కేసులు పెండింగ్‌లో వున్నాయి. అందువల్ల చాలా ఖాళీలున్నాయి. వాటి భర్తీ విషయంలో ఎటువంటి అడ్డంకులు లేవు . నిబంధనల మేరకు పోస్టుల భర్తీ విషయంలో 70 శాతం ప్రమోషన్స్, 30 శాతం డిఎస్సీల ద్వారా నింపాలి. సెక్షన్‌కు 60 మంది విద్యార్థుల చొప్పున 33,600 స్కూల్ అసిస్టెంటు పోస్టులు కావాలి. ఆ మేరకు 9080 స్కూల్ అసిస్టెంటు పోస్టులను నింపవలసి వుంది. డిఎస్సీ,2008 కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయుల కోసం తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా గత సంవత్సరంలో 75 వేల మంది విద్యావాలంటీర్లను నియమించారు. కాని ఈ సంవత్సరం రోస్టర్స్ ప్రకారం ఏ ప్రాంతంలోని వారిని ఆ ప్రాంతంలోనే నింపాలన్న నిబంధన పెట్టారు. ఏ స్కూలు ప్రాంతంలోని వారిని ఆ ప్రాంతంలోనే నింపాలన్న నిబంధన వల్ల ఆయా ప్రాంతాలలో అర్హులైన విద్యా వాలంటీర్ల కొరత వల్ల ఇబ్బంది ఏర్పడుతున్నది. గతంలో కమిటీ నిర్ణయించిన విధంగా మరియు ముఖ్యమంత్రి గారు డిఎస్సీ,1998 ద్వారా క్వాలిఫైడ్ అయిన అభ్యర్థులను విద్యా వాలంటీర్లుగా నియమించాలని ఆదేశాలు జారీ చేసిన ప్రకారం వారికి కూడా అవకాశం కల్పించాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఉన్నత పాఠశాలల్లో కూడా అక్టోబర్ 18 నుండి మిడ్‌డే మీల్స్ పథకం నిర్వహించబోతున్నట్లు, దాని నిర్వహణ కొరకు ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకున్నట్లు దానికి కొంత ఫండ్ కూడా కేటాయించినట్లు స్టేట్‌మెంట్ ద్వారా తెలిసింది. అయితే ఉన్నత పాఠశాలలలో మిడ్‌డే మీల్స్ ప్రోగ్రాం నిర్వహించడానికి వున్న త్రాగునీరు లాంటి మౌలిక వసతులు కల్పించడానికి తీసుకున్న చర్యల విషయంలో పరిస్థితులు అసంపూర్తిగానే వున్నాయి. ఇలాంటి పరిస్థితులలో మిడ్ డే మీల్స్ ప్రోగ్రామ్‌ను నిర్వహించాలంటే

ఉపాధ్యాయులు విద్యాబోధన కంటే మిడ్‌డే మీల్స్ ప్రోగ్రాం పైనే ఎక్కువ దృష్టిని కేంద్రీకరించాల్సిన పరిస్థితి వుంటుంది. ఎలిమెంటరీ స్కూళ్లలో ఈ కార్యక్రమం ప్రస్తుతం బాగానే నడుస్తున్నది కాని ఉన్నత పాఠశాలలో కూడా సక్రమంగా నడవడానికి గాను తగిన ప్రికాషన్స్ తీసుకొని లంచ్ అవర్లోనే ఆ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. అంతేకాకుండా టెక్ట్స్‌బుక్స్ సరఫరా విషయంలో కూడా పాత పుస్తకాలనే తిరిగి ప్రింట్ చేసి సరఫరా చేస్తున్నారు. అలా కాకుండా ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా సిలబస్‌లో కూడా మార్పులు, చేర్పులు చేయటానికి వీలుగా మేధావులతో వర్క్‌షాప్ నిర్వహించి వారి సలహాలు, సూచనలతో అవసరమైన మార్పులు చేస్తే బాగుంటుంది. అప్రెంటిస్‌టీచర్ల వ్యవస్థను రద్దు చేయమని, వారికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తామని వారు నిరాహర దీక్షలు చేసినప్పుడు మంత్రి గారు హామీ ఇవ్వటం జరిగింది. మంత్రి గారిచ్చిన హామీ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీపాటూరు సుధాకర రెడ్డిః అధ్యక్షా, మేం పంతుళ్లం కాబట్టి మాకు ఐదు నిమిషాల టైం కేటాయిస్తే కేటాయించిన టైంలోపల మేం పూర్తి చేస్తాము. కేటాయించిన టైం పూర్తి కాకముందే తమరు బెల్‌మోగిస్తే మాకు మొట్టికాయలు వేసినట్లుంటుంది. కాబట్టి మీరు ఆ విధంగా చేయకుండా వుంటే మాకిచ్చిన టైం లోపలే మేం ముగిస్తాము. రాష్ట్రంలోని విద్యారంగంలో ప్రాథమిక విద్యా వ్యవస్థ ఒకటి. సుమారు 97 వేల ప్రాథమిక పాఠశాలలు ప్రభుత్వం, మునిసిపల్ యాజమాన్యాలలో పని చేస్తున్నాయి. అదేవిధంగా నాలుగు లక్షల ఆరు వేల మంది టీచర్లు పని చేస్తున్నారు. ఇంతమంది టీచర్లు, విద్యార్థులతో నడవాల్సిన ప్రాథమిక విద్యా వ్యవస్థ సమర్థవంతంగా నడవక కుంటుపడుతున్న పరిస్థితి వున్నది. 1971 నుంచి ఇప్పటివరవరకు ఒకసారి గమనించినట్లయితే 1971లోప్రాథమిక పాఠశాలలు 88 శాతం వుంటే ప్రైవేట్ యాజమాన్యంలో కేవలం 11 శాతం వుండేది. కాని ఈ రోజు న 65 శాతం ప్రభుత్వ యాజమాన్యంలో, 35 శాతం ప్రైవేట్ యాజమాన్యంలో వునాయి. దీనిని గమనించినట్లయితే ప్రభుత్వం రాబోయే రోజుల్లో ప్రాథమిక విద్యనుప్రైవేటైజ్ చేస్తుందేమోనన్న అనుమానం కలుగుతున్నది. కాబట్టి ప్రభుత్వం ప్రైవేట్‌వారికి పెద్ద పీట వేసి ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి వున్నది.

మ. 12.30

ఈరోజు టీచర్ పోస్టులను చూస్తే చాలా పోస్టులు ఖాళీగా వున్నాయి. ఆ ఖాళీలను భర్తీ చేయ డానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ కూడా, ఆ ప్రకట నలకు అనుగుణంగా మాత్రం ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈరోజు రాష్ట్రంలో సుమారు 60 వేల టీచర్ పోస్టుల ఖాళీలున్నాయి. ఆవిధంగా పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ప్రభుత్వ పాఠశాలల మీద తల్లిదండ్రులకు ఎవ్వరికీ నమ్మకం కలగడం లేదు. అందుకే ప్రైవేటు పాఠశాలలను ఆశ్ర యిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా సమర్థవంతంగా నిర్వహింపబడాలంటే టీచర్ పోస్టులను భర్తీ చేయాలి.

అధ్యక్షా, ఎయిడెడ్ పాఠశాలల గురించి కూడా ప్రస్తావిస్తున్నాం . రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠ శాలల్లో నేడు సుమారు 18795 టీచర్ పోస్టులున్నాయి. 3533 ఎయిడెడ్ పాఠశాలల్లో 18795 టీచర్

పోస్టులుంటే, అందులో 8వేల మంది మాత్రమే పని చేస్తున్నారు, పది వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. జీఓయంయస్ నెం . 35 ప్రకారం – ఎలాగైతే ఖాళీ పోస్టులు వస్తాయో, వాటిని భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. కొంతమంది కోర్టుకెళితే, వారికి టీచర్స్‌గా ఎపాయింట్‌మెంట్లు ఇచ్చారు. 2006 కంటె ముందు వున్న మీ ప్రొసీజర్ ప్రకారం, జీఓయంస్ నెం . 1 ప్రకారం వీళ్లందరూ కూడా సెలెక్ట్ అయ్యారు. సెలెక్షన్ అయిన తర్వాత ఈ జీఓ రావడం మూలంగా ఆబ్జెక్షన్ పెడితే, తద్వారా వారిని ఎపాయింట్ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈరోజు నెల్లూరు జిల్లాలో 200 మంది టీచర్స్‌ను ఎపాయింట్ చేయడానికి అనుమతి ఇచ్చారు. మిగతా 200 మంది టీచర్స్‌ను ఎపాయింట్ చేయకుండా తాత్సారం చేస్తున్నారు. దీనివల్ల వారు ఇబ్బంది పడుతున్నారు. ఆల్‌రెడీ వాళ్ల జీఓ ప్రకారం సెలెక్ట్ అయ్యారు కాబట్టి తక్షణమే వారిని అబ్జార్బ్ చేయాలని హైకోర్టు జడ్జిమెంటు వచ్చినప్పటికీ, సుప్రీంకోర్టులో కేసు పెండింగులో వుందనే నెపంతో భర్తీ చేయడం లేదు. ఈ విధమైన చర్యల వల్ల, ఎయిడెడ్ పాఠశాలల్లో పిల్లలు చేరకపోవడం వల్ల అవి నిర్వీర్యమవుతున్న విషయాన్ని ఈ సందర్భంగా మనం గమనించాలి.

అదే విధంగా ఎన్‌రోల్‌మెంట్ చూస్తే, ప్రైమరీ స్కూల్స్ గాని, అప్పర్ ప్రై మరీ స్కూల్స్‌గానీ, హైస్కూల్స్‌గానీ, ఒక్కొక్క గవర్నమెంటు స్కూల్‌లో చూస్తే – 57487 గవర్నమెంటు ప్రైమరీ స్కూల్స్ వున్నాయి. అందులో 32.36 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. దానికి అనుగుణంగా 1,11,921 మంది టీచర్స్‌ను ఎపాయింట్ చేయాలి. ప్రైవేటు యాజమాన్యంలో 5983 ప్రైవేటు పాఠశాలలుంటే , వాటిల్లో 19.78 లక్షల మంది పిల్లలు చదువుకుంటున్నారు. దానికి అనుగుణంగా 44605 మంది టీచర్స్ పని చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో టీచర్స్ ఎపాయింట్ అవుతుంటే మన దగ్గర మాత్రం టీచర్లను ఎపాయింట్ చేసుకోక పోవడం వల్ల, ప్రైమరీ స్కూల్స్ నిర్వీర్యమైపోయి వాటిల్లో పిల్లలెవ్వరూ చేరడం లేదు. ఈరోజు మీరొకసారి గణాంకాలు వివరించండి. ప్రైమరీ స్కూల్స్ నిర్వీర్యమయి పోతున్నాయి కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం, చర్యలు తీసుకోండి. ఒకవైపు సర్వశిక్షా అభియాన్ పేరుతో నిధులు విడుదల చేస్తూ, దానికి అనుగుణంగా ట్రెయినింగ్ క్లాసులు ఏర్పాటు చేస్తామంటున్నారు. టీచర్స్ లేకుండా మరి ట్రెయినింగ్ ఏవిధంగా నిర్వహిస్తారో ఆలోచించమని కోరుతున్నాను. ఇటువంటి పరిస్థితి వుంది కాబట్టి ఇప్పటికైనా సర్వశిక్షా అభియాన్ నిధుల ద్వారా డైరెక్టరేట్లను సెపరేట్‌గా ఏర్పాటు చేస్తే మన ప్రాథమిక విద్యను పటిష్టంగా రూపకల్పన చేయడానికి అవకాశం వుంది.

అధ్యక్షా, రెండో విషయం కూడా స్పష్టం చేస్తున్నాం . మన దగ్గర equalization of education లేదు. ప్రైవేటు యాజమాన్యానికి ఒక పద్ధతి ఉంటుంది, ప్రభుత్వ యాజమాన్యానికి మరొక పద్ధతి ఉంటుంది. ప్రైవేటు యాజమాన్యంలోని విద్యావ్యవస్థ లో ప్రీ–ప్రైమరీ క్లాసెస్ వుంటాయి. మన ప్రభుత్వ రంగంలోని స్కూల్స్‌లో కేవలం ఒకటో తరగతి నుంచి మాత్రమే అడ్మిషన్స్ ఇస్తున్నాం . ప్రైవేటు స్కూల్స్‌లో విద్యార్థులు నర్సరీ, యల్‌కెజి, యుకెజి పూర్తి చేసిన తర్వాత ఒకటో తరగతికి వస్తారు. మూడు సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు అక్కడ అడ్మిషన్స్ ఇస్తారు. వాళ్లందరూ ప్రైవేటు స్కూల్స్‌లో చేరిన తర్వాత, మనం కేవలం ఒకటో తరగతి నుంచే అడ్మిషన్స్ ఇస్తామంటే ఎవరు చేరుతారో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇటువంటి వ్యవస్థ వుండడం వల్లే మన ప్రభుత్వ రంగంలోని పాఠశాలలన్నీ నిర్వీర్యమైపోయాయి. కాబట్టి విద్యా విధానం అన్నది స్పష్టంగా ఒకే విధంగా వుండాలి. ప్రైవేటు రంగంలో ఎలా వుందో పబ్లిక్ రంగంలో కూడా అలాగే ఉండాలి. అటువంటి విద్యావ్యవస్థ

రావాలి. అందరకీ సమాన అవకాశాలు ఉండాలి. బిసి, యస్సీ, యస్టీ లందరికీ సమానావకాశాలున్న పుడు మాత్రమే న్యాయం జరుగుతుంది.

అధ్యక్షా, సంక్షేమం గురించి నాలుగు మాటలు మాట్లాడవలసిన అవసరం వుంది. ఈరోజు రాష్ట్రంలో వున్న బిసి, యస్సీ, యస్టీ విద్యార్థులందరికీ saturation concept లో స్కాలర్‌షిప్స్ ఇస్తున్నా మని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. కానీ మా జిల్లాలో మాత్రం అది జరగడం లేదు. మొన్న శని వారం జిల్లాపరిషత్ హైస్కూల్ – దేవరాంజాల్, జిల్లా పరిషత్ హైస్కూల్–పూడూరు లను సందర్శించాను. ఆ పాఠశాలల్లో మాత్రం బిసి, యస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు రావడం లేదు. మన ప్రభుత్వ విధానం స్పష్టంగా వున్నప్పటికీ స్కాలర్‌షిప్పులు రాకపోవడం వల్ల పిల్లలు ఎన్నో ఇబ్బందులకు గురవుతు న్నారు. ఆయా సంక్షేమ శాఖా మాత్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. బిసి వెల్ఫేర్ మంత్రిగాని, యస్సీ వెల్ఫేర్ మంత్రిగానీ వారి వారి జిల్లా అధికారులను పురమాయించి వివరాలు సేకరించండి, ఏఏ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులున్నారు, ఎంతమంది విద్యార్థులు హాస్టల్స్‌లో చేరుతున్నారు, ఎంతమంది యస్సీ విద్యార్థులు పాఠశాలల్లో చదువుతున్నారు, ఎంతమంది విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇస్తున్నాం అనే వివరాలు స్పష్టంగా వుండాలి. ఆవిధమైన స్పష్టమైన వివరాలు ఈ సమావేశాలలో సమర్పించవలసిందిగా కోరుతున్నాం . అయ్యా, విద్యావ్యవస్థలో ఇంతమంది నిష్ణాతులం వున్నాం, మేమందరమూ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి మా సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం . మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాం . చాలా రిమోట్ ప్లేసెస్‌లో 8వ తరగతి, 9 వ తరగతి కావాలని, వారంతా స్వచ్ఛందంగా ఆ గ్రామాలలో తీర్మానం చేసి, జిల్లాపరిషత్‌లో అండర్ టేకింగ్ ఇచ్చి, అయ్యా, ఐదు సంవత్సరాల వరకు మాకు టీచర్ పోస్టులు అవసరం లేదు, మాకు మాత్రం పిల్లలు ఎనిమిదో తరగతి చదువుకోవడానికి అనుమతించమని కోరుతూ ప్రపోజల్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల నుంచి తాత్సారం చేస్తోంది. ఇది ఎంత వరకు సమంజసమో ఆలోచించాలని కోరుతున్నాను . థ్యాంక్యూ సర్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, నేడు విద్యావిధానం, సంక్షేమం ఈ రెండూ కూడా నా దృష్టిలో విడదీయరానటువంటి అంశాలుగానే భావిస్తున్నాను. ఆయా కాలమాన పరిస్థితులనుబట్టి, ఆయా నాగరికతలను బట్టి, ఆయా సమాజాలలో ఆ సమాజానికి అవసరమైన విద్యా విధానాన్ని ఆ రోజుల్లో నిర్ణయించుకునే వాళ్లు . ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల గణాంకాలు చూస్తే – నేటికి కూడా ప్రైవేటు కార్పోరేటు కాన్వెంటు స్కూల్స్‌లో కంటే అత్యధికంగా మన రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చదువుకుంటున్నారు. ఏమాత్రం ఆర్థిక వనరులు సహకరించకపో యినప్పటికీ తల్లిదండ్రులు అందరూ కూడా సాధ్యమైనంతవరకూ ప్రైవేటు పాఠశాలలకు పంపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కారణమేమంటే, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు నేడు మారిన పరిస్థితుల్లో, ప్రపంచీకరణ పరిస్థితుల్లో, ఈ పోటీ ప్రపంచంలో, ఉద్యోగాలు ఎక్కడైతే దొరుకు తాయో, ఆ ఉద్యోగాలకు సరిపోయే, తట్టుకునే పరిస్థితుల్లో లేరు కాబట్టి సాధ్యమైనంత వరకు ఇంగ్లీష్‌లో బోధన వున్న పాఠశాలలకు పిల్లలను పంపించి, తద్వారా ఆ విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించుకుని వారి వారి కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రయత్నం చేస్తున్న పరిస్థితులు మనకు కనబడు తున్నాయి.

ఈ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు వారి చదువు పూర్తయిన తర్వాత ఎటు పోతున్నారు? ప్రైవేటు పాఠశాలల్లో గాకుండా కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే చదివే విద్యార్థులను తదుపరి వారి తల్లిదండ్రులు చదివించలేరు. సంపద సృష్టించే రంగాలు వారికి అందుబాటులో లేవు కాబట్టి ఈ విద్య ద్వారా భవిష్యత్తులో ఉద్యోగాలు సంపాదించుకుని వారి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కోసం చేసే ప్రయత్నంలో ఈరోజు వారి పిల్లలను బడులకు పంపుతున్నారు.

మ.12.40

ఈ చదువుకున్న పిల్లలు యుక్త వయసు వచ్చేక ఉద్యోగ వేటలో పడ్డాక, వారికి అవకాశం ఉన్న మూడు రంగాలూ ప్రభుత్వంలో చూస్తే శాచ్యురేషన్‌కు వచ్చాయి ఉద్యోగాలలో. సెల్ఫ్ ఎంప్లాయిమెంటు చేసుకుందామంటే దాని కోసం కావలసిన ఆర్థిక పరిస్థితులు వాళ్లకు లేవు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలకు పోవాలంటే వాళ్లు చదువుకున్న మీడియం గాని, సిలబస్ గాని వారికి సూటయ్యే పరిస్థితి లేదు. ఈ పరిస్థితులలో చదువుకున్న విద్యార్థులు ఎక్కడకు పోతున్నారని ఆలోచిస్తే, మనకు ప్రత్యక్షంగా కనిపించేవి రాష్ట్రంలో గాని, దేశంలో గాని తీవ్రవాదం వైపు, అసాంఘిక కార్యకలాపాలవైపు ఎక్కువ మంది పోతున్నారని అనేక ఉదాహరణలు కనిపిస్తున్నాయి.

ఈ పాఠశాల చదువులో విద్యార్థులు బడుగు బలహీన వర్గాల నిరుపేదలు ఎక్కువ శాతం ఉన్నారు కాబట్టి పాఠశాలల్లో ఆరోగ్య వాతావరణాన్ని, కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించి, వారిని ముందుకు తీసుకుపోతే తప్ప ఈ సమాజంలో, వీళ్లంతా నిలదొక్కుకోలేరన్న ఆలోచనతో మన రాష్ట్రానికి, ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు, మంత్రి దామోదర రాజనరసింహ గారు ఆలోచన చేసి, ఇంగ్లీషు మీడియం విద్యాబోధనను ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌తో, సిబిఎస్‌సి స్టాండర్డుతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని ఆలోచన చేశారు.

అంతేకాదు, ఒక ఉపాధ్యాయుడు పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెప్పడానికి అతడు పూర్తిగా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే ఆ బోధనలు పిల్లలకు ఎక్కుతాయని, పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తూ, అలాగే, పిల్లవాళ్లకు కూడా పాఠశాలల్లో చదువుకున్నాక తిరిగి ఇంటికి వెడితే అక్కడ కూడా ఆరోగ్యకరమైన వాతావరణం ఆర్థికంగా కూడా బాగుండాలనే ఉద్దేశ్యంతో వారి తల్లిదండ్రులకు కావలసిన ఇళ్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం పేరుతో ఇస్తోంది. ఆ విద్యార్థి ఆ ఇందిరమ్మ ఇంట్లో చదువుకోడానికి కావలసిన కరెంటును తక్కువ ధరకు ఇస్తోంది. ఆ విద్యార్థి అదే వూరిలో చదువు కంటిన్యూ చేయడానికి, అతడి తల్లిదండ్రులకు ఉపాధిలేక వలస పోయే పరిస్థితి రాకుండా వారికి వంద రోజుల పని కల్పిస్తోంది ప్రభుత్వం. ఈ విధంగా ఆ విద్యార్థి పాఠశాలలో ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోడానికే కాకుండా, ఇంటికి వెళ్లాక అతడి తల్లిదండ్రులకు, కుటుంబానికి భారం తగ్గించడం కోసం ఆహార భద్రత కల్పించడం కోసం కిలో బియ్యం రెండు రూపాయలకు ఇస్తోంది.

ఈ విధంగా నేటి ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు తిరిగి ఇంటికి వెళ్లేక ఉన్న పరిస్థితుల కాంప్లెక్సిటీని దృష్టిలో ఉంచుకుని భద్రత నిస్తూ, నూతన విద్యావిధానాన్ని ఈ రాష్ట్ర

ప్రభుత్వం ప్రవేశపెట్టినందుకు తప్పనిసరిగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, దానికి నాయకత్వం వహిస్తున్న డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని, మంత్రి గారిని అభినందించకుండా ఉండలేకపోతున్నాను, అధ్యక్షా.

రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సంక్షేమ రంగాన్ని దృష్టిలో పెట్టుకుని, విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతూ వుంటే, అక్కడక్కడ కొన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియానికి బదులు వెంటనే ఇంగ్లీషు మీడియాన్ని పెట్టడం వల్ల కొన్ని అనర్థాలు జరుగుతున్నాయని అంటున్నారు అధ్యక్షా. నేను కాదనడం లేదు. కాకపోతే ఈ పాఠశాలలు పెట్టింది కేవలం ఆ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసమే అని మీ ద్వారా సభకు గుర్తు చేయదలచుకున్నాను. ఈ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అందరూ కూడా పాఠశాలల్లో విద్యను ఆర్జించిన తర్వాత ఆర్థికంగా నిలదొక్కు కోవడం కోసమే ఆ సిలబస్సును, మీడియంను ప్రవేశపెట్టారని, మరొక మార్గం లేదని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో చెప్పే ఉపాధ్యాయులు క్వాలిటేటివ్‌గా లేరని, ఇంగ్లీషు మీడియంలో చెప్పే అనుభవం లేదని, కాబట్టి దీనిని వెంటనే ప్రవేశ పెట్టవద్దని చెబుతున్నారు కొందరు. నాకు తెలిసినంతవరకూ ఈ టీచింగ్ కోర్సులోకి పోవాలనుకునే యువకులు అందరకూ రాష్ట్ర ప్రభుత్వం కాంపిటేటివ్ ఎగ్జామ్సు ద్వారా సెలక్టు చేసి, మెరిటోరియస్ అభ్యర్థులనే సెలక్టు చేస్తోంది. ఈ ఎగ్జాములో క్వాలిఫై కాకుండా మిగిలిపోయిన లెఫ్ట్‌ఓవర్ అభ్యర్థులు మాత్రమే ప్రైవేటు కాన్వెంట్సులో, కార్పొరేట్ స్కూల్సులో అత్యధికశాతం పని చేస్తున్నారు. మరి ఈ లెఫ్టోవర్ అభ్యర్థులే కార్పొరేట్ స్కూల్సులోనూ, కాన్వెంటులోనూ పని చేస్తూ చెప్పగలిగినపుడు, ఈ మెరిట్ ఎగ్జామ్‌లో పాసైన ప్రభుత్వోద్యోగులు చెప్పలేకపోతున్నారని అనడం ఆశ్చర్యకరంగా వుంది. అంతేకాదు అధ్యక్షా, ఈ పాఠశాలల్లో చెప్పే ఉపాధ్యాయులలో 96% వాళ్ల పిల్లలను కాన్వెంటు స్కూల్సులో చదివిస్తున్నారు. ఈ కాన్వెంటులో చదివే పిల్లలందరూ కూడా ఆ పాఠశాలల్లో ఎంత చదువుతారో, ఇంటికి వెళ్లేక కూడా అంత హోంవర్కు చేయాల్సిన అవసరం ఉంటుంది. ఈ పిల్లలందరికీ ఇంగ్లీషులో హోం వర్కులు చేయించాలి. తమ పిల్లలకు హోం వర్కు ఇంగ్లీషులో చేయించగలిగిన ఈ ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా స్కూలులో ఇంగ్లీషు మీడియంలో చెప్పగలరనే నమ్మకం నాకుంది అధ్యక్షా. అందువల్ల ఒక మానవీయ కోణంలో, మానవతా దృక్పథంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంగ్లీషు విద్యావిధానాన్ని రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు అర్థం చేసుకుంటాయని భావిస్తున్నాను.

ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ, ఈ మానవ వనరులుగా ఉన్న విద్యార్థులందరినీ, మంచిగా తయారు చేసి, భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇతోధికంగా తయారు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు తప్పనిసరిగా చేయదలచుకున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో మంచి లక్ష్యాలతో పని చేస్తున్నా అక్కడక్కడ కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల కొన్ని పొరబాట్లు జరుగుతున్న మాట వాస్తవం. ఉదాహరణకు, ఒక మంచి ఉద్దేశ్యంతో టేకులపల్లిలో ఆశ్రమ పాఠశాల ప్రవేశపెట్టి, అక్కడి గిరిజన బాలికలకు మంచి విద్యను నేర్పించాలనే ఉద్దేశ్యంతో కోట్లాది రూపాయలను కేటాయించి ఐటిడిఎ కు అప్పగిస్తే, అక్కడ ఉన్న ఒక చిన్న అధికారి చేసిన పొరబాటు పని వల్ల, నీరు త్రాగడానికి బోరు వేయకపోవడం వల్ల, అక్కడ ఒక బాలిక బయట నుంచి నీరు తెచ్చుకోడానికి వెళ్లి కరెంటు వైరు తగిలి చనిపోవడం జరిగింది. ఇటువంటి సంఘటనల పట్ల ప్రభుత్వం, మంత్రిగారు తగిన శ్రద్ధ వహించాలి. మనం డబ్బు ఇస్తున్నాము. మంచి

ఉద్దేశ్యంతో బడ్జెటు కేటాయిస్తున్నాము. బాగా పని చేయమని చెబుతున్నాము. అయినప్పటికీ మానవీయ కోణంలో లేని అధికారులు కొందరు చేసే చిన్న చిన్న పొరబాట్ల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడానికి కారణమవుతోంది. ఇటువంటి అధికారులను గౌరవ మంత్రి గారు ఏ మాత్రం ఉపేక్షించకుండాతప్పనిసరిగా వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రవేశపెట్టిన ఇంగ్లీషు మీడియం తప్పనిసరిగా విజయవంతం కావడానికి, సైన్సు ల్యాబ్స్‌ను ఏ విధంగా పెడుతున్నామో అలాగే లాంగ్వేజి ల్యాబ్స్‌ను కూడా ప్రవేశ పెట్టాలని, అలా పెడితే, మనం ఏ ఉద్దేశ్యంతో ఈ మీడియంను ప్రవేశపెట్టామో ఆ లక్ష్యం నెరవేరుతుందని నేను భావిస్తున్నాను.

అలాగే, ఈ సంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టింది కాబట్టి, వచ్చే సంవత్సరం అయినా ఈ విద్యారంగానికి అత్యధిక శాతం బడ్జెటును కేటాయించి, తద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న 90 లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారిని మానవ వనరులుగా గుర్తించి, తప్పనిసరిగా మంచి విద్యార్థులుగా, రాష్ట్రానికి పనికి వచ్చే భావి భారత పౌరులుగా వారిని తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : టైము చాలా తక్కువ ఉంది. మంత్రి గారి స్టేట్‌మెంటు, క్లారిఫికేషన్సు ఉన్నాయి. 11 మంది మాట్లాడాలి. దాదాపు వంద నిముషాలు కేటాయించబడింది.

మ. 12.50

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా, విద్యా పరంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను పెంచాయి. అవి ఉపయోగపడుతున్నాయా? లేదా? అని అడగుతున్నాను. ఆపరేషన్ బ్లాక్ బోర్డు, సర్వశిక్షా అభయాన్ (రాజీవ్ మిషన్) వంటి ఎన్నో స్కీమ్స్ పెట్టారు. ఇవన్నీ చేస్తున్నా, నిరుద్యోగం, నిరక్షరాశ్యత నేడు కరాళ నృత్యం చేస్తున్నది. ఎన్.సి.ఇ.ఆర్.టి. వారు చేసిన సర్వే ప్రకారం, రాష్ట్రం ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో దేశంలో 23వ స్థానంలో ఉంది. నేషనల్ లెవల్లో 65శాతం ఉంటే, ఈరోజు 60.47 శాతం ఎందుకు ఉందో ఆలోచించాలి. దేశంలో బాల కార్మికులు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా, రెండవ స్థానంలో మనం ఉన్నాము. ఈ విషయమై ప్రభుత్వం ఖచ్చితంగా సిగ్గుపడాల్సిన అవసరం ఉంది. 'అందరికి విద్య' 'అందుబాటులో విద్య' అన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది. లక్ష్యం బాగానే ఉంది. కానీ, 76 జి.ఓ., ఈ రోజు తీసుకొన్న సక్సెస్ ప్రోగ్రామ్ ఎంత వరకు ఉపయోగపడుతున్నాయో ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. నూటికి నూరు శాతం విద్యని అందించాలన్న లక్ష్యంగా పెట్టుకొని, పాఠశాలలను కుదింపు చేయడం, ప్రాథమిక పాఠశాలలను రద్దు చేయడం, లేక విలీనం చేయడం, విద్యని విస్తృతం చేయడమా లేక నిర్వీర్యం చేయడమా? ఆలోచించాలని తెలియజేస్తున్నాను. ఇదే సక్సెస్ అంటే మాకు అనుమానంగా ఉంది. ఈ 76 జీ.ఓ. వల్ల ఎంతో మంది విద్యా వాలెంటీర్లకి అన్యాయం జరుగుతోంది. విద్యా వాలెంటీర్లను రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎన్నో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా 7

పర్యాయాలు డి.ఎస్.సి.లు నిర్వహించి ఒక లక్షా68వేల 472 మందిని ఉద్యోగాల్లో నియమించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం 2006లో డి.ఎస్.సి. నిర్వహించింది. అందులో అవకతవకలు జరిగాయి. 2008వ సంవత్సరంలో డి.ఎస్.సి. జరుగబోతోంది. కానీ వేకెన్సీలు పూర్తి స్థాయిలో అనౌన్స్ చేయడం లేదు. కడపలో సుమారు 140 వేకెన్సీలను అనౌన్స్ చేస్తామని అంటున్నారు. 610 జీ.ఓ. ప్రకారం మా జిల్లాకి 268 మంది రావడం జరిగింది. మా జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఈ 268 వేకెన్సీలకు సంబంధించిన ఉద్యోగాలు నాశనమయ్యాయి. ఈ 610 జీ.ఓ. వల్ల రాయలసీమలో చాలా ఉద్యోగులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. రీజినల్ డిస్పారిటీలు లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముఖ్యమంత్రి గార్కి మీ ద్వారా మనవి చేసేదేమంటే, రైతుల ఆత్మహత్యల మాదిరిగా నలుగురు అభ్యర్థులు చనిపోవడం జరిగింది. కర్నూలు జిల్లాలో డి.ఎస్.సి. క్వాలిఫై అయిన వ్యక్తి చనిపోయాడు. ఆయన కుటుంబం తిండికి లేని పరిస్థితిలో ఉంది. వారికి ఖచ్చితంగా సహాయం చేయాలని, చేస్తారని ఆశిస్తున్నాను. ట్రిపుల్ ఐటి లను ఎంతో గొప్ప ఆలోచనతో పెట్టారు. సుమారు 6900 మందికి వీటిలో అవకాశం కల్పించారు. సామాన్య, గ్రామీణ ప్రజానీకానికి అవకాశం కల్పించారు. సంతోషం. పదవ తరగతి పాస్ అయితే ఈ ట్రిపుల్ ఐటిలో తీసుకొంటున్నారు. కానీ దీంట్లో స్పోర్ట్స్ కోటా లేదు. ఎన్.సి.సి.కోటా లేదు. పి.హెచ్.సి. కోటా లేదు. అధికారులను అడిగితే ఇది అమెరికన్ సిస్టమ్ అని ఇవన్నీ ఉండవని అన్నారు. ముఖ్యమంత్రి గారు తలుచుకొంటే 160 సీట్స్ ఈ కోటా క్రింద ఇప్పించడం అంత పెద్ద పని కాదు. స్పోర్ట్స్ కోటాను అమలు చేయాలని కోరుతున్నాను.

స్కాలర్షిప్స్ విషయానికి వస్తే, రెండు సూచనలను చేయదలచుకొన్నాను. విద్యా, వైద్య పరంగా హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్ ఉంటుంది. యు.ఎన్.ఓ. వారు చెప్పిన ప్రకారం మన దేశం 28వ స్థానంలో ఉంది. ఈ విద్యా వైద్యం విషయం ఆలోచించాలి. వెల్ఫేర్ హాస్టల్స్లో న్యూట్రీషియస్ ఫుడ్ 235 క్యాలరీలు పెట్టలేకపోతున్నారు. ఆన్లైన్ ద్వారా అకౌంట్ ఓపెన్ చేయాలని అన్నారు. ఇడివిడ్యువల్గా ప్రతి ఒక్క విద్యార్థిచే 'జీరో బ్యాలెన్స్తో' బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. లేకపోతే రూ. 500 లు బ్యాంకులో మినిమం బ్యాలెన్స్ మెయింటేన్ చేయాలంటే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, విద్యా రంగ అభివృద్ధి కోసం ఎక్కువగా నిధులు కేటాయిస్తున్నారు. కంప్యూటర్ ఎడ్యుకేషన్కి రూ. 6500లు కేటాయించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఒకటి నుండి ఐదవ తరగతి వరకు పెడితే, మన ముఖ్యమంత్రి గారు పదవ తరగతి వరకు చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధ్యాయులు సరిగా పనిచేయడం లేదు. ఉపాధ్యాయులు వేలకు వేల రూపాయలు జీతాలు తీసుకొంటూ, ఒక టెన్త్, ఇంటర్ పాసైన నిరుద్యోగికి రూ.500ల చొప్పున చెల్లించి వారిచే విధులు చేయించి, వీరు విధులకు హాజరు కాకుండా పోతున్నారు.

(అంతరాయం)

దయచేసి అర్థం చేసుకోండి. నేను జిల్లా పరిషత్ ఛైర్మన్గా ఉన్నప్పుడు, అనేక పాఠశాలలకు వెళ్లి చూశాను. నాకు ఇటువంటి విధానాన్ని చూసి చాలా బాధవేసింది. మారుమూల, గ్రామీణ ప్రాంతాల పాఠశాలల్లో ఒకే పర్యాయం వెళ్లి ఉపాధ్యాయులు అటెండెన్స్ వేసుకొంటున్నారు. నిరుద్యోగ పట్టభద్రులను పెట్టి, వారిచే ఆ పాఠాశాలల్లో పనిచేయిస్తున్నారు. ఇద్దరు టీచర్స్ ఉన్న పాఠశాలలో రోజుకు ఒకరి

చొప్పున షిఫ్ట్ సిస్టమ్‌లో పనిచేస్తున్నారు. వీరు సరిగా పనిచేయడం లేదు. హక్కులతోబాటు బాధ్యతలను కూడా గుర్తించాలని కోరుతున్నాను. హక్కులు అడగడమే కాదు, మన బాధ్యతను కూడా గుర్తించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

చాలా హాస్టల్స్‌ని ఇన్‌స్పెక్ట్ చేసినప్పుడు వాటిలో 25% నుండి 40 శాతం వరకు బోగస్ ఎన్‌రోల్‌మెంట్స్ ఉంటున్నాయి. ఇవి మనందరికి తెలిసిందే. హాస్టల్స్‌లో సీట్స్ ఇస్తున్నప్పుడు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. బీదలపేరుతో వెచ్చిస్తున్న 40% ప్రభుత్వ ధనం వృధాగా పోవడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. దీన్ని అరికట్టాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మ.1.00

(అంతరాయం )

శ్రీ సి . దామోదర రాజనరసింహ (పాఠశాల విద్యా శాఖ మంత్రి) : అధ్యక్షా, సుమారు 20 మంది వక్తలు వారి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఒక రకంగా ఐ ఫీల్ దట్ అయామ్ వెరీ ఫార్చ్యునేట్. ఈ శాఖ నాకు రావడం, కౌన్సిల్ రావడం, కౌన్సిల్‌లో నిష్ణాతులతో చర్చలు జరపడం నా అదృష్టం. ముఖ్యంగా ప్రతి ప్రాంతంలో , ప్రతి వ్యవస్థలో, ఏ రాష్ట్రంలోగాని, ఏ దేశంలోగాన వాటిలో ముఖ్యంగా రెండు సేవా రంగాలుంటాయి. ఒకటి విద్య. రెండు వైద్యం . పెద్దలు వర ప్రసాద్ గారు చాలా చక్కగా చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సేవా దృక్పథంతో ఒక కమిట్‌మెంట్‌తో , ఒక విజన్‌తో ఈ రెండు రంగాలలో నిస్వార్థంతో ప్రభుత్వమేగాని, ప్రతిపక్షాలు గాని బాధ్యతతో వ్యవహరించే వ్యక్తులుగానే వారి శైలి వుండాలని, వారు తెలియజేశారు. Before I start, what the Government is doing and what the Government does for the last 4 years, ఏ సమాజం అయినా, అది ముఖ్యంగా మన ప్రాంతం, మన దేశంలో ఐక్యత వుంది. Unity in diversity, we have divided under the basis of caste, creed, and religion ప్రాంతం, భాష ఎన్ని రకాలుగా మనకు డివిజన్ వున్నా, అల్టిమేట్‌గా ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే, భిన్నత్వంలో ఏకత్వం వుండాలి. అలాగే మానవ వనరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ప్రతి సారీ మనం వార్తా పత్రికలలో చదువుతూనే వుంటాము, గత 15 రోజుల క్రితం చైనా ఏ రకంగా ముందుకు దూసుకు వెళుతున్నది? వారి యొక్క జనాభా ఎంత? ఆ దేశం, ఆ ప్రభుత్వం వారు వారి జనాభాను ఏరకంగా తీర్చిదిద్దుతున్నారు అన్నది అందులో వున్నది. ప్రపంచంలో అత్యధిక జనాభా గల మొట్టమొదటి దేశం చైనా అయితే, మన దేశం రెండవ స్థానంలో వున్నది. భారత దేశం second most populous country in the world. మనం కొద్ది శాతం అయినా అభివృద్ధి రంగంలో చైనాను అందుకోలేక పోయినా, ఇంకా కొంచెం శాతం అయినా, అందుకునే ప్రయత్నం చేయాలి అనే తపన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది.

చదువు బాధ్యతను నేర్పాలి. చదువు పరివర్తన తేవాలి. చదువు పరిపక్వత ఇవ్వాలి అన్నది ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యం. ఈ మధ్య కాలంలో చాలా వార్తా పత్రికలలో ఈ సిబిఎస్‌ఇ పైన, 6 వ

తరగతిలో ఇంగ్లీషు మాధ్యమంలో పిల్లలకు చదువు నేర్పాలని, 6,500 హైస్కూల్సులో ఈ సిబిఎస్ఇ లో చదువు నేర్పాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఒక రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు రాజశేఖర రెడ్డి గారి సమీక్షా సమావేశంలో ఒక ప్రశ్న నేను అడగడం జరిగింది. ప్రైయివేటు స్కూల్సు ఏ రకంగా నడుస్తున్నాయని నేను అడగడం జరిగింది. వారు దానికి ఒక్కటే మాటన్నారు. Those who can afford, they can go there. Those who cannot afford, they can come to us. It is our basic responsibility and duty to see that they are given the best of facilities. ఈ గవర్నమెంటు స్కూలును పటిష్టపరచడానికి, పెంపొందించడానికి, ఈ ప్రపంచీకరణ వ్యవస్థలో ఇంగ్లీషు ఒక ప్రాధాన్యత సంతరించుకుంది. ఐటి సెక్టర్ గాని, ఇతర రంగాలలోగాని ఇంగ్లీషుకు ప్రాధాన్యత వుంది. గతంలో నేను పేపర్లో ఒక ఆర్టికల్ చదవడం జరిగింది. చైనా ఎందుకు ఐటి రంగంలో ముందుకు పోవడం లేదు. అంటే దానికి ముఖ్యమైన కారణం అది ఇంగ్లీషు వారికి ఇబ్బందికరంగా వుండటం మూలంగా. మన భారత దేశం ఐటి రంగంలో ముందుకు పోవడానికి కారణం , మన విద్యార్థులకు, మన ఐటి రంగంలో వారికి ఇంగ్లీషు విద్యలో ప్రావీణ్యత కలిగి వుండటమే. ఇది గుర్తించి ఈ రోజు భారత దేశంలో ఎక్కడా లేని ఇంత పెద్ద ఎత్తున 6,500 ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మాధ్యమిక బోధన అన్నది మన రాష్ట్ర ప్రభుత్వమే ప్రారంభించింది. మరెక్కడా లేదు.

ఒక మంత్రిగా, ఒక సామాన్య పౌరునిగా నేను ఆలోచిస్తూ వుంటే , నాకు అనిపించింది, ఇంత పెద్ద ఎత్తున ఈ విషయమై ఆలోచించడానికి కూడా ధైర్యం వుండాలి, కమిట్మెంట్ వుండాలని . ఆచరణలోకి తీసుకు రావడానికి సత్తా వుండాలని. ఈ రోజు ఈ ప్రభుత్వానికి ఆలోచన చేయడానికి కెపాసిటీ వుంది, ఇంప్లిమెంట్ చేసే సత్తా వుందని, సభా ముఖంగా నేను తెలియ జేస్తున్నాను. యావద్భారత దేశంలోనే ప్రభుత్వ పరంగా ఈ సిబిఎస్సి గుర్తింపున్న 6,500 పాఠశాలలు లేవు. కేవలం మన ఆంధ్ర ప్రదేశ్లోనే మనం ప్రభుత్వ పరంగా ఈ సిబిఎస్సి గుర్తింపు గల పాఠశాలలను మొదలు పెట్టాము. దీనికి చాలా ఆర్టికల్స్, నిరసనలు, ఎడిటోరియల్సు అన్నీ పత్రికల ద్వారా వెలిబుచ్చబడ్డాయి..

అసలు ఈ సిబిఎస్సి అంటే ఏమిటి? దీనిని ప్రత్యేకంగా ఎందుకు ప్రవేశ పెట్టవలసి వచ్చింది? అంటే అధ్యక్షా, ఈ సిబిఎస్సి అంటే అది ఒక సిలబస్ కాదు. CBSC is not a syllabus. ఈ సిబిఎస్సి అనుసరిస్తున్నది ఎన్సిఆర్టి పాఠ్య ప్రణాళిక. ఎస్సిఆర్టి అనుసరిస్తున్నది ఎస్సిఆర్టి పాఠ్య ప్రణాళిక. సిబిఎస్సి గుర్తింపు లభిస్తున్నది కేవలం 8 వ తరగతి నుంచి మాత్రమే. 5,6,7 తరగతులలో there is no such thing called CBSC గుర్తింపు. 5,6,7 తరగతులలో ఎన్సిఆర్టి పాఠ్య ప్రణాళికను మనం వాడుతున్నాం . దీని వల్ల మనకు వున్న లాభాలు, నష్టాలు ఏమిటి? ఎందుకు మనం నిర్లక్ష్యం చేస్తున్నామని అంటున్నారు. మనం , మన ప్రభుత్వం ఎక్కడా కూడా నిర్లక్ష్యం చేయడం లేదు. ఎస్సిఆర్టిని కాపాడుతూ, ఎన్సిఆర్టిని తీసుకుంటున్నది. ఇందులో వెసులుబాటు, ఫ్లెక్సిబిలిటీ వుంది. అది నేషనల్ కరికులం, యూనిఫార్మ్ కరికులం . అందులో రాష్ట్రానికి సంబంధించిన హిస్టరీ, కల్చర్, హిస్టారికల్ ఫిగర్సు గాని, వీటినన్నింటిని ఇందులో మనం పొందుపరచుకునే అవకాశం వుంది. దీనివల్ల రేపు టెంత్, ఎలెవెంత్, ట్వెల్త్ ఒకటే స్కూలులో ఆ విద్యార్థి చదువుతూ, ఎక్కడా బ్రేక్ లేకుండా యావద్భారత దేశంలో , ఏ రాష్ట్రం, ఏ ప్రాంతానికి పోయినా పోటీ ప్రపంచంలో నిలద్రొక్కుకునే విధంగా ఈ రోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాజశేఖర రెడ్డిగారు తీసుకు వచ్చారు. ఇంత గొప్ప ఆలోచనతో దీనిని ఇక్కడ ఆచరణలోకి తీసుకు వచ్చిన ఘనత వారికే దక్కుతుందని సభా ముఖంగా

తెలియజేస్తున్నాను. మొదట తెలుగు భాషను కించ పరుస్తున్నారు, నిర్లక్ష్యం చేస్తున్నారని, నిర్వీర్యం చేస్తున్నారని చాలా మంది అన్నారు.

ఈ రోజు 6,500 స్కూల్సులో సమాంతరంగా తెలుగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్సు వున్నాయి. ఈ రెండు భాషల మీడియం వున్నప్పుడు డ్రాపౌట్స్ అన్న ప్రశ్న ఎందుకు ఉత్పన్నం అవుతుంది అధ్యక్షా? ఎందుకంటే 6 వ తరగతిలో ఇంగ్లీష్ మీడియంలో చేరతాడు, ఒక వేళ అర్థం కాకపోతే తెలుగు మీడియంలోకి మారతాడు. మరొక అభియోగం వుంది. టీచర్సుకు శిక్షణ సరిగా ఇవ్వలేదు, సమయానుకూలంగా సరైన శిక్షణ ఇవ్వలేదు కనుక పిల్లలు ఫెయిల్ అవుతున్నాడని. ప్రతి నెలా టీచర్సుకు ఖచ్చితంగా 4 రోజులు శిక్షణ ఇవ్వబడుతుంది. సాధారణంగా అన్ని చోట్లా స్కూల్సులో ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వుంటాయి. అయితే మొట్టమొదటి సారిగా ఈ రాష్ట్రంలో లాంగ్వేజ్ ల్యాబ్‌ను ప్రతి హైస్కూల్‌లో ప్రవేశ పెట్టబోతున్నామన్న విషయాన్ని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. What is the definition of language Lab ? ఏవైతే కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్స్ వుంటాయో, అదే విధంగా ఈ లాంగ్వేజ్ ల్యాబ్‌ను ప్రవేశపెట్టి ఆ పరికరాల ద్వారా సిబిఎస్‌సి కరికులం, ఎస్ఎస్‌సి కరికులం గాని దానికి అనుగుణంగా ఇంగ్లీషు నేర్చుకునే విధంగా ఆడియో, వీడియో వ్యవస్థను ప్రతి స్కూల్‌లో స్థాపించబోతున్నాం .

ఇకపోతే, టీచర్సు కొరత వుందని చెబుతున్నారు. ఇంతకు ముందందే శివా రెడ్డి గారు ప్రస్తావిస్తూ టీచర్సు కొరత వుంది అన్నారు. Yes it is a fact టీచర్సు ఖాళీలున్నాయి. ఎక్కడెక్కడ టీచర్సు పోస్టులు వున్నాయో వాటిని భర్తీ చేయాలి అన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం . వచ్చే పది లేక పదిహేను రోజుల్లో, ఎక్కడయితే శాంక్షన్ అవసరం వుందో on the needy basis,20 వేలు గాని, 30 వేలు గాని, 40 వేలు గాని సంఖ్య ముఖ్యం కాదు, అవసరాన్ని బట్టి తప్పనిసరిగా టీచర్సు పోస్టులను ఫిలప్ చేస్తామని, 2008 వ సంవత్సరంలో డిఎస్‌సి పరీక్షలను నిర్వహిస్తామని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఇక మధ్యాహ్న భోజన విషయానికి వచ్చేసరికి, 9 మరియు 10 వ తరగతి మిడ్ డే మీల్ అక్టోబర్ 13 వ తేదీ నుంచి ప్రవేశపెట్టబోతున్నామని సభా ముఖ్యంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు, పెద్దలు, విద్యారంగంలో నిష్ణాతులు అయిన చుక్కా రామయ్య గారు విద్యా రంగానికి సంబంధించి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. వారు ముఖ్యంగా ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను పటిష్టపరచడానికి సంబంధించి , స్కూలు ఎడ్యుకేషన్ ను రెండు భాగాలుగా చేయాలి.

మ. 1.10

ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ఒక డైరక్టేట్ ఉండాలి. సెంకండరీ ఎడ్యుకేషన్‌కు ఒక డైరెక్టేట్ ఉండాలి, ప్రాథమిక విద్యలో పునాది రాళ్లు కరెక్ట్‌గా ఉంటాయని చక్కని సలహాను ఇచ్చారు. ప్రైమరీ ఎడ్యుకేషన్ డైరెక్టేట్‌ను, సెంకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టేట్ ను ప్రభుత్వం త్వరలోనే విభజించపోతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు షేక్ హుస్సేన్‌గారు, సభ్యులు పాలడుగు వెంకట్రావుగారు ప్రస్తుతం ఇక్కడ లేరు. వారు ఉద్రేక పూర్వకంగా ఆవేదనను వ్యక్తం చేస్తూ, ఇంకా

ఈనాడు అస్పృస్యతా, అంటరానితనం గ్రామాలలో పాటిస్తున్నారు. దళిత వాడలలో స్కూళ్లు కొనసాగించాలి అని చాలా బాధతో వారి అనుభవాన్ని సభకు తెలియజేశారు. ఇది కొంతమేరకు వాస్తవమైన విషయమే. ఈ సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు రావాలన్నా, మనం సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలన్నా, బేసికల్లీ, విద్యావంతులది, చదువుకున్న వారిది, సోషల్లీ కమిట్‌మెంట్ ఉన్నవారి మైండ్ సెట్ మారాలి. మారినప్పుడే, మనం వంద శాతం అక్షరాస్యత సాధించగలం. ప్రభుత్వం ఎన్ని కోట్లు వెచ్చించినా, ultimately, results oriented అనేది ముఖ్యంగా ఈ విద్యాశాఖలో విద్యకు సంబంధించినప్పుడు, సభ్యులు శ్రీ సి. వరప్రసాద్ గారు అన్నట్లు each one teach one, each one reach one అన్నవిధంగా ప్రతి వక్కరూ ఒక సోషల్ రస్పాన్స్‌బిలిటీతోటి. ఇది నా గ్రామం. ఇది నా ప్రాంతం, నావంతు బాధ్యత నేను సక్రమంగా నెరవేర్చాలనే, ఒక సదుద్దేశం, ఒక సంకల్పం, ఒక పట్టుదల, అనేది ఉంటే, కచ్చితంగా మనం రాబోయే రోజుల్లో, వంద శాతం అక్షరాస్యతను సాధించగల శక్తి మనకు ఉంది.

ఇకపోతే, మరొక అంశాన్ని కూడా నేను సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. మీరు పాఠశాలలను మూసివేస్తున్నారూ అని, తాటికాయంత అక్షరాలతోటి ప్రింట్ మీడియాలో వచ్చింది. I will give my experience. Last year I had been to East Godavari, wherein I visited one school. Last year in that school they have started a parallel section in the English Medium and Telugu Medium in sixth class. After fifteen days of starting that English medium in that sixth class, the children who were studying in the Telugu medium all shifted to English medium sixth class. The funniest part in the Newspaper was 6వ తరగతి తెలుగు మీడియం మూసివేశారు. డిమాండ్‌తోటి పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చేరితే, మూసివేసే ప్రసక్తి ఎక్కడ నుండి ఉత్పన్నం అవుతుంది ? ఇంకొక అభియోగం ఉన్నది, 3,276 అప్పర్ ప్రైమరీకి సంబధించిన 6,7 తరగతులను మూసివేసారని, తద్వారా 5 కిలోమీటర్లు, 6 కిలోమీటర్లు పిల్లలు నడవవలసి వస్తుందని, ఇంకొక అభియోగం ఉంది. వాస్తవంగా చెప్పాలంటే, ఎంహెచ్‌ఆర్‌డి డైరెక్షన్స్ ప్రకారం, వారియొక్క సూచనల ప్రకారం, ప్రతీ 5 కిలోమీటర్ల లోపల ఒక హైస్కూల్ ఉండాలి. మన రాష్ట్రంలో సగటున ప్రతి 4.5 కిలోమీటర్లకు ఒక హైస్కూల్ ఉంది. కాని, కొన్ని 7 కిలోమీటర్లకు ఉన్నాయి. కొన్ని 2 కిలోమీటర్లకు ఉన్నాయి. కొన్ని 3 కిలోమీటర్లకు ఉన్నాయి. కాని, సగటున మాత్రం ప్రతి 4.5 కిలోమీటర్లకు ఒక హైస్కూల్ ఉంది. ఇవ్వాళ, ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని, 3,276 అప్పర్ ప్రైమరీకి సంబధించిన 6,7 తరగతులను రెండూ రెండున్నర కిలోమీటర్ల దగ్గరలో ఉన్న హైస్కూళ్లకు షిఫ్ట్ చేస్తాం, ఎందుకు షిఫ్ట్ చేశామంటే, అక్కడ ప్రైమరీ స్కూల్స్ క్లోజ్ చేయలేదు. అప్పర్ ప్రైమరీ సెక్షన్ షిఫ్ట్ చేశాము. ఎందుకంటే, ఆ స్కూల్‌ను సక్సెస్‌గా గుర్తించి, ఆ స్కూల్స్‌ని వచ్చే 4 సంవత్సరాలలో ప్రతి స్కూల్ పైనా సుమారు సగటున ఒక కోటి రూపాయలు వెచ్చించాలనే ఉద్దేశంతో, ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మరియు అక్కడ ఈ సబ్జెక్ట్‌ను బోధిస్తాం, అక్కడ పిల్లల స్ట్రేంత్ పెరుగుతుంది. కంప్లీట్ ఏ టు జెడ్ సబ్జెక్ట్ టీచర్స్ ఉంటారు. ఒక ఆహ్లాదకరమైన విద్యాబోధన వాతావరణం ఏర్పడుతుందనే ఉద్దేశంతో, ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టాము.

దానికి తోడు హైస్కూల్స్‌లోనే కేవలం ఇంగ్లీషు టీచర్లు ఉన్నారు గాని, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో లేరు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ఎక్కడ కూడా up-gradation permission ఇవ్వడం లేదని గౌరవ సభ్యులు పి.సుధాకర్ రెడ్డిగారు అన్నారు. Up-gradation has to be done on the

scientific basis. ఇష్టాను సారముగా.. ఏదో..రాజకీయ లబ్ధికోసమో, లేదా ఒకటీ రెడు గ్రామాలలోని ప్రజలను మెచ్చుకోవాలనే ఉద్దేశంతోనో, మెప్పుపొందాలనే ఉద్దేశంతోనో అప్‌గ్రెడేషన్ చేయకూడదు. on the needy basis, yes in this village upgradation is needed అని అక్కడ ఉంటే, అప్‌గ్రేడేషన్ తప్పకుండా చేస్తాము. ఇష్టానుసారంగా, అశాస్త్రీయంగా అప్‌గ్రెడేషన్ చేసుకుంటూ పోతే ఇబ్బందులు పడతాము.

మరొక విచిత్రమైన సంగతి ఏమిటంటే, సుమారు రాష్ట్రంలో ఉన్న 189 అప్పర్ ప్రైమరీ సెక్షన్లలలోని 6వ తరగతులలో జీరో ఎన్‌రోల్‌మెంట్, ఒకటి నుంచి ఐదు స్ట్రెంత్ ఉన్న, 6వ తరగతులు సుమారు 500 సెక్షన్లు. అంటే, సగటున 10 మంది పిల్లలు ఉన్న 6వ తరగతి సెక్షన్లు 2 వేల పైచిలుకు ఉన్నాయి. పిల్లలు ఉంటే టీచర్లు లేరు, టీచర్లు ఉంటే పిల్లలు లేరు. ఈ వ్యవస్థను బాగుపరచాలి. ఈ వ్యవస్థలోకి ఏ పిల్లలు వస్తున్నారంటే, మన పిల్లలు వస్తున్నారు. దళితులు, బి.సిలు, పేదవారు, రెండు పూటలా అన్నం దొరకని కుటుంబాల పిల్లలు వస్తున్నారు. వాళ్లకు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, constitution లో enshrined అయి ఉన్నది. క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలి, సంపూర్ణ ఎడ్యుకేషన్ ఇవ్వాలి. ఈ ప్రపంచీకరణలో ధీటుగా వారు ఎదగడానికి, ఇంగ్లీషు మాధ్యమంలో బోధన ఇవ్వాలి. This Government is committed, definitely 6,500 స్కూల్స్ విషయంలో కల కనాలంటే, సత్తా ఉండాలి. దానిని ఆచరణలోకి తీసుకురావాలంటే, ధైర్యం ఉండాలి. ఈ ప్రభుత్వం ఆలోచన సత్తా ఉన్న ప్రభుతం. ధైర్యంగా ఆచరణలోకి తీసుకువచ్చే సత్తా ఉన్న ప్రభుత్వమని సభా ముఖంగా తెలియజేస్తూ, ఇంకా గౌరవ సభ్యులు ఏదైనా క్లారిఫికేషన్ కావాలంటే అడగవలసినదిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సుధీర్ఘంగా జవాబు చెప్పారు. విద్యారంగం చాలా బ్రంహ్మాండంగా ఉందని చెప్పారు.

మిష్టర్ ఛైర్మన్: మీకు తెలిసిందే చెప్పారు.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఒప్పుకుంటున్నాము. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం బడ్జెట్ విషయంలో బ్రంహ్మాండంగా ఇచ్చారు. మేము టీచర్ల అప్రెంటీస్‌షిప్ విధానం గురించి క్లారిఫికేషన్ అడిగాము, దానికి మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు. పండితుల అప్‌గ్రెడేషన్ గురించి క్లారిఫికేషన్ ఇవ్వలేదు. రెండు నోషనల్ ఇంక్రిమెంట్ల గురించి క్లారిఫికేషన్ ఇవ్వలేదు. ఈరోజు విద్యారంగం నేను ప్రస్తావించిన పాయింట్ల మీద ఆధారపడి ఉంది. సర్వీసు రూల్స్ గురించి మంత్రిగారు చెప్పలేదు. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, సర్వీసు రూల్స్‌ను బట్టి రాష్ట్ర ప్రభుత్వం యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉందని నేను తెలియజేస్తున్నాను. ప్రస్తుతం, మూడున్నర లక్షల మంది సర్వీసు రూల్స్ కొరకు తాపత్రయపడుతున్నారు. ప్రమోషన్స్ లేవు, బదిలీలు లేవు, రిక్రూట్‌మెంట్స్ లేవు, కాబట్టి, ఏకీకృత సర్వీస్ రూల్స్ కచ్చితంగా రావాలి, దాని గురించి ప్రయత్నం చేయాలి.

శ్రీ సి.దామోదర రాజనరసింహ: అధ్యక్షా, సభ్యులు శ్రీ బి.మోహన్ రెడ్డిగారి ఆవేదన నాకు అర్థమైయ్యింది. ఏకీకృత సర్వీస్ రూల్స్ అంశం చాలా ముఖ్యమైన అంశం, నేను మరచిపోయాను, సభ్యులు శ్రీ బి.మోహన్ రెడ్డిగారు మా దృష్టికి తీసుకువచ్చారు. దాని గురించి ప్రభుత్వం స్పందిస్తుంది.

ఏకీకృత సర్వీస్ నిబంధన అనేది, సుమారు 2 లక్షల పైచిలుకు పంచాయితీ రాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంబంధించినది. ఈ గొడవ, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లది, తరువాత పంచాయితీ రాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న టీచర్లది. గతంలో యాక్ట్ చేయడం జరిగింది. ఆ యాక్ట్‌ని కోర్టులో ఛాలెంజ్ చేయడం జరిగింది. యాక్ట్‌లోని కొన్ని అంశాలను రద్దు చేస్తూ, కోర్టు తీర్పు ఇచ్చింది. తదుపరి, సుప్రీం కోర్టులో యస్‌ఎల్‌పి ఫైల్ చేయడం జరిగింది. తరువాత, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండ బట్టే, ప్రపోజల్స్ కేంద్రానికి పంపడం జరిగింది. హోం మినిస్ట్రీ క్లియర్ చేసింది, లా మినిస్ట్రీ క్లియర్ చేసింది, హెచ్‌ఆర్‌డి క్లియర్ చేసింది. పి.ఎం ఆఫీసు క్లియర్ చేసిన తరువత, రాష్ట్రపతికి వెళ్లింది. ఏ కారణాల వల్ల తిరిగి వచ్చిందో అనే అంశం నేను ప్రస్తావించదలచుకోలేదు. కాని, కొన్ని సందేహాలను రాష్ట్రపతి గారు క్వరీవేసి పంపించారు. దానిని మళ్లీ అన్సర్‌చేసి, లా డిపార్ట్‌మెంట్, హోం మినిస్ట్రీకి పంపించాము. మనము రిటైర్డ్ సుప్రీం కోర్ట్ ఛీఫ్ జస్టీస్ యొక్క ఒపీనియన్ తీసుకుందామనే గౌరవ సభ్యుల సూచనల మేరకు, దానికి కూడా ప్రభుత్వం అంగీకరించి వారి ఒపీనియన్ కూడా తీసుకొని, లా డిపార్ట్‌మెంట్‌కి పంపించడం జరిగింది.

మ.1.20

కాని బేసికల్లీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది, కమిట్‌మెంటు ఉంది, సమానంగా అందరు టీచర్లకు పదోన్నతులు రావాలని ఒక పట్టుదల ప్రభుత్వానికి ఉన్నది కాని ఏదో విస్మరిస్తున్నారన్నది కాదు . గౌరవ సభ్యులు సుబ్బారెడ్డి గారు చెప్పారు ఈ ప్రభుత్వాలు ఏ విధంగా పోతున్నాయి. అధ్యక్షా, this government has talented,intelligent and committed officers. ఒక వ్యవస్థ అనేది ఒక వ్యక్తి మీద ఆధారపడి నడవదు . ఇది ఒక నిరంతర ప్రక్రియ అధ్యక్షా . I am not permanent here but the system is permanent here. అటువంటప్పుడు ఈ సిస్టంలో మన అధికారుల మీద మనకు విశ్వాసం ఉండాలి . అయితే మన గోల్ ఏమిటంటే ఈ సర్వీస్‌ను మనం సాధించాలి . కాని ఫలానా వ్యక్తి పని చేయడంలేదు, ఫలానా వ్యక్తి వ్యతిరేకం ఉన్నాడు అంటే ఇవి ముఖ్యమంత్రి గారి ఆదేశాలు అధ్యక్షా. ముఖ్యమంత్రి గారి ఆదేశాలను ఎవరూ విస్మరించడానికి వీలు లేదు . ఈరోజు ప్రభుత్వంలో ఒక పాలసీ ఉన్నది అది ఏమిటంటే ఏకీకృత సర్వీస్ రూల్స్ పెట్టి పంచాయతీరాజ్ టీచర్లకు వర్తింపజేయాలి, సమానంగా అందరికి ప్రమోషన్ అవకాశాలు కల్పించాలి . ఈ ఫైల్ 'లా' డిపార్టుమెంటులో ఉంది . ప్రభుత్వం తప్పకుండా దీని మీద చొరవ తీసుకుంటుంది అధ్యక్షా . ఇకపోతే అప్రెంటిషిప్ వ్యవస్థ అనేది 1994 లో ప్రవేశపెట్టారు . గత 1994 నుంచి ఈనాటి వరకు (అంటే పద్నాలుగు సంవత్సరాలు అవుతుంది) సుమారు 1,48,000 వేల మంది టీచర్లు 1994 నుంచి నియమించబడ్డారు . వీళ్లకు సంబంధించిన రెండు సంవత్సరాల అప్రెంటిషిప్ సర్వీసును పెన్షన్‌కు వర్తింపచేయాలనే కోరిక, వాంఛ టీచర్లకు ఉంది . దీనికి సంబంధించిన ఇష్యూ ప్రభుత్వ పరిశీలనలో ఉంది . సమయానుకూలంగా పరిశీలించిన తర్వాత అప్రెంటిషిప్ వ్యవస్థపైన ప్రభుత్వం తగు న్యాయం చేస్తుందని సభా ముఖంగా మీకు తెలియజేస్తున్నాను .

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఏ డిపార్టుమెంటులో లేనటువంటి విధానాన్ని మా టీచర్ల దాంట్లో మాత్రమే అప్రెంటిషిప్ విధానం పెడితే రూ.1200/-, రూ.1500/- లకే M.A., M.Ed చేసిన వాళ్లు పని చేస్తున్నారు .

(అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, చాలా విషయాలు ఉన్నాయి, అన్నీ నేను అడగను . మిగిలినవి మా వాళ్లు అడుగుతారు . నేను సూటిగా మంత్రిగారిని అడిగేది 1980 తర్వాత అప్‌గ్రేడ్ అయిన హైస్కూళ్లలో సబ్జెక్ట్ టీచర్లు కాని హెడ్‌మాస్టర్స్ కాని దాదాపు నాలుగు వేల స్కూళ్లకు ఇప్పటి వరకు మంజూరు చేయలేదు . అలాగే ఈ మధ్య ఇంగ్లీష్ పెట్టిన సందర్భంలో కూడా మంజూరు చేయలేదు . ఈ సంవత్సరం కనీసం వాళ్లకు విద్యా వాలంటీర్లను కూడా లేకుండా చేశారు . ఖాళీలు భర్తీ చేయడానికి సాంక్షన్డ్ పోస్టులు ఉంటేనే భర్తీ చేస్తామన్నారు . అందువల్ల ఇప్పుడు అక్కడ విద్యా వాలంటీర్లు లేరు, సబ్జెక్ట్ టీచర్లు లేరు . అందువల్ల హైస్కూళ్లలో మొన్నటి వరకు సెంట్ పర్సెంట్ వచ్చిన పరిస్థితి నుంచి ఒక్క టీచర్‌తో కూడా నడుస్తున్నటువంటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని గతంలో యాభై ఏళ్ల నుంచి ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి జిల్లా పరిషత్‌లో అప్‌గ్రేడ్ అయిన వాళ్లకు హెడ్ మాస్టర్‌ను మరియు మిగిలిన స్టాఫ్‌ను ఇచ్చేటటువంటి అలవాటు ఉంది . ఆ సంప్రదాయం ప్రకారం సక్సెస్ స్కూళ్లను గురించి నేను మాట్లాడటం లేదు . సక్సెస్ స్కూళ్లు మంచివే కాని సెంట్రల్ గైడ్‌లైన్స్ లేవు, స్టేట్ గైడ్‌లైన్స్ లేవు అని మీరే చెప్పారు . నాలుగు వేల హైస్కూళ్లలో సబ్జెక్ట్ టీచర్లను ఎప్పుడు నియమిస్తారో మీరు సూటిగా చెప్పండి .

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు అన్ని విషయాలు చెబుతూ సర్వీస్ రూల్స్ గురించి ఒక పాయింట్ రైజ్ చేశారు . నేను మీద్వారా వారిని సూటిగా అడుగుతున్నాను మేము వెళ్లి గౌరవ ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేసుకొని లెటర్ ఇస్తే దాని మీద అడ్వకేట్ జనరల్ యొక్క అభిప్రాయం, సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి యొక్క అభిప్రాయంతో ఈ ఫైల్ పంపితే తప్పకుండా ఫలితం జరుగుతుందని చెప్పి ఆ ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టి పంపించారు . నేను సూటిగా అడుగుతున్నాను ఎవరి మీద మాకు వ్యక్తిగతంగా కక్ష లేదు మరియు ఎవరో ఏమో చేస్తున్నారని కాదు . దానికి సంబంధించి ఫైల్‌ను యథాతథంగా ఆ అభిప్రాయాలతో పంపడానికి ముఖ్యమంత్రి గారి నుండి వచ్చిన ఆదేశాల మేరకు పంపడానికి నిర్ణయం తీసుకునే దాని మీద మేము ఫైల్ విద్యాశాఖ మంత్రిగారి దగ్గర పెట్టమన్నాం . ఆ ఫైల్‌లో ఎందుకు తప్పులు పంపారు? తప్పులు పంపినందు వలన ఒక స్టేట్‌మెంటు కూడా రావడం జరిగింది . ఉపాధ్యాయ సంఘాలు అత్యుత్సాహంతో అక్కడికి వెళ్లి చేశారు అన్న స్టేట్‌మెంటు కూడా వచ్చింది . అందరూ రావాలనే కోరికతోనే అక్కడికి వెళ్లాం తప్ప రాష్ట్రపతి దగ్గర అత్యుత్సాహం ప్రదర్శించింది ఏమీ లేదు . కాని మనం పంపిన ఫైల్‌లో తప్పులు దొర్లినాయి . మేము ప్రత్యక్షంగా తప్పులు చూపిస్తాం మరి విద్యాశాఖ మంత్రిగారు ఫైల్ తమ సమక్షంలో పెట్టుకోవలసిందిగా నేను వారిని కోరుతూ ఎమ్మెల్సీని పిలిపించి ఆ ఫైల్ చూపిస్తే ఎక్కడ తప్పులు జరిగింది మన డిపార్టుమెంటు నుంచి ఏరోజు ఫైల్‌లో తప్పులు పంపించారు అనేది మేము స్పష్టంగా చూపించడానికి సిద్ధంగా ఉన్నాం . నేను దాన్ని మాత్రమే అడిగాను తప్ప ఎవరి మీద మాకు కక్ష అవసరం లేదు అధ్యక్షా . మాకు సర్వీస్ రూల్స్ కావాలనేదే మా మెయిన్ డిమాండు . మా ముఖ్యమంత్రి గారితో సంతకం పెట్టి ఎమ్మెల్సీలుగా మేము ఇచ్చిన ప్రాతినిధ్యం ప్రకారం మీరు అక్కడి నుంచి పంపేటటువంటి చర్య తీసుకుంటారా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, నేను టీచర్ల గొడవల్లోకి వెళ్లదల్చుకోలేదు . ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషన్ సిస్టం గురించి తమిళనాడు ఎడ్యుకేషన్ సిస్టం గురించి ఈ మధ్య ఇండియన్

ఎక్స్‌ప్రెస్‌లో చాలా వివరమైనటువంటి కథనం వచ్చింది . తమిళనాడు విద్యా వ్యవస్థను మన విద్యా వ్యవస్థతో పోల్చుకుని అక్కడ ఏముందో ఇక్కడ ఏం లేదో, ఇక్కడ ఏముందో అక్కడ ఏం లేదో పోల్చుకుని చూసి ఒక చిన్న expert committee ని పెట్టి చేయండి . అప్పుడు మనం కూడా రెండవ స్థానంలోకి వస్తాం . తమిళనాడు రెండవ స్థానంలో ఉంటే మనం పద్దెనిమిదవ స్థానంలో ఉన్నాం అనే దాన్ని గుర్తు పెట్టుకోవడానికి ప్రయత్నం చేయాలి . రెండవది ఇదే ప్రభుత్వం పాఠశాలల్లో దత్తతా కార్యక్రమాన్ని చేపట్టింది . తమ గ్రామంలో NRI లు కాని దాతలు కాని చదువుకొని ఉంటే ఆ యొక్క స్కూళ్లకు విరాళాలు ఇవ్వమని అడిగింది, ఎంత డబ్బులు వచ్చాయో తెలియదు . ఒక్క రూపాయను కూడా దాతల ద్వారా వచ్చిన డబ్బును ఆ స్కూళ్లకు ఇప్పటిదాకా ఇవ్వలేదు . ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు కనుక చెబుతున్నాను మూడు సంవత్సరాలు గడిచాయి . దాతలు ఆ యొక్క సూళ్ల కొరకు డబ్బులు ఇచ్చారు . ఒక్క రూపాయి కూడా ఆ స్కూళ్లకు ఇప్పటి వరకు చేరలేదు . ఆ డబ్బు ఎక్కడ ఉందో, ఆ డబ్బును దయ ఉంచి ఆ స్కూళ్లకు చేరేటట్లుగా చూడమని చెప్పి నేను కోరుతున్నాను. ఈ స్కూళ్లు తెరిచిన తర్వాత అన్ని హైస్కూళ్లలో మైనారిటీ పిల్లలకు స్కాలర్‌షిప్పులు రూ.600/-, రూ.900/- ఇచ్చారు . SC, ST పిల్లలకు కూడా స్కాలర్‌షిప్పులను హైస్కూల్ లెవల్స్‌లో ఇప్పించడానికి మీరు పూనుకుంటారా అని అడుగుతున్నాను . ఇంకొకటి మీరు CBSC సిలబస్ ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్న పిల్లలకు plus 2 పెడతామని చెప్పారు, సంతోషం . మీ లెక్క ప్రకారమే తెలుగు మీడియంలో చదువుకున్న పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్న పిల్లలకంటే రెండింతలు ఎక్కువ. అందువల్ల తెలుగు మీడియంలో చదుకున్నటువంటి పిల్లలకు కూడా plus 2 పెడతారా? పెట్టమని నేను అడుగుతున్నాను .

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, రిజర్వేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రాజెక్టు క్రింద 6,500 హైస్కూల్స్‌కు కూడా కంప్యూటరీకరణ చేయడం కోసం, already కొన్ని హైస్కూల్స్ చేశారు, కొన్ని దశల వారీగా అన్నీ చేస్తామన్నారు . కాని ఉన్నత పాఠశాలలో కరెంట్ అనేది చాలా ఇబ్బందిగా ఉంటుంది . కరెంట్ విద్యుదీకరణ చేయడం ఒకటి . ఉచిత కరెంట్ ఎలాగూ గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఇస్తున్నారు . మరి ప్రాథమిక పాఠశాలలకు కూడా ఉచితంగా కరెంటు ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వం ద్వారా చేయవలసిందిగా కోరుకుంటున్నాం . అదే విధంగా ప్లాన్ ఆఫ్ సెక్షన్స్ సక్సెస్ స్కూల్స్‌లో ఏదైతే ఇంగ్లీష్ మీడియం ప్రారంభిస్తున్నారో దానికి విల్లింగ్ ఉన్న ఉపాధ్యాయుల నుంచి రిప్రజెంటేషన్స్ తీసుకొని వాళ్లకే అవకాశం ఇచ్చినట్లైతే ఇంకా ఉత్సాహంగా పని చేయడానికి అవకాశం ఉంటుంది . అంతే కాని జి.ఓ.నెం . 76 ద్వారా యు.పి స్కూల్స్‌ను మెర్జ్ చేయడం ద్వారా అలాగే జి.ఓ.నెం . 86 ద్వారా ఒక ఉపాధ్యాయున్నే నలభై మంది ఉన్నచోట ఉంచి మిగతా వాళ్లను డిప్యుటేషన్ వేయడం ద్వారా మళ్లీ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది ఉపాధ్యాయులు అయ్యారని చెప్పి తేది . 19.9.1973 రిఫరెన్స్ ద్వారా మళ్లీ ఆ స్కూల్ నుంచి వేరే స్కూల్‌కు డిప్యుటేషన్ వేయడం వంటి గందరగోళ పరిస్థితి కాకుండా ఉపాధ్యాయుల దగ్గర నుంచి విల్లింగ్ ఉన్న వారి దగ్గర, DEO దగ్గర విల్లింగ్ తీసుకుని వాళ్లను వేసినట్లైతే మంచి ఫలితాలు వస్తాయని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి సూచిస్తున్నాను అధ్యక్షా.

- మ. 1.30.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకానికి గత ఆరు సంవత్సరాల నుండి నేటి వరకు మొదటి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు భోజనం పెడుతూ వస్తూన్నాం. అక్టోబర్ 2007 నుండి ఆరవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు రాష్ట్రంలోని 737 వెనుకబడినటువంటి మండలాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఆ పథకానికి కేంద్ర ప్రభుత్వం బియ్యం మంజూరు చేయాలనేటటువంటి విషయాన్ని గతంలో సభలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ, ఇంతవరకు ఆరవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం లేదు. ఏలాగు ఇప్పుడు మనం నిర్ణయం తీసుకున్నాం కాబట్టి, ఇప్పటి నుండైనా వచ్చే అక్టోబర్ మాసం నుండి ఆ పథకాన్ని ఒక వేళ అమలు చేసినట్లైతే, ఇప్పుడున్నటువంటి విధానం మాదిరిగా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకే అప్పజెప్పినట్లైతే మాత్రం, రోజు విందు భోజనం మాదిరిగానే తయారవుతుంది, కానీ అది సాధ్యమయ్యే పని కాదు. అందు కొరకు ఎవరైతే స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకొస్తారో, ఆ ముందుకొచ్చేటటువంటి సంస్థలకు ఇస్తే బాగుంటుంది. ఉదాహరణకు తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా కాని, ఇతర సంస్థల ద్వారా గాని చేసినట్లైతే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను. అట్లాగే సంక్షేమ శాఖలోని ప్రతి ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను సక్రమంగా చెల్లించడం లేదు. ఈ విషయమై గౌరవ సంక్షేమ శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాం. అటువంటి స్కాలర్‌షిప్పులను అన్ని పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులకు ఇస్తున్నాం, ఎంత మంది హాస్టల్స్ వుంటున్నారో సభకు ఒక నివేదిక ఇవ్వవల్సిందిగా కోరుతున్నాం.

శ్రీ బి.కమలాకర్ రావు : అధ్యక్షా, ఒక్క నిమిషం మాట్లాడడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రాథమిక పాఠశాలల్లో టీచర్ల నియామకంలో మహిళా టీచర్ల నియామకానికి ప్రాధాన్యత ఇచ్చినట్లైతే మంచి ఫలితాలుంటాయని శాస్త్రీయంగా తెలిసింది. 50% లేడి టీచర్ల నియామకాన్ని ప్రైమరీ స్కూల్స్‌లో ప్రభుత్వం అమలు చేయాలి. రెండవది బి.ఎడ్, యం.ఎడ్ నిబంధన హయ్యర్, సెకండరీ స్కూల్స్‌కు వుంది గాని ప్రైమరీ స్కూల్ పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు సోషియాలజీలో, సైకాలజీలో ట్రైనింగ్ వుంటే బాగుంటుందని నేను మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

(శ్రీ చుక్కా రామయ్య గారు మాట్లాడబోగా )

మిస్టర్ ఛైర్మన్ : రామయ్య గారు కూర్చోండి. మీరు ఎప్పుడూ విద్య గురించి మాట్లాడుతుంటారు కదా. Your suggestions are always there.

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ : అధ్యక్షా, పెద్దలు శ్రీ చుక్కా రామయ్య గారు చెప్పబోయే సలహాలు, సూచనలను నేను గ్రహించాను. వాటిపై నేను క్షుణ్ణంగా సమాధానం చెప్పగలను. ఇంకనూ వారికి సందేహం వున్నచో వాటిని మా దృష్టికి తీసుకురావచ్చు. గౌరవ సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రమణ్యం గారు మంచి సలహా ఇచ్చారు. ఏమిటంటే తమిళనాడులో ఏ రకమైన విద్యా వ్యవస్థ వున్నది. ఆ రాష్ట్ర విద్యా వ్యవస్థతో మన రాష్ట్ర విద్యా వ్యవస్థను పోల్చినట్లైతే, తమిళనాడు రెండవ స్థానంలో వుంటే మనం దేశంలో పద్దెనిమిదవ స్థానంలో వున్నాం. ఒక కమిటీని వేసి దానిపై అధ్యయనం

చేయాలనేటటువంటి చక్కని సూచన వారు చేయడం జరిగింది. ప్రభుత్వం ఒక కమిటిని వేసి ప్రాథమిక విద్య పరంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలి ? ఏ చర్యల వల్ల ఈ వ్యవస్థ బాగుపడుతుందనే ఆలోచనతో ప్రభుత్వం త్వరలో ఒక కమిటి వేసి, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో విద్యా వ్యవస్థ ఎలా వుందనే విషయమ్మై, ఇంకా మనం వారి గురించి ఏమి నేర్చుకోవాలనేటటువంటి ప్లస్ పాయింట్స్‌ను అధ్యయనం చేసి, ఇక్కడ వాటని ఆచరించే విషయమ్మై ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. రెండవ విషయానికొస్తే, పెద్దలు శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి గారు తదితర పెద్దలు మరియు నిష్ణాతులు మాట్లాడుతూ, అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ తీసుకోవాలి, రెండవ ఒపీనియన్‌ను రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి గారి ద్వారా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఆ సూచనను అంగీకరించడానికి గాని, ఇంకా ఇతర న్యాయ శాస్త్ర నిపుణుల సూచనను తీసుకోవడానికి గాని, ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు, దానికి సిద్ధంగా వుందని నేను తెలియజేస్తున్నాను. కానీ విచిత్రమైన, వాస్తవమైన విషయమేమిటంటే, no two opinions are same with regard to law. (సభలో నవ్వులు ) No two opinions are same with regard to law or interpretation of the Law. So, ultimately the aim of the Government is to see that we have to achieve the Common Service Rules. మూడు ఒపీనియన్స్ తీసుకుని మనం లా డిపార్టుమెంటుకు ఫైల్ పంపించిస్తే, వారు, we have sent three opinions. All the three opinions are contradictory to each other. What are you supposed to do? అంటే ప్రభుత్వ పరిస్థితి ఏమిటని కొద్దిగా ఆలోచించాల్సి వుంటుంది. Therefore, whenever you advise, the advice should be practical advice and through that practical only we should achieve the goal. అదే రకంగా శ్రీ జి.శ్రీనివాసులు నాయుడు గారు, శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి గారు మధ్యాహ్న భోజన పథకంపై మాట్లాడుతూ యన్.జి.ఓ. వ్యవస్థకు ఆ పథకాన్ని అప్పజెప్పాలి అన్నారు. ఎందుకంటే హైస్కూల్ అంటే సంఖ్య బాగుంటుంది. క్వాలిటి, క్వాంటిటి మెయింటెనెన్స్ చేయాలనేటటువంటి సలహా ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడైనా వున్నటువంటి ఏ యన్.జి.వో. వ్యవస్థే గాని, ఇస్కాన్ వ్యవస్థే గాని, నాంధియే గాని, ఏ వ్యవస్థ ఇవ్వాలని ముందుకు వచ్చినా, ప్రభుత్వం ఖచ్చితంగా వారికి ప్రోత్సాహం ఇస్తుందని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. Ultimately, the aim of the Government is to see that every school going child gets nutritious and quantity food with quality. ఆ దిశలో ప్రభుత్వం నిర్ణయం తీసుకునేందుకు పయనిస్తుందని సభాముఖంగా మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంక పెద్దలు శ్రీ దాచూరి రామిరెడ్డి గారు వారి జిల్లాలో స్కూల్ టీచర్ల కొరత వుందని తెలియజేశారు. ఆ విషయంపై కూడా త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని సభాముఖంగా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: The House is adjourned to meet again today at 4.30 P.M.

**(THEN THE HOUSE WAS ADJOURNED AT 1.36 P.M. TO MEET AGAIN AT 04.30 P.M. i.e, THE 01st DAY OF SEPTEMBER, 2008).**

సా. **4.30**

**(సభ సాయంత్రం 4.30 గంటలకు తిరిగి సమావేశమయింది.గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

MR. CHAIRMAN : Now, we will take up the Bills. (Addressing Sri R. Chenga Reddy, Minister for Law and Courts, Tehcnical Education and ITIs, Higher and Intermediate Education) Minister Garu, you can take up the bills 4 and 5 together, so that Members can offer their views on both the bills.

**ప్రభుత్వ బిల్లులు**

1. 2008, జవహర్‌లాల్ నెహ్రూ (వాస్తు శిల్ప శాస్త్ర మరియు లలిత కళల విశ్వవిద్యాలయ బిల్లు.

(2008 సం.పు ఎల్.సి. బిల్లు నెం.4)

2. 2008, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ బిల్లు.

(2008 సం.పు ఎల్.సి. బిల్లు నెం.5)

SRI R. CHENGA REDDY (న్యాయ శాఖ మంత్రి) : Sir, I beg to move:

"That the following bills may be taken into Consideration."

1) The Jawharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008.

2) The Jawaharlal Nehru Technological Universities Bill, 2008.

MR. CHAIRMAN : Motion moved. Now, discussion on the bill.

**శ్రీ ఆర్.చెంగారెడ్డిః** అధ్యక్షా, మొదటి బిల్లు . Sir, the Government of Andhra Pradesh has established the Jawaharlal Technological University in the year 1972 through a legislation (Act No.16 of 1972) with an object to enhance education opportunities in Engineering, Technology, Architecture and Fine Arts. This University has been promoting teaching, learning and researches in the relevant fields by organizing various programmmes.

Sir, the subject of Fine Arts and Architecture is a specialized and growing area which needs for setting up of a separate University for Architecture and Fine Arts to train the human resources in the field of Architecture, Urban Planning, Building Services, Interior Design, Environmental Planning, Sculpture, Animation, Film Autography, Graphic, Visualization and Planning etc. దీని ఉద్దేశం ఎడ్యుకేషనల్ ఆపర్చునిటీస్ పెంచటం. అందుకోసమే ప్రభుత్వం దీనికి ఒక ప్రత్యేకమైన రూపకల్పన

చేయాలన్నఉద్దేశంతో జవహర్‌లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి తీసివేసి జవహర్‌లాల్ నెహ్రు ఆర్కిటెక్చర్ యూనివర్సిటీగా సెపరేట్ చేయడం జరిగింది. ఆ సమయంలో లెజిస్లేచర్ సెషన్‌లో లేనందువల్ల అప్పుడుఆర్డినెన్స్ తీసుకురావడం జరిగినందున ఇప్పుడు బిల్లు ప్రవేశపెట్టడం జంరిగింది. అదేవిధంగా రెండవ బిల్లుకు సంబంధించి ముందు చెప్పినట్లుగా జవహర్‌లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ 1972లో స్థాపరించబడి ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్‌లో విద్యావకాశాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఇంజనీరింగ్ కాలేజీలు ఎక్కువగా వుండడం వల్ల, అంటే దగ్గర దగ్గరగా 652 కాలేజీలుండడం వల్ల అడ్మినిస్ట్రేటివ్‌వయబిలిటీ వుండదని, పరిపాలన బాగా సాగడానికి, మానిటరింగ్ చేయడానికి దానినిహైదరాబాదు, కాకినాడ, అనంతపురం మూడు యూనివర్సిటీలుగా చేయడం జరిగింది.హైపవర్ ఆంధ్రప్రదేశ్‌ను కాన్‌స్టిట్యూట్ చేసి న్యూ యూనివర్సిటీస్ అవసరమని భావించి అఫీలియేటెడ్ కాలేజీలను ఒక్కొక్క యూనివర్సిటీ నుంచి తగ్గించి, మిగతా యూనివర్సిటీకి దానిని జతపరచి టెక్నలాజికల్‌యూనివర్సిటీని ఒకొక్కరీజియన్‌కు సంబంధించి పెట్టడం జరిగింది. ఇంతకుముందు చెప్పినట్లు Government therefore, decided to trifurcate the Jawaharlal Nehru Technological University and set up new Technological Universities at Hyderabad, Kakinada and Anathapur. అంతే కాదు అధ్యక్షా, తమిళనాడు రాష్ట్రంలో అన్నా యూనివర్సిటీని కూడా నాలుగు యూనివర్సిటీలుగా చేయడం జరిగింది. జవహర్‌లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ ఏదైతే వుందో అది భారతదేశంలోనే 20, 22 రేటింగ్‌లో రావడం మన ఆంధ్ర ప్రదేశ్‌కే గర్వకారణం. ఇంకా దీని వయబిలిటీని, పరిపాలనను సులభతరం చేయడం కోసం మూడు భాగాలుగా చేయడం జరిగింది. దీనిలో వైస్ ఛాన్స్‌లర్‌ను సెర్చ్ కమిటీ లేకుండా గవర్నర్ గారు అపాయింట్‌చేయడం జరుగుతుంది. టీచర్స్‌ను, ఎంప్లాయీస్‌ను సీనియారిటీ ప్రాతిపదికన నియమించడం జరుగుతుంది. ఫండ్స్ డివిజన్ కూడా దామాషా ప్రకారం చేయడం జరుగుతుంది. అందుకనే ఈ మూడు యూనివర్సిటీలను ప్రతిష్ఠాకరంగా , ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక మోడల్‌గా , ఇంకా దేశంలోనే జవహర్‌లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీకి పేరు ప్రఖ్యాతులు సాధించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది. కౌన్సిల్ అప్పుడు సెషన్‌లో లేదు కాబట్టి ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగినందువల్ల ఇప్పుడుబిల్లును ప్రవేశపెట్టడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్ర రావుః సార్, జవహర్‌లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ, అదేవిధంగా ఆర్కిటెక్చర్ అండ్‌ఫైనార్ట్స్ యూనివర్సిటీకి సంబంధించిన రెండు బిల్లులు ప్రవేశపెట్టారు. కాబట్టి రెండింటిని కలిపి మనం మాట్లాడవచ్చు. బిల్ నెంబర్స్ నాలుగు మరియు ఐదు విషయానికి వస్తే ....... జవహర్‌లాల్ నెహ్రు టెక్నలాజికల్‌యూనివర్సిటీ ఇంతవరకు ఆంధ్ర ప్రదేశ్‌లోనే చాలా ప్రిస్టేజియస్ యూనివర్సిటీగా నడుపబడుతున్నది. ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు 500 పైచిలుకు ఇంజనీరింగ్ కాలేజీలు రావడం అంటే భారతదేశంలోనే హయ్యస్ట్ నంబరాఫ్ ఇంజనీరింగ్ కాలేజీలు ఇక్కడ రావటం వల్ల దీని పరిపాలనా సౌలభ్యం కోసం మూడు యూనివర్సిటీలుగా విభజించడమన్నది ఆహ్వానించదగ్గదే.

**సా. 4.40**

కానీ ఏ స్టాండర్డ్స్ అయితే జేఎన్‌టీయు మెయిన్‌టైన్ చేసిందో అదే స్టాండర్డ్సన్, విడిపోయిన తరువాత ఏర్పడిన యూనివర్సిటీలు కూడా మెయిన్‌టైన్ చేసే పరిస్థితి తీసుకురావాలి. Architecture

and fine arts university ఒకదానిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఇది ఒక భాగంగా ఉండేది. సపరేట్‌గా నెలకొల్పడమనే ఉద్దేశ్యమయితే మంచిదే, అయితే అంత వర్క్ లోడ్ ఉంటుందా అన్నది సందేహం. ఆర్కిటెక్టర్ అన్నది నిజంగా సివిల్ ఇంజనీరింగ్‌లో ఒక సబ్జెక్టుగా ఉండేది. ఇంజనీరింగ్ కాలేజీలలో సివిల్‌తోబాటుగా ఆర్కిటెక్చర్‌ను కూడా ఒక సబ్జెక్ట్‌గా ఇన్ కార్పొరేట్ చేసి ఉన్నట్లయితే మరింత బాగుండేది. ఇంతకు ముందు మంత్రిగారు ఫైన్ ఆర్ట్స్‌ను డిఫైన్ చేశారు. కానీ ఫైన్ ఆర్ట్స్ లెక్కలేదు, చాలా ఉన్నాయి. లలిత కళలను ప్రోత్సహించడం అనే ప్రభుత్వ ఉద్దేశ్యం ఏదైతే ఉందో అది మంచిదే కానీ, తెలుగు విశ్వవిద్యాలయం ఏదైతే ఉందో అది కూడా తెలుగు సంస్కృతి, తెలుగు సాహిత్యం, లలిత కళల ప్రోత్సాహం కోసం ఏర్పాటు చేయబడింది. తెలుగు సంస్కృతి వికాసం కోసం, లలిత కళల వికాసం కోసం ఆనాడు ఎన్.టి.రామారావుగారు ఏర్పాటు చేయడం జరిగింది. అందుచేత ఈ రెండు విశ్వవిద్యాలయాలకు వాటి aims & objectivesలోగానీ, ఫంక్షనింగ్‌లోగానీ క్లాష్ లేకుండా చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? వాళ్ళు ఏవైతే సబ్జెక్టులు పెట్టారో, అవే సబ్జెక్టులు వీటిల్లో ఉండే పరిస్థితి వస్తుందా? వీటన్నింటినీ కూడా స్టడీ చేయవలసిన అవసరం ఉంది. నిజంగా ఈ లలిత కళలను ప్రోత్సహించాలనే అభిప్రాయం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండడం చాలా ఆహ్వానించతగ్గ పరిణామం అయినప్పటికీ, ఈ రెండు విశ్వవిద్యాలయాల తాలూకు అవసరం ఉన్నదా అన్నది సందేహం. ఏది ఏమైనా పెట్టారు కాబట్టి తెలుగు విశ్వవిద్యాలయం తాలూకు మేనేజ్‌మెంట్‌ను, దీనికి సంబంధించినటువంటి మేనేజ్‌మెంట్‌ను కో-ఆర్డినేట్ చేసేలా, ఈ రెండింటికీ క్లాష్ లేకుండా ఉండే విధంగా కోర్సెస్ ఏ రకంగా డిజైన్ చేస్తే బాగుంటుందో ఒకసారి ప్రభుత్వం ఆలోచించి, అవసరమైతే వాటి యాక్టివిటీస్‌కు క్లాష్ లేకుండా యాక్ట్‌లోనే సరైన సవరణలు తీసుకువచ్చి పొందుపరిస్తే భవిష్యత్తులో బాగుంటుందని నా అభిప్రాయం సర్.

అధ్యక్షా, సామాజిక న్యాయం అన్నది ఈరోజు వచ్చింది, ఏ పార్టీ చూసినా సామాజిక న్యాయం గురించే మాట్లాడే రోజులు వచ్చాయి. కానీ ఆ సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించేలా క్రొత్త చట్టాలు ఏ మాత్రం రూపు దిద్దుకుంటున్నట్లుగా కనబడడం లేదు. మామూలుగానే ఉంటున్నాయి. యూనివర్సిటీలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏదైతే ఉందో, దాంట్లో సామాజిక న్యాయాన్ని, రిజర్వేషన్స్‌ను పొందుపరచే విధంగా ఎక్కడా కూడా క్లాజెస్ పెట్టడం లేదు. ఇందులో ఉండే ఇతర కమిటీలు ఏవైతే ఉన్నాయో వాటిల్లో సామాజిక న్యాయానికి న్యాయం జరిగేలా కొన్ని సెక్షన్స్ పొందుపరిస్తే బాగుంటుంది. కావున ప్రభుత్వమే సరి అయిన సవరణలు తీసుకువచ్చి, మళ్ళీ దీంట్లో మార్పులు, చేర్పులు చేసి, ఎస్‌సి. ఎస్‌టి, బి.సి., మైనారిటీలకు తగినటువంటి ప్రాధాన్యతను ఇచ్చి కనీసం 50% రిజర్వేషన్ మేనేజ్‌మెంట్‌లో ఉండే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మరియు ఇతర బాడీలలో కల్పించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా ఒకచోట స్టూడెంట్స్‌కు రిజర్వేషన్ ఇచ్చే ప్రొవిజన్‌ను కల్పించారు. ఆ రిజర్వేషన్లలో ఎస్.సి., ఎస్టి. బి.సి.లకు మాత్రమే ప్రొవిజన్‌ను కల్పించారు. మైనారిటీలకు అందులో ప్రొవిజన్ ఇవ్వలేదు. కాబట్టి మైనారిటీస్‌కు కూడా రిజర్వేషన్ కల్పించాలి. Clause - 33..... The universities shell reserve seats in constituent colleges for the members of socially and economically backward classes, Scheduled Castes and Scheduled Tribes in accordance with such principles as may, from time to time be determined by the Government in this

behalf...... అని అన్నారు. అందులో మైనారిటీలను కూడా ఇన్‌క్లూడ్ చేయవలసిన అవసరం ఉంది. దాన్ని కూడా ఇన్‌క్లూడ్ చేసే చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

స్వయం ప్రతిపత్తి గల యూనివర్సిటీలు రూ.10 లక్షల వరకు అప్పు తీసుకోవచ్చు. కానీ రూ. 10 లక్షలు దాటి అప్పు తీసుకోవాలంటే దానికి ప్రభుత్వం తాలూకు అనుమతి కావాలన్నారు. బాగానే ఉంది. అయితే విచిత్రం ఏమంటే... Chapter - 3, Rule-5లో ఏమన్నారంటే, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌కు ఒక అధికారం ఇచ్చారు....to acquire, hold or dispose of properties on behalf of the University అని అన్నారు. యూనివర్సిటీ తాలూకు ఆస్థులను అమ్మడానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు పూర్తి అధికారాలు ఇచ్చేశారు. ఈమధ్యనే మనం కొన్ని కేసులను ఫేస్ చేయడం జరిగింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్స్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ కలిసి ప్రభుత్వం తాలూకు అనుమతితోనో, అనుమతి లేకుండానో మొత్తంమీద యూనివర్సిటీ తాలూకు విలువైన భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసిన కేసులను మనం ప్రత్యక్షంగా చూశాం. ప్రతిసారీ యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్స్‌గానీ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ కానీ, ప్రభుత్వం తాలూకు కంట్రోల్‌లో ఉంటారనుకుంటే మాత్రం అది పొరపాటు. ఆ విధంగా ప్రభుత్వం కంట్రోల్ లేకుండా ప్రభుత్వం నియమాలను ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ ఆశయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వైస్ ఛాన్సిలర్స్‌ను మనం చూడడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ న్యాయం చేస్తుందా? వైస్ ఛాన్సిలర్ తాలూకు డ్యూటీస్‌ను కానీ, రైట్స్‌ను కానీ, చెక్ చేసే పరిస్థితులు, అధికారాలు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌కు ఉన్నాయా? ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు ఛైర్మన్‌గా వైస్ ఛాన్సిలర్ ఉంటారు. ఇక చెస్ చేసే పరిస్థితులు ఎక్కడ ఉంటాయి? అతనిని క్వశ్చన్ చేసే మనుషులను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఎపాయింట్ చేసే ప్రొవిజన్స్ ఈ యూనివర్సిటీ చట్టాలలో ఎక్కడా లేవు. విద్యా విషయాలపై అనుభవం ఉన్న లెజిస్లేటర్‌ను గతంలో యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు నామినేట్ చేసే విధానం ఉండేది. అది రాజకీయం అయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి రాజకీయాలకు అతీతంగా విశ్వవిద్యాలయాలు ఉండాలనే భావంతో ఒకప్పుడు ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నుంచి పొలిటీషియన్స్‌ను తొలగించడం జరిగింది. కానీ దానివల్ల అనుకున్న ఫలితాలు సాధించలేకపోవడం జరిగింది. వైస్ ఛాన్సిలర్ దగ్గర పనిచేసే ప్రొఫెసర్స్, లెక్చరర్స్‌ను కూడా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో వేసే పరిస్థితి రావడం జరిగింది. దానిమూలంగా వి.సి. తాలూకూ చర్యలను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో క్వశ్చన్ చేసే పరిస్థితి ఎక్కడా కనబడడం లేదు. చివరికి వి.సి. ఏమనుకుంటే దానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ స్టాంపు వేసే పరిస్థితి ఉందే తప్ప, వి.సి. తాలూకు చర్యలను కనీసం సమీక్షించే పరిస్థితులలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ లేవు. కాబట్టి వాటిని కూడా మనం రీ-ఆర్గనైజ్ చేయవలసిన అవసరం ఉంది. Constitution of Executive Councilsకు సంబంధించి మరొకసారి లోతుగా ఆలోచన చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. Universitys common Active ఒకటి ఉంది. ఆ యాక్ట్‌ను కూడా సవరించవలసిన సమయం ఆసన్నమైంది ఈరోజు. అందులో చాలా పెద్ద రక్షణ ఇచ్చేశారు వైస్‌ఛాన్సిలర్‌కు. గవర్నర్‌ను రిమూవ్ చేయడం కష్టమైన పనికాదు, ముఖ్యమంత్రిని రిమూవ్ చేయాలంటే కష్టమైన పని కాదు, ఒక మంత్రిని రిమూవ్ చేయాలంటే పెద్ద కష్టమైన పని కాదు. కానీ, ఒక వైస్ ఛాన్సిలర్‌ను రిమూవ్ చేయాలంటే మాత్రం చాలా పెద్ద పనైపోయింది, అంత రక్షణ ఇచ్చారు ఈ చట్టాలలో. యూనివర్సిటీ తాలూకు వైస్‌ఛాన్సిలర్‌కు అంత ప్రొటెక్షన్ ఇవ్వడం జరిగింది. ఒక యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్‌మీద ఆరోపణలు వస్తే ఆ ఆరోపణలను విచారించడానికి హైకోర్ట్ జడ్జి వెళ్ళాలిట. లోకాయుక్త స్థాయికి మించిన వాళ్ళు ఉండేలా తప్ప క్రింది స్థాయిలో ఉన్నవాళ్ళు ఉండడానికి వీల్లేదట. చివరికి డిస్ట్రిక్ట్ జడ్జి కూడా పనికిరాడు. హైకోర్ట్ జడ్జే ఉండాలట. హైకోర్ట్ జడ్జికి అదే పనా?

హైకోర్ట్ జడ్జి వచ్చి చేసే పని ఏమిటి? దీనిమూలంగా కొంతమంది వైస్‌ఛాన్సిలర్స్ autocraticగా తయారవుతున్నారు. నేను ఏది చెబితే అది వేదం, నన్ను రిమూవ్ చేసే అధికారం నన్ను నియమించిన ప్రభుత్వానికి కూడా లేదని అంటున్నారు. ఎవరైతే నియమించారో, నియమించే వారికి రిమూవ్ చేసే అధికారం ఉంటుంది. వైస్‌ఛాన్సిలర్స్‌ను విచారణ చేయడానికి అనుభవం గల senior IAS Officers are there. ఎవరిని ఏవిధంగా విచారించాలనే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంటుంది. ఆ విచక్షణాధికారం ప్రభుత్వానికి తీసేసి, వైస్‌ఛాన్సిలర్ అనేవాడు ఎక్కడినుంచో దిగి వచ్చినవాడిలా ఫీలై, వైస్‌ఛాన్సిలర్‌ను రిమూవ్ చేయడానికి అతనుకూడా తప్పు చేయడని, వైస్ ఛాన్సిలర్ అనేవాడు సత్యసంధుడని, నీతి నియమాలు గలవాడని, అటువంటి వాడ్ని మనం టచ్ చేయకూడదనే భావంతో ఆనాడు ఈ చట్టాలను ఎవరు తయారు చేశారో, నాకు తెలియదు గానీ, ఆ రోజుకు ఆ చట్టాలను మనం కొనసాగించడం, బ్రిటీష్‌కాలంలో తయారుచేసిన చట్టాలను ఇంకా ఈరోజుకి కొనసాగించడమన్నది చాలా దురదృష్టకరమైన విషయం.

సా. 4.50

He is also a public servent like all other servents. కాబట్టి ఆ ప్రొవిజన్స్‌ను తీసివేయాల్సిన అవసరం ఉంది. వైస్ ఛాన్సలర్సు కూడా తప్పులు చేస్తున్నారు. గతంలో ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రభుత్వ నియమాలను, ముఖ్యంగా రిజర్వేషన్సును కూడా అమలు చేయకుండా తన ఇష్టానుసారం చేసిన పరిస్థితులున్నాయి. వి.సి.ల చర్యల మీద విద్యార్థులు అనేక ఆందోళనలు చేసిన సందర్భాలున్నాయి. దాని మీద గవర్నమెంటు డైరెక్షను ఇవ్వడం, దానిని వైలేట్ చేస్తే చర్య తీసుకునే పవర్ గవర్నమెంటుకు కల్పించాలి. ఈజీ ప్రాసెస్ ఉండాలి తప్ప, ఇంత కఠినమైన ప్రాసెస్ పెట్టి జడ్జీలతో చేయించాలనే నియమాలున్నాయి ఇందులో. వీటిని తొలగించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అదే విధంగా యూనివర్సిటీల తాలూకు ఆస్తులను అమ్మే అధికారం ఎట్టి పరిస్థితులలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు ఇవ్వడానికి వీలు లేదు. ఎప్పటి నుంచే సంపాదించిన ఆస్తులు. ఈ వేళ కూడా కొన్ని ఆస్తులను ప్రొవైడ్ చేస్తున్నారు. వాటిని ఒక పెన్ స్ట్రోక్‌తో అమ్మేస్తున్నారు. వారిని అడ్డుకోవడం ఎవరికీ సాధ్యం కాదు. దీనిని అడ్డుకోడానికి కోర్టుకు మాత్రమే జూరిస్‌డిక్షన్ ఉంది. ఈ అధికారాలను వారికి ఇవ్వడం సరైనది కాదు.

కాబట్టి ఇందులో యాడ్ చేయాలి. " With the permission of the Government" అని యాడ్ చేయాల్సిన అవసరం ఉంది. పనికిరాని ఆస్తులు వుంటే అమ్ముకోడానికి ప్రభుత్వం తాలూకు ప్రయర్ పర్మిషన్ తీసుకోవాలనే నిబంధనను ఇందులో చేర్చాల్సిందిగా నేను మనవి చేస్తున్నాను. డీటెయిల్సులోకి వెడితే చాలా వున్నాయి. వీటన్నింటినీ ఆదరాబాదరాగా పెట్టేశారు. ఇమీడియెట్‌గా అమలు పరచాలని, అప్రూవ్ చేయాలని రావడం జరిగింది. దీనిని జాయింట్ సెలక్టు కమిటీకి, అంటే, అసెంబ్లీ కౌన్సిల్‌తో కూడిన సెలక్టు కమిటీకి ఈ రెండు బిల్సునూ రిఫర్ చేస్తూ, దానికి టైమ్ లిమిట్ పెట్టండి. ఎక్కువ టైము తీసుకుంటారనే భావన ఉంటే టైము పెట్టండి. ఒక నెలో, 45 రోజుల్లో తయారుచేసి ఇవ్వమని అడగండి. ఆర్డినెన్సు ఇష్యూ చేశారు. టైము కూడా ఉంది. దీనిని జాయింట్ కమిటీకి పంపించి, ఇంకా డెప్త్ లోకి వెళ్లి , ఒక విధానం బ్రిటిష్ కాలం నాటి ఈ చట్టాలను ఈ కాలానికి అనుగుణంగా మార్చడానికి తగిన అవకాశం తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా , బిల్లు పాస్ చేయమని మా వద్దకు వచ్చారు. ఇన్ ప్రిన్సిపుల్ నాకేమీ అభ్యంతరం లేదు. ఆచరణలో హడావుడి చేసి ప్రెస్టీజియస్ జెఎన్‌టియు 3 విభాగాలు, 3 ప్రాంతాలకు పంపించేటప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడానికి, దానికి తగ్గ భూమి, భవనాలు, అట్లాగే ఇండిపెండెంట్ స్టేటస్ ఆఫ్ ద యూనివర్సిటీ, జెఎన్‌టియుకి ప్రెస్టీజియస్‌గా వచ్చింది కాబట్టి, కావలసిన ఏర్పాట్లు చేశారా లేదా? హడావుడిగా పెడుతున్నారా అన్నది పరిశీలన చేయాలి. జాయింట్ సెలక్టు కమిటీ వీలు లేకపోతే జాగ్రత్తలు తీసుకుంటే సోషల్ స్ట్రక్చర్‌లో అందరికీ సమాన న్యాయం నిజంగానే స్టూడెంట్సు నుంచి ఎంప్లాయీస్ నుంచి, వి.సి.ల నుంచి మేనేజ్‌మెంటు కౌన్సిల్ దగ్గర నుంచి సాంఘిక న్యాయం, సామాజిక న్యాయం అంశాన్ని దానిలో పొందుపరచడానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే హామీ ఇచ్చి, దానికి కావలసిన చర్యలు తీసుకుంటే ఇన్‌ప్రిన్సిపుల్ ఈ చట్టాన్ని పాస్ చేయడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. డీటెయిల్సు ఉంటే, ఇక్కడ చెబితే, we will be more enlightened.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఇది చాలా ఆలస్యంగానైనా కాని ఈ బిల్లును తీసుకువచ్చినందుకు మొదలు మంత్రి గారిని అభినందిస్తున్నాను. దానికి ప్రధానమైన కారణం అన్ని రాష్ట్రాలలో కన్నా మనం మొదలు ఇంజినీరింగ్ కళాశాలలను విశ్వవిద్యాలయాల నుంచి దూరం చేశాము, ఫస్టు. ఇంజనీరింగ్ కళాశాలలు అన్ని రాష్ట్రాలలో యూనివర్సిటీల కింద ఉండేవి. కాని సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నది కాబట్టి దీని యొక్క గమనాన్ని దృష్టిలో ఉంచుకుని దీనికి టెక్నలాజికల్ యూనివర్సిటీ వేరే కావాలన్న భావన అంకురార్పణ మనం చేయడం జరిగింది, 70 లలో. అన్నా ఇంజనీరింగ్ కాలేజీ ఉండేది కాని అది, అఫ్లియేటింగ్ చాలా కాలం వరకూ లేకుండెను. మనం దాని కన్నా పకడ్బందీగా ఇక్కడ తీసుకురావడం జరిగింది. 70లలో మనం తీసుకువచ్చాము. తీసుకువచ్చాము గాని, కాలేజీల సంఖ్య విపరీతంగా పెంచాము. అది అఫ్లియేటింగ్ కాలేజీలుగా మార్చేము. చాలామందికి అఫ్లియేషన్ అంటే ఎగ్జామినింగ్ బాడీగానే తయారైంది. యూనివర్సిటీ అఫ్లియేషన్ అంటే కాలేజీలో చదువుతున్న, లేక కాలేజీలో పని చేస్తున్న పద్ధతి మార్చాలి. చదవుకునే పద్ధతి, చదువు చెప్పే పద్ధతి మార్చాలి. కాని సామ్రాజ్యాల తీరుగా తయారయ్యాయి. ఏమనుకుంటున్నారంటే మనం పెత్తనం చెయ్యాలి, అంతే కాకుండా సర్టిఫికేషన్ బాడీగా తయారయ్యాయి. అఫ్లియేషన్ అంటే సర్టిఫికేషన్ బాడీ కాదని నా మనవి. అది మొదటిది.

మీరు ఇప్పుడు కూడా అదే భావన తీసుకువస్తున్నారు. అఫ్లియేషన్ అనే భావన తీసుకువస్తున్నారు. 600 కాలేజీలు జెఎన్‌టియు కింద పెట్టారు. 3 సంవత్సరాల కింద నేను బయట కూడా ఇదే అడిగేను. దీనిని విడగొట్టండి అని చెప్పాను. బడ్జెట్ పై మాట్లాడేటప్పుడు కూడా దీనిని విడగొట్టమని అడిగేను. ఈ రోజు విడగొట్టినందుకు సంతోషం అని చెబుతున్నాను. కాని, విడగొట్టడానికి ముందు కొన్ని చర్యలు తీసుకోవలసి వుండేది. 3 ప్రాంతాలకు 3 యూనివర్సిటీలు తీసుకువస్తున్నారు. ఇవి రీజినల్ యూనివర్సిటీసా? స్టేట్ యూనివర్సిటీసా? దీర్ఘంగా ఆలోచించాలి. జెఎన్‌టియులో అడ్మిషన్సు ఎలా జరుగుతున్నాయంటే, 36% ఉస్మానియా యూనివర్సిటీకి ఇచ్చారు. 28% రాయలసీమకు ఇస్తారు. మిగతావి ఆంధ్రాకు ఇస్తారు. మనం ఇప్పుడు రీజినల్ యూనివర్సిటీస్ పెడుతున్నాం. అనంతపురంలో పెట్టి, అక్కడ 28% పెట్టడం కన్నా అక్కడ అడ్మిషన్సు ఇచ్చేటప్పుడు ఆ ప్రాంతం వారికి 85% ఇవ్వాలి. అదే విధంగా హైదరాబాదులో ఉన్న జెఎన్‌టియుకి తెలంగాణాలో ఎక్కువ

పర్సంటేజి ఇవ్వండి. కాని అదే పాత పద్ధతిలో **36-28** అనే పద్ధతి పెడితే అది మన ప్రయత్నానికి విఘ్నం అని మనవి చేస్తున్నాను.

రెండవ విషయం – అనంతపురంలో, కాకినాడలో చాలా పోస్టులు వేకెంట్ ఉన్నాయి. వేకెంట్ ఉండటానికి కారణం ఒకటి ఉంది. హైదరాబాదు వారిని మీరు అక్కడ పోస్టింగ్ చేశారు. వారు వెళ్లకుండా జాయిన్ కాకుండా వేకెంట్ పెట్టారు. ఇప్పుడు కూడా మీరు ఈ యూనివర్సిటీని వేరు చేస్తున్నారు. చేసినపుడు ఈ లోకల్ పీపుల్‌కి ఎంప్లాయిమెంటు ఇచ్చి, ఎపాయింట్ చేస్తేనే యూనివర్సిటీ యొక్క స్థాయి పెరిగే అవకాశం ఉంటుంది. కేవలం యూనివర్సిటీని స్ప్లిట్ అప్ చేస్తున్నారు తప్ప యూనివర్సిటీని స్థాపించక ముందు లోకల్ టీచర్సను ఎపాయింట్ చేయండి. అప్పుడే స్టాఫ్ వచ్చే అవకాశం ఉంటుంది. లేకపోతే టీచర్సు లీవ్ పెట్టి, శని ఆది వారాలలో ఇక్కడకు వచ్చే అవకాశం ఉంటుంది. జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజీలలో గాని ఎక్కడైనా గాని, లెక్చరర్సు అంకితభావం కావాలి. అది రావాలంటే రీసెర్చి యాటిట్యూడ్ పెరగాలి. ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.

మూడవది, అనంతపురంలో, కాకినాడలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాదులో పెరిగినట్లు పెరగలేదు.

సా. 5.00

అది సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉంది కాబట్టి పెరిగింది. దాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచకుండా చేస్తే లాభం లేదు. కొత్త టెక్నాలజీ వచ్చింది. దానికి అనుగుణంగా ఆపరేటస్ పెంచాలి. దానికి కావాల్సిన రిసెర్చ్ పెంచాల్సి ఉంటుంది. బోర్డు మార్చినంత మాత్రాన దాన్నే యూనివర్శిటీ అనకండి. అనంతపూర్‌లో కాలేజీలను పెట్టినందుకు, కర్నూల్‌లో యూనివర్శిటీని పెట్టినందుకు నేను సంతోషిస్తున్నాను. కానీ హైదరాబాద్ యూనివర్శిటీలో ఉన్నటువంటి వసతులు అక్కడ లేవనే భావన విద్యార్థులకు రానీయకుండా చూడాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పెంచకపోతే ప్రాంతీయ భావాలకు అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. మొదట ఆ సెంటర్స్‌ని డెవలప్‌చేయాలని కోరుతున్నాను. ఆర్కిటెక్చర్ శాఖకి చాలా భవిష్యత్ ఉంది. అన్ని దేశాల్లో ఇంజనీరింగ్ యొక్క అన్ని విభాగాలను ఒకే రకంగా చూస్తున్నారు. కానీ ఆర్కిటెక్చర్‌ని మాత్రం మరో విధంగా చూస్తున్నారు. దీనిపైన ఎంతో రిసెర్చ్ జరుగుతోంది. దీన్ని వేరు చేసినందుకు సంతోషం. దీనికి ఎన్ని నిధులు కేటాయించదలచుకొన్నారు. దీని వైస్ ఛాన్సిలర్‌కి ఏ డైరెక్షన్ ఇవ్వదలచుకొన్నారో చెప్పాలి. యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్ పవర్స్ గురించి ఇక్కడ మాట్లాడదలచుకోలేదు. ఏ ఉద్దేశ్యంతో దీనిని స్పీడప్ చేస్తున్నారో, దానికి తగిన విధంగా అక్కడ ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని, సిబ్బందిని అడ్మిషన్స్ రూల్స్‌ని మార్చకపోతే న్యాయం చేయలేరని మనవి చేస్తున్నాను.

శ్రీ తిరుమల శ్రీనివాసులు :అధ్యక్షా, ఈ రెండు బిల్స్ ని మనసారా అప్రీషియేట్ చేస్తున్నాను. ఈ బిల్‌లో ఆర్కిటెక్చర్‌ని సపరేట్ చేయడం జరిగింది. ఆర్కిటెక్చర్ సబ్జెక్ట్‌కి చాలా భవిష్యత్తు ఉన్నది. చుక్కా రామయ్యగారు చెప్పినట్లు ఎటువంటి నిర్ధేశాన్ని ఇస్తారు. ఇక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ఇస్తారా. Implementation of the spirit of the Bill is more important among all the things. వైస్ ఛాన్సిలర్ వర్ద్ మెయిన్ అన్నారు. దాడి వీరభద్రరావు గారు పవర్స్ లేవని వారిని తీసివేయడానికి

కష్టమౌతుందని అన్నారు. I do not agree with that, because the Bill itself says that " the Vice-Chancellor shall not be removed from his office except by an order of the Chancellor passed on the ground of willful omission or refusal to carry out the provisions of this Act ." So, it is very clear. Sufficient care was taken about this aspect in this act.

Sir, then I would like to draw the attention of the House to Para No. (iii) mentioned under Clause-IV of the Bill under the caption "Elected Members" wherein it was stated that " five Members of the Legislative Assembly to be elected from among the Members of the Legislative Assembly, of whom one each shall belong to Scheduled Castes, Scheduled Tribes and Backward Classes."

Sir, it is a good clause. But I do not know the reason as to why the Legislative Council Members were not included in this. It is hard to find any reason for this. Sir, here in Council, we have very distinguished personalities hailing from different disciplines, like agriculture, horticulture, education etc. Particularly from the field of education we have very eminent personalities here. Their experience and valuable knowledge may best be utilized by nominating them to these academic senates. I, therefore, sincerely request the Government to kindly take note of my suggestion and nominate some of the Council Members to these senates. Sir, I personally feel that this thing needs rectification from the Government's side.

Sir, there is one more point on which I would like to draw the attention of the House and that is with regard to "Architecture." For architecture and fine arts we are going to have a separate course from a separate university. So, it gives an impression that students who are going to study the remaining engineering courses will not have the architecture subject in their curricula. JNTU లో ఆర్కిటెక్చర్ లేకుండా వారు బి.ఇ. చదివారంటే కష్టమౌతుంది. It is nothing but putting students to hardships by making them to learn architecture course in some other university. So, this anomaly should be rectified and I hope the Minister will certainly address this problem during his reply, which is forthcoming.

Sir, the last point I am going to mention is about infrastructure. We are sprouting a number of universities throughout the State. Almost every district in the State is going to have a university now. I hope with the same earnestness, the Government would look into the aspect of providing infrastructure, because without infrastructure, the efforts we are putting in may not yield the desired results.

Sir, I would conclude my speech after briefly reiterating the points mentioned in my speech. Firstly, provision may be created for nominating Council Members in the Academic Senate. Secondly, care should be taken to see that the subject of architecture would be included in the Engineering courses; thirdly the in fracture aspect should be attended to.

Sir, the bills are very excellent, well drafted and set before them meaningful goals. I fully support these bills. Sir, in the State in Karnataka every university has got Council Members as Members in their Academic Senates. Sir, the Hon'ble Members sitting right side have great experiences in different fields, particularly from the field of Education. They rightly deserve to become Members on the Academic Senates of different universities. I hope that the Government will certainly look into my request and would respond positively.

Sir, I thank you for giving me this opportunity.

వివిఎల్/ఏయస్‌వి
సా.5.10
25.010908

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. ముఖ్యంగా జెఎన్‌టియుకి చాలా పెద్ద పేరుంది. మన ఉస్మానియా యూనివర్శిటీకి ఈ రాష్ట్రంలో ఎంత పేరుందో జెఎన్‌టయుకి కూడా అంత పేరుంది. కాకపోతే , విడదీయడం యూనివర్శిటీలుగా చేర్చడం బాగానే వుంది. అయితే సౌకర్యాలు మాత్రం సమకూర్చబడటం లేదు. మౌలిక సదుపాయాలు కల్పించబడటం లేదు. నిజానికి యూనివర్శిటీలు అంటే గర్వకారణంగా భావిస్తాము. జిల్లాకు ఒక యూనివర్శిటీ రావడం, మా జిల్లాలో ఈ ఫలానా యూనివర్శిటీ వుందని ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఒక ప్రిస్టేజ్‌గా భావిస్తాం . మరి ఈ యూనివర్శిటీకి కావలసిన హంగులన్నీ కల్పించినప్పుడే ఈ బిల్లు సార్థకత చెందుతుందని నేను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

అదేగాకుండా, పాతకాలం నాటి పద్ధతి ప్రకారం వైస్ ఛాన్సలర్‌ను నియమిస్తే, ఛాన్సలర్ గవర్నరు వుంటారని ఈ బిల్లులో పేర్కొనడం జరిగింది. నా ఉద్దేశ్యం ఛాన్సలర్ ముఖ్యమంత్రి వుంటే బాగుంటుందని. నా ఆలోచన అది. ఎందుకంటే గవర్నర్ మీద నాకు గౌరవం లేదని కాదు. గవర్నర్ బదులు ముఖ్యమంత్రే ఛాన్సలర్ వుంటే యూనివర్శిటీలకు ఇంకా బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ఈ బిల్లులో గవర్నరు బదులు, ముఖ్యమంత్రిని ఛాన్సలర్‌గా పెట్టే అవకాశం వుంటే అమెండ్ చేస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, సాంకేతిక విద్యా శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్ నెంబర్ 4 గాని, 5 గాని ముఖ్యంగా జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీని మరి 3 విభాగాలుగా విభజన చేయడం, అదే విధంగా ఇదివరలో జెఎన్‌టియులో వున్న ఫైనార్ట్స్ గాని, ఆర్కిటెక్చర్ గాని విడదీసి ప్రత్యేకమైన యూనివర్శిటీని ఏర్పాటు చేయడం ద్వారా ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను సంపూర్ణంగా, పరిపూర్ణంగా సమర్థిస్తున్నాను.

ఈ రాష్ట్రంలో సాంకేతిక విద్యకు అత్యధికమైన ప్రాధాన్యత ఇవ్వాలన్న ఒక సదుద్దేశ్యంతో , నాడు అంటే 1972 వ సంవత్సరంలో హైదరాబాద్‌లో జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీని స్థాపించడం జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ గారంటే మనందరికీ ఒక ప్రత్యేకమైన గౌరవం వుంది. మన దేశానికి ప్ర ప్రథమ ప్రధానిగా వుండి , ఈ దేశానికి మోడ్రన్ ఆర్కిటెక్ట్‌గా ఆయన చేసినటువంటి ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాలుగాని, ఆయన ముందుచూపు గాని మెచ్చుకోదగినది. ఆయన ప్రధానిగా వున్నప్పుడు వారి ఆలోచనలకు అనుగుణంగా ఈ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీని ఆయన పేరిట ప్రారంభించడం జరిగింది. ప్రారంభించినప్పుడు అది చిన్నగా ప్రారంభించినప్పటికీ, అది దినదిన ప్రవర్థమానమై గడచిన 15 సంవత్సరాలుగా శరవేగంగా ముందుకు పోవడం జరిగింది. అది సుమారు 600 పై చిలుకు కళాశాలలను దానిలో మిళితం చేసుకుంది. దానితో పరిపాలనా సౌలభ్యం ఇబ్బందికరంగా వుంటుందన్న ఆలోచనతో , దీనిని కొంత విభజన చేయడం ద్వారా మూడు ప్రాంతాలలో మూడు యూనివర్శిటీలు ఏర్పాటు చేయడం ద్వారా, పరిపాలనా సౌలభ్యం వుంటుందనీ, అక్కడున్న కళాశాల యాజమాన్యానికి రోజువారీ విషయాలన్నీ కూడా దగ్గరలో వుంటాయన్న ఆలోచనతో ఆ విధంగా చేశారు. అందుకు గాను ప్రభుత్వం ఏర్పాటు చేసిన హై లెవెల్ కమిటీ , ఈ సూచన చేయడం ద్వారా ఈ రోజు ప్రభుత్వం ఈ జెఎన్‌టియును మూడు ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఒకటి అనంతపురంలో, మరొకటి కాకినాడలోను, మరొకటి కేంద్ర స్థానమైన హైదరాబాదులోను ప్రారంభించడం అభినందనీయం, ప్రశంసనీయమని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా ప్రమాణాలకు విలువనిస్తూ, మౌలిక సదుపాయాల కల్పనలోనూ, అధ్యాపక సిబ్బంది నియామకాలలో గాని అక్కడ అగ్ర శ్రేణి అధ్యాపకులకు మారుపేరుగా ఈ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ నిలచింది. ఈ రోజు ఈ విధంగా మూడు విభాగాలుగా విభజింపబడినప్పటికీ కూడా అదే విధమైన మౌలిక సదుపాయాలనూ, ప్రమాణాలానూ పాటించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

కొత్తగా ఒక విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలంటే వందలాది కోట్ల రూపాయలు కావాలి. దానికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలోశ్రద్ధ వహించకపోతే , ఆ విశ్వ విద్యాలయంలో చదివే వారికి సరైన సదుపాయాలు లేక, విద్య సరిగా లేక విద్యా ప్రమాణాలు తగ్గిపోయే అవకాశం వుంటుంది. దానితో విశ్వ విద్యాలయానికి చెడ్డ పేరు కూడా వచ్చే అవకాశం వుంది. కాబట్టి , దయచేసి హైదరాబాద్‌లో వున్నటువంటి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీకి ఉన్న గౌరవ ప్రతిష్టలున్నట్లుగానే మిగిలిన రెండు ప్రాంతాలలోని యూనివర్శిటీలకూ అంటే, అనంతపురంలోని , కాకినాడలోని యూనివర్శిటీలకూ సమతుల్యంగా,సమానంగా, హైదరాబాదుకు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మరి మీకు తెలుసు నిధుల విషయంలో హైదరాబాద్ నగరం కాబట్టి, పట్టణం కాబట్టి, రాజధాని కాబట్టి , సెక్రటేరియట్‌కు , ప్రభుత్వానికి దగ్గరగా వుంటుంది కాబట్టి దీని మీద వుండేటువంటి ప్రేమ మిగిలిన యూనివర్శిటీల మీద ఉండదేమోనని అనుమానాలను కొంత మంది వ్యక్తం చేస్తున్నారు. దయ చేసి సంబంధిత మంత్రి శ్రీ చెంగా రెడ్డి గారు దానిపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపి , సాంకేతి విద్య ద్వారా ఈ నాడు ఆంధ్ర దేశంలో వున్నటువంటి యువకలకు విద్యానకాశాలు రావడం ద్వారా, ఉపాధి కల్పనలో కూడా ఈనాడు ప్రపంచంలోనే ఆంధ్ర ప్రదేశ్ కు ఒక ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకు వచ్చిన వారు చాలా మంది ఈ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీలో చదువుకున్నటువంటి వారే వున్నారు. వీరు అందరూ ఈనాడు అమెరికా, తదితర విదేశాలలో పేరు ప్రఖ్యాతులు గాంచి, మన ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చి వేసిన ఘనత కలిగించారు. అలా ఘనత కలిగించిన వారంతా ఈ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ కి చెందిన విద్యార్థులే. కాబట్టి ఈ ఇంజినీరింగ్ కాలేజీల, విశ్వవిద్యాలయాల పట్ల మరింత శ్రద్ధ తీసుకుంటారని, ప్రాధాన్యం కల్పిస్తారని ప్రగాఢంగా నమ్ముతున్నాను. వాస్తు శాస్త్రం, లలిత కళలకు కూడా ప్రత్యేకమైన యూనివర్శిటీలను పెట్టి, దానికి ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకు రావలసిందిగా కోరుతున్నాను. కారణం ఈ నాడు దానికి కూడా ప్రత్యేకమైన ఉపాధి అవకాశాలు మెండుగా వున్నాయని మనవి చేస్తున్నాను. నాణ్యమైన, మంచి ప్రమాణాలు కలిగిన విద్యను అభ్యసింపజేయడంలో విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరుతున్నాను. రాబోయే రోజులలో ఈ మూడు విశ్వ విద్యాలయాలలో చదివే విద్యార్థులు ఆంధ్ర రాష్ట్రానికి ప్రపంచంలోనే మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం .

డాక్టర్ కె. నాగేశ్వర్ ; అధ్యక్షా, ఈ యూనివర్శిటీస్‌ని ఏర్పాటు చేసే ఆబ్జెక్టివ్‌లలో మంత్రి గారు ప్రముఖంగా చెప్పింది, అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్ అని. కాని , విశ్వ విద్యాలయాల ఏర్పాటు ఎకడమిక్ ప్రాతిపదిక వుండాలి తప్ప ఎడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్సు కాదు. దానికి డీ సెంట్రలైజేషన్ చేయవచ్చు. నా రిక్వెస్టు ఏమిటంటే, ఇప్పుడు స్పెసిఫిక్‌గా 3 యూనివర్శిటీలను చేస్తున్నారు కనుక 3 ప్రత్యేకమైన విభాగాలలో దానికి స్పెషలైజేషన్ ఇచ్చేటువంటి ఆలోచన ప్రభుత్వం చేస్తే ఉపయోగపడుతుంది.

ఉదాహరణకు హైదరాబాదులో వున్నటువంటి జెఎన్‌టియులో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ ఇలా నాలెడ్జి ఎకానమీస్‌లో , స్పెషలైజేషన్ చేయాలి. కాకినాడలో వున్న యూనివర్శిటీలో మెరైన్ ఇంజినీరింగ్ , ఈ రోజు కృష్ణా, గోదావరి బేసిన్‌లో దేశంలోనే అతి పెద్ద గ్యాస్ ఫీల్డు డెవెలప్ అవుతోంది. అందుచేత హైడ్రో కార్బన్, ఎనర్జీ ఇంజినీరింగ్‌లో దానికి స్పెషలైజేషన్ చేయాలి. అలాగే అనంతపూరులో వున్న విశ్వ విద్యాలయంలో మైన్స్, జియాలజీ అలాగే డిజెర్టిఫికేషన్‌గా మారుతోంది కాబట్టి ఆ ఏరియాలపైన స్పెషలైజేషన్ చేస్తే ఎక్కువ ప్రయోజనం వుంటుంది. మనం సృష్టించాల్సింది భవిష్యత్తు. 50 ఏళ్ల తర్వాత వుండాల్సిన విజన్ కేంద్రాలను సృష్టించాలి. అంతే గాని, నెంబర్ ఆఫ్ యూనివర్శిటీలను కాదు. దానివల్ల లాభం లేదు. ప్రభుత్వం ఎన్ని యూనివర్శిటీలను పెంచామని ఆలోచించడం కాదు.

వెనుకటికి ఒక యజమాని తన కూతురికి వరుడు కావాలని, 24 సంవత్సరాల వరుడిని తెమ్మంటే, ఆ వరుడు దొరకలేదని 8 ఏళ్ల వరులను ముగ్గురిని పట్టుకు వచ్చారట. కాబట్టి ఆ రకంగా

ఎన్ని యూనివర్శిటీలు వున్నాయన్నది లెక్క కాదు అధ్యక్షా. వాటి యొక్క ప్రత్యేకత ఏమిటి? ఈ రోజు జిల్లాకు ఒక యూనివర్శిటీ పెట్టడం కాదు. దానికి స్పెషలైస్డ్ స్కిల్స్ అవసరం . ఆరకంగా జెఎన్‌టియును డివిజన్ చేసేప్పుడు ఆ స్పెషలైజేషన్‌ను పరిగణనలోకి తీసుకోవాలని తెలియజేస్తున్నాను. అందుకే ఈ రోజు ఫైనార్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్ ఈ రోజు ఒక మల్టీ డిసిప్లినరీ ఫీల్డుగా మర్జ్ అవుతున్నది కాబట్టి, దానిని ఒక ప్రత్యేక యూనివర్శిటీ చేయడం చాలా హర్షించదగిన విషయం . అదే విధంగా మిగతా మూడు యూనివర్శిటీలను కూడా ఒక ప్రత్యేకమైన ఫోకస్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

రెండవ విషయం అధ్యక్షా, ఇప్పుడు అన్నా యూనివర్శిటీని ఒక ఉదాహరణగా మంత్రి గారు చెప్పారు. దాని యొక్క అనుభవం ఏమిటంటే హెడ్ క్వార్టర్‌లో వున్న దానికి కార్పొరేట్ ఇమేజ్, ఆ ఇన్‌స్టిట్యూషన్‌కు నిలబడింది. మిగతా వాటికి ఆ ఇమేజ్ రాలేదు. రేపు జెఎన్‌టియు కి కూడా అదే వచ్చే ప్రమాదం వుంది కనుక , దానిని ఎలా ట్యాకిల్ చేయాలో చెప్పడం మంచిది. చివరగా జెఎన్‌టియులో రిజర్వుడు ఫండ్సు వున్నాయి. అవి నాకు తెలిసినంత వరకూ రూ. 70 లేక 80 కోట్లు వుండవచ్చు.

సా. 5.20

ఈ రిజర్వ్ ఫండ్స్, ఫ్యాకల్టీలు వివాదాలు లేకుండా ఎలా పంపకం జరుగుతుందో గౌరవ మంత్రిగారు చెబితే అది ఉపయోగంగా ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా నేను చెప్పిన మొదటి పాయింట్ పైన దయచేసి మంత్రిగారు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి, స్పెషలైజ్డ్ ఫోకస్ ఇస్తే ఉపయోగం ఉంటుంది.

శ్రీ ఎన్. శేషారెడ్డిః అధ్యక్షా, ఈనాడు, మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు రావడంలో సాఫ్ట్‌వేర్ రంగం, ఫ్లోరీ కల్చర్, ఇంజనీరింగ్ కాలేజీలు చాలా ప్రధానమైన పాత్రను పోషించాయి. ముఖ్యంగా, జెఎన్‌టియు ప్రారంభించిన త రువాత, సుమారు 630 కాలేజీలు రావడం జరిగింది. ఆలస్యంగానైనా ఈ నిర్ణయం తీసుకున్నందుకు సంతోషిస్తున్నాం. ఇందులో ముఖ్యంగా చాలా మంది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, చాలా ముఖ్యమైన పాయింట్స్ ఉన్నాయి. ఎందుచేతనంటే, 3 యూనివర్శీటీలుగా విభజించారు. అక్కడ స్టాఫ్, బిల్డింగ్స్, ఫైనాన్స్ పరిస్థితి ఏమిటనేది ఆలోచించడం చాలా ముఖ్యం. ఉదాహరణకు రాజమండ్రిలో ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ప్రారంభించాము. కాని ఇప్పటివరకు భూసేకరణ చేయలే దు. ఇంతకంటే, బాధాకరమైన విషయం మరొకటి ఉండదు. బిల్డింగ్ విషయం ప్రక్కన పెట్టండి. అసలు ల్యాండ్ కొనలేదు, శంకుస్థాపన చేయలేదు. అదేవిధంగా, మనం ప్రారంభించిన ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ విషయాన్ని గమనిస్తే, ఏ పరిస్థితుల్లోనైనా 50 ఎకరాల భూమి సరిపోతుంది. భూమిని, బిల్డింగ్స్‌ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. సుమారు రూ.100 కోట్ల అమౌంట్, బిల్డింగ్స్ జెఎన్‌టియు, హైదరాబాద్‌లో ఉన్నాయి కాబట్టి, ఈ మిగిలిన వంద కోట్ల రూపాయలను తప్పనిసరిగా అనంతపురం, కాకినాడకు సమానంగా పంచినట్లయితే వాటికి కూడా న్యాయం జరుగుతుంది. ఎందుకంటే అవి ప్రారంభ దశలో ఉన్నాయి కాబట్టి.

అదేవిధంగా, సిబ్బంది విషయంలో ఎక్కువ మంది హైదరాబాదునే ప్రిఫర్ చేస్తారు. అలాకాకుండా, ఒక rationalized systemలో డిపార్ట్‌మెంట్‌నే రేషనలైజ్ చేసి, వాళ్లకు ఆర్డర్ ఇస్తే,

తప్పకుండా ప్రతి డిపార్ట్‌మెంట్‌కు కూడా ఎఫిషియెంట్ ఫ్యాకల్టీ ఇటు కాకినాడకు గాని, అటు అనంతపురంకు గాని రావడానికి అవకాశం వుంటుంది. రేషనబుల్‌గా డివైడ్ చేసినప్పుడే, న్యాయం జరుగుతుంది. అదేవిధంగా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్‌ని తీసుకునేటప్పుడు ఇందులో ఎక్కడా కూడా కాలేజీ కరస్పాండెంట్స్‌కి ప్రాధాన్యత ఇవ్వలేదు. ఒక యూనివర్శిటీని నిర్వహించేటప్పుడు కాలేజీ కరస్పాండెంట్స్‌కి అనుభవం ఉంటుంది కాబట్టి, తప్పనిసరిగా ఇ.సి మెంబర్స్‌గా కనీసం ఇద్దరిని తీసుకోవడంతోబాటు, కాలేజీ కరస్పాండెంట్స్‌ని కూడా ఇ.సి మెంబర్స్‌గా నియమించినట్లయితే, కష్టసుఖాలలోగాని, లాభనష్టాలలోగాని, వారికి అడ్మినిస్ట్రేషన్‌లో మంచి అనుభం ఉంటుంది కాబట్టి, దానిని సవరణ చేయాల్సిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే యూనివర్శిటీలలో రీసెర్చ్ అనేది చాలా ఇంపార్టెంట్ అని గౌరవ సభ్యులు చుక్కా రామయ్య గారు, సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పారు. యూనివర్శిటీ అనేది కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమే కాకుండా, రీసెర్చ్ తప్పనిసరిగా జరగాలనుకున్నప్పుడు, అక్కడ మనకు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ఎం.టెక్ కానివ్వండి, డాక్టర్స్ కానివ్వండి అత్యధిక సంఖ్యలో కావాలి.

ఈనాడు మనం చూస్తున్నాం, చాలా ఇంజనీరింగ్ కాలేజీలలో క్వాలిఫైడ్ ఫ్యాకల్టీలు దొరకడం లేదు, ముఖ్యంగా ఎం.టెక్‌గాని, డాక్టరేట్ చేసిన అభ్యర్థులు కానీ దొర కడం లే దు. ఎందుకు దొరకడంలేదంటే, మనం ఇచ్చే జీతాలు సరిపోవడం లేదు. కాబట్టి, తప్పనిసరిగా, ప్రొఫెసర్స్‌కి, డాక్టరేట్ ఉన్న వారికి అత్యధిక జీతాలు ఇస్తూ, వాళ్ల చేత రీసెర్చ్ కార్యక్రమాలకు కావాల్సిన సదుపాయాలను కల్పించినపుడు, తప్పనిసరిగా ఫ్యాకల్టీలు కూడా పనిచేయడానికి ముందుకు వస్తారు.

అదేవిధంగా, ఇక్కడ ఈరోజు డిమాండ్ మారుతూ ఉంది. ఒఎన్‌జిసి వచ్చింది, రిలయన్స్ వచ్చింది, వీటికి కావలసిన డ్రిల్లింగ్ కార్యక్రమంలో కానివ్వండి, మెరైన్ కార్యక్రమాలకు కానివ్వండి, ఇటువంటి నూతన కోర్సులకు సంబంధించి మనం చాలా వెనుకబడి ఉన్నాం. కాబట్టి, తప్పనిసరిగా యూనివర్శిటీలకు ఒక స్వతంత్రప్రతిపత్తి ఉంది కాబట్టి, ఏఐసీటీఈని కూడా మనం రిక్వెస్ట్ చేసుకొని, ఇటువంటి లేటెస్ట్ కోర్సులను మనం అమలు చేయగలిగితే, యూనివర్శిటీ పేరు సార్థక మవుతుంది. అలాగే, చాలా కాలేజీలలో ఎం.టెక్ లేకపోవడం మూలంగా, ఎం.టెక్ అభ్యర్థులు లేక కేవలం బి.టెక్ మాత్రమే పూర్తి చేసిన అభ్యర్థులు చాలా ఇంజనీరింగ్ కళాశాలలలో లెక్చరర్లుగా పనిచేస్తున్నారు. ఇంతకంటే అన్యాయం ఇంకొకటి ఉండదు. కాబట్టి, తప్పనిసరిగా, మన ప్రభుత్వం బి.టెక్ కళాశాలలను ఏవిధంగా ప్రోత్సహిస్తోందో, అదేవిధంగా పి.జి కోర్సులను కూడా ప్రోత్సహించినట్లయితే, ఫ్యాకల్టీలు కూడా అందుబాటులోకి వస్తారు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే, ఫార్మసీకి చాలా డిమాండ్ ఉంది. ఫార్మసీ కూడా జెఎన్‌టియులో భాగంగా ఉంది లేదా మిగిలిన యూనివర్శిటీలు కూడా భాగములుగా ఉన్నాయి. కాబట్టి, ఏవిధంగానైతే, టెక్నలాజికల్ యూనివర్శిటీని సపరేట్ చేసామో, అదేవిధంగా, ఫార్మసీ యూనివర్శిటీని కూడా ప్రత్యేకంగా ప్రారంభించినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే, ఆ రంగానికి చాలా భవిష్యత్ ఉంది, అది మనం చూస్తున్నాం. అలాగే మేనేజ్‌మెంట్ సంబంధించిన ఎం.బి.ఏ కోర్సులకు కూడా సపరేట్ అకాడమిని ప్రారంభిస్తే బాగుంటుందని తెలియజేసుకుంటూ, ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, అవకాశమిచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. పి.వి.రంగారావు : అధ్యక్షా, 1971-72 ప్రాంతంలో నేను ఉస్మానియా విశ్వవిద్యాలయం సిండికేట్ మెంబర్‌గా ఎన్నికైనప్పుడు, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ యొక్క డ్రాఫ్ట్ యాక్ట్ సెనెట్‌లోనూ, సిండికేట్ లోను ఎకనామిక్ కౌన్సిల్‌ని పాస్ చేయించి, ప్రభుత్వానికి పంపించాం. 1970-73 ప్రాంతంలో నాన్నగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఈ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీగా ఎమెండ్ చేయబడింది. దీనికి మొట్టమొదటి వైస్-చాన్సలర్‌గా డా.టి.ఆర్.దాస్ నియమించబడ్డారు. వారు టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో డైరెక్టర్‌గా పనిచేసి, రిటైరైపోయిన తరువాత వారిని నియమించడం జరిగింది. William Gibson said "The future is here and it should be wisely distributed". So, Sir, the Act that is presented to the House, the action of Minister and the action of the Minister shows that JNTU is being wisely distributed in three areas" ఒకే దగ్గర కేంద్రీకృతం కాకుండా, అన్ని ప్రాంతాల వాళ్లకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో, మూడు శాఖలుగా ఇది ఎదిగినందుకు, ఎదుగుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. దానికి బాధ్యులైన మంత్రిగారిని, ముఖ్యమంత్రి గారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అధ్యక్షా, అనేకమంది గౌరవ సభ్యులు వారి యొక్క అభిప్రాయాలు చెప్పారు. నా ఉద్దేశం ఏమిటంటే, విశ్వవిద్యాలయం విషయంలో మీరు కూడా చాలా అనుభవజ్ఞులు.. విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో స్థానికంగా ఎఫిలియేట్ చేయబడ్డ, కళాశాల ప్రిన్సిపాళ్లకు ప్రాతినిధ్యం ఉండేది. అలాగే హెడ్ మాస్టర్స్‌కి ప్రాతినిధ్యం ఉండేది. ఆ విశ్వవిద్యాలయం తరుపున ఉన్న రిజిస్టర్డ్ గ్రాడ్యుయేట్స్‌కి అవకాశం ఉండేది. ఇలాంటి అవకాశాలను క్రొత్తగా కల్పించడంతోబాటు, ఇందాక మిత్రులు చెప్పినట్లు, అసెంబ్లీ మెంబర్స్ గాని, కౌన్సిల్ మెంబర్స్ గాని, అనుభవజ్ఞులు, కొన్ని సలహాలు ఇవ్వగలిగిన వ్యక్తులకి ఈ శాఖలో అవకాశం ఇచ్చివుంటే మరింత బాగుంటుందని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, మనం జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ అని పెడుతున్నాం. ఈ ఫైన్ ఆర్ట్స్ అన్న పదం రాష్ట్రం మొత్తానికి సంబంధించిన ఫైన్ ఆర్ట్సే, దేశం మొత్తానికి సంబంధించిన ఫైన్ ఆర్ట్సే కాకుండా, స్థానికంగా ఉన్న ఫైన్ ఆర్ట్స్‌ని మనం ప్రోత్సహించి, స్థానికంగా ఉన్న వనరులను మనం పూర్తిగా ప్రోత్సహించి, ఆ వనరులకు తగిన పరిశోధన అక్కడ జరిగితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. అలాగే, తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ ఫైన్ ఆర్ట్స్ ఉన్నాయి. ఇంతకు ముందు, అకాడమీలు పనిచేసేవి. సభ్యులందరికీ బాగా గుర్తుండే ఉంటుంది. సంగీత అకాడమి అని, సాహిత్య అకాడమి అని పనిచేసేవి. ఇవి మనం రిపీట్ చేస్తున్నామా? అంటే ఒకే రాష్ట్రంలో ఉన్న భాష రిపీట్ చేయకుండా, స్థానికంగా అనేక క్రొత్త,క్రొత్త పదాలు కొంతమంది ద్వారా తెలుగు భాష నుంచి, ఇంగ్లీషు భాష నుంచి, ఉర్దు భాష నుంచి, కన్నడ భాష నుండి, మరాఠి నుండి వచ్చాయి. ఇలాంటి భాషలకు సంబంధించిన అంశాలను కూడా విస్తృతంగా పరిశోధన చేసి, ఆ విశ్వవిద్యాలయంలో తగిన స్థానం కల్పిస్తే బాగుంటుంది. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీకి విశ్వవ్యాప్తంగా చాలా గొప్ప Centre of excellence ఉంది. ఆ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏవిధంగానైతే డెవలప్ అయ్యిందో, విశ్వవిఖ్యాతంగా ఏవిధంగా రూపొందిందో, ఈ విశ్వవిద్యాలయ శాఖలు కూడా ఆ విధంగానే పరిఢవిల్లుతాయని, త్వరలో ఈ హైదరాబాద్‌లో ఉన్న సెంటర్స్ స్థాయికి అవి ఎదుగుతాయని నేను విశ్వసిస్తున్నాను. అయినా, కొన్ని విషయాలలో మనం సాంకేతికంగా అంటే అనేక భాషలలో, అనేక ప్రాంతాలలో ఉన్న వారి దగ్గరకు వెళ్లి సరైన విధంగా పరిశోధనలు చేయాల్సి ఉందని భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో చాలా సంవత్సరాల తరవాత, బహుశా మొదటిసారి అనుకుంటాను, విద్యావిప్లవం

జరుగుతుందేమోనని నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ విద్యావిప్లవానికి మన రాష్ట్ర ప్రభుత్వం నాంది పలకడమనేది ప్రశంసించదగిన విషయమని నేను భావిస్తున్నాను.

సా. 5.30

ప్రతి జిల్లాలో విశ్వ విద్యాలయం ప్రారంభించినప్పుడు ఆ యొక్క విశ్వ విద్యాలయానికి తగిన వనరులు ఏర్పాటు చేయడం మరియు వాటి అభివృద్ధికి తోడ్పడటం బహుధా ప్రశంసనీయమైన విషయం . నేను ముఖ్యంగా మీకు ఇవ్వగలిగిన సూచన ఏమిటంటే విశ్వ విద్యాలయాలు ప్రారంభం చేసిన తర్వాత దేశంలోని అనేక విశ్వ విద్యాలయాలకు దాదాపు 25%, 30% విశ్వ విద్యాలయాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ అఫిలియేషన్ ఇప్పటి వరకు దొరకలేదు, పది, పదిహేను సంవత్సరాలు అయినా కూడా యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్‌కు అఫిలియేషన్ సాధించలేకపోతున్నాయి . అలా కాకుండా ఒక సంవత్సరం లోపల మన రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలు ఏ విధంగా అఫిలియేషన్ సంపాదించాయో ఆవిధంగా సంపాదిస్తే మనకు భారత ప్రభుత్వం నుంచి ఎక్కువ వనరులు, వసతులు రావడానికి అవకాశం ఉంటుంది . అలాగే అంతర్జాతీయ విద్యా సంస్థల నుంచి కూడా మనకు ఫండ్స్ రావడానికి అవకాశం ఉంటుంది . రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు అదనంగా విస్తృతంగా వనరులు ఉపయోగించుకుంటే బాగుంటుందని తెలియజేసుకుంటూ ఈ అవకాశం నాకు కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, యూనివర్సిటీలకు సంబంధించిన చర్చ చాలా మంది పెద్దలు వారియొక్క అభిప్రాయాలు చెప్పడం జరిగింది . అయితే నాకున్న అభిప్రాయంలో మంత్రిగారు మరింత వివరణ ఇచ్చి ఉంటే బాగుండేది . ఎందుకంటే ఒక్కొక్క యూనివర్శిటీ క్రింద ఎన్నెన్ని ఇంజనీరింగ్ కాలేజీలు వస్తున్నాయి, అదే విధంగా యూనివర్శిటీలకు సంబంధించి మౌలిక వసతులకు సంబంధించిన విషయాలను కూడా కొంచెం వివరణ ఇచ్చుంటే ఇంకా బాగుండేది అని అనిపించింది . ఏది ఏమైనా యూనివర్శిటీలను ఏర్పాటు చేయడం మాత్రం ప్రశంసనీయమైన విషయం . గతంలో యూనివర్శిటీలకు మంజూరు ఇవ్వాలంటే కొంత ఇబ్బందికరంగానే ఉండేది, చాలా ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చేది . ఇప్పటికీ అనేక మంది మేధావులు కోరడం వల్ల దాని అవసరాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని హైదరాబాదు, కాకినాడ, అనంతపురం ప్రాంతాలలో యూనివర్శిటీలను ఏర్పాటు చేయడం అనేది సంతోషం . అయితే చాలా మంది పెద్దలు చెప్పినట్లుగా ఇళ్లు అలకగానే పండగ కాదు అన్నట్లుగా మౌలిక వసతులను, కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా కేవలం మంజూరులు ఇచ్చుకుంటూ పోతే తగిన ఫలితం రాదనేది నాకున్నటువంటి అభిప్రాయం . ఉదాహరణకు మా నల్గొండ జిల్లాలో మహాత్మాగాంధీ గారి పేరున ఒక యూనివర్శిటీని మన గౌరవ ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు . కాని ఇప్పుడు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే . ఏ విధమైన చర్యలు చేపట్టనటువంటి పరిస్థితి ఉన్నది . అదే విధంగా పెద్దలు పి.వి.నరసింహ్మారావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పోచంపల్లిలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ విద్యా సంస్థలను ఏర్పాటు చేశారు . వంద ఎకరాల భూమి అనేక రకాల భవనాలు ఉన్నాయి . కాని దాని యొక్క లక్ష్యం ఏమిటి? గ్రామీణ ప్రజలను అట్రాక్ట్ చేయడం, చైతన్యవంతం చేయడం, అదే విధంగా గ్రామీణ ఒత్తిడులను అధ్యయనం చేసి ఆ ఒత్తిడులకు ఒక సాంకేతిక పరిజ్ఞానం కల్పించి అనేక మందికి జీవనోపాధి కల్పించాలన్నది దాని యొక్క లక్ష్యం అధ్యక్షా . కాని వందల ఎకరాల భూమి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా అది నిరుపయోగంగా ఉండే పరిస్థితులు

వస్తున్నాయి . వాళ్లు చెబుతున్నారు సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలు ఇస్తున్నామని . నేను మా జిల్లా గురించి చెబుతున్నాను అధ్యక్షా. మహాత్మాగాంధీ యూనివర్శిటీ, స్వామి రామానంద తీర్థ విద్యాలయం అది విశ్వ విద్యాలయంగా మార్చాలని పెద్దలు పి.వి.నరసింహారావు గారు ఉన్నప్పుడు దానియొక్క లక్ష్యాన్ని ప్రకటన చేశారు, కాని ప్రయోజనం ఏంటి? జీతాలు లేకుండా మూతబడే పరిస్థితులు వస్తున్నాయి. ఇప్పుడు భయం ఏమిటంటే యూనివర్శిటీలు ఏర్పాటు చేయడం మంచిదే కాని దానికి ఇవ్వవలసిన బడ్జెట్ ఇచ్చి, కావలసిన ఫెసిలిటీస్ ఇచ్చి లక్ష్య సాధన కోసం పని చేస్తే మంచిదని, ఆ విధంగా చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను అధ్యక్షా .

Sri R. Venkatrama Reddy : Sir, Universities under territorial jurisdiction అని రాసిన తర్వాత, JNTU కు పేరే వ్రాశారు . అధ్యక్షా, నాకు ఇది అర్థం కావడం లేదు. All India level లో యూనివర్శిటీస్ అవుతున్నాయి కదా. University is not confined to Andhra Pradesh alone. ఇక్కడ ఉస్మానియా యూనివర్శిటీ ఉంది. జె.ఎన్.టి.యు ఉంది. ఇక్కడ ఈ మూడు జె.ఎన్.టి.యులు ఒక్క పేరు మీదే ఎట్లా ఉంటాయో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ పోచింపెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, నేను ఈ బిల్లును పూర్తిగా స్వాగతిస్తున్నాను. ఇప్పుడు నేను అడగబోయే ప్రశ్ననే వెంకట్రామారెడ్డిగారు అడిగారు. మూడు పేర్లు జవహర్‌లాల్ నెహ్రూ పేరుతోనే ఉన్నాయి . ఇంతకు ముందు యునివర్శిటీలను మార్చినట్లు ఇప్పుడు పేర్లు మార్చే అవకాశం ఏమైనా ఉందా? రెండవది ఎమ్మెల్సీలను నెగ్లెక్ట్ చేయడం సరైంది కాదు . దయచేసి ఎమ్మెల్సీలను అకామడేట్ చేయాల్సిందిగా కోరుతున్నాను .

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, విశ్వ విద్యాలయాలకు సంబంధించిన మూడు యూనివర్శిటీలను గురించి చెప్పారు. దానికి సంబంధించి మాయొక్క హర్షం వెలిబుచ్చుతూ ఒకటే చిన్న విషయం ఏమిటంటే మంత్రిగారు మాట్లాడుతూ మూడు ప్రాంతాలకు మూడు విశ్వ విద్యాలయాలను చేశాం అనే మాట చెప్పారు . కాబట్టి ఆయా ప్రాంతాలలో ఉండే ప్రొఫెసర్లు కాని ఇతర పోస్టులలో కాని ఆయా ప్రాంతాలలో ఉండే వారికి ఏమైనా రిజర్వేషన్ ఉంటుందా ? ఎందుకంటే విశ్వ విద్యాలయాలలో రిజర్వేషన్ అనేది లేదు . కాని ఇప్పుడు మాత్రం మూడు ప్రాంతాలకు వేరు వేరుగా విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి ఆయా ప్రాంతాల వారికి ప్రాధాన్యత వచ్చేటట్లుగా ఈ యొక్క చట్టంలో ఏమైనా అవకాశం కల్పించే వీలు ఉంటుందా అన్నది తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను .

SRI B. KAMALAKER RAO : I rise to support these two Bills relating to J.N.T.U. , because the Government has risen to the occasion and came to the conclusion and bifurcated the JNTU into three (3) Universities for specialized courses for Architecture and Town Planning. I welcome these two Bills and I would like to express my small experience here and there. I fully support most of the points raised by Shri Chukka Ramaiah Garu and Shri Srinivasulu Garu . The first

point is institutional development and faculty development. Starting Universities is one aspect. But while starting the Universities, we have the detailed faculty development as well. We go back to the history of Jawaharlal Nehru University. It was created when Sri P,V,.Narasimha rao when he was Chief Minister. He has created the Technical Education Department and he has appointed Mr. Madan Mohan as Technical Education Minister; there was no Technical Education Department anywhere in the country. It was the vision of the legend Shri Late P,.V.Narsimha Rao who foresaw the need of the Technical Education development. He has created the Ministry of Technical Education Department and has appointed Mr.Madan Mohan as the Minister for Technical Education. And the Jawaharlal Nehru Technical University is the result of his vision. It is giving good results to the society. It has spread to so many areas. The development of the Universities is giving fruits to the poorest of the poor of the Society,the weakest of the weak in the society, the people who live in the tribal areas, the people who live in the remote areas, they have to be given due importance in getting admissions in these Universities. Government has to take care of this aspect. While respecting the wishes of the Sri Srinivasulu, I give my own example. When Mr. P.V. Narasimha Rao was in Opposition in Parliament, he was the Member of Delhi University Academic Council. Members of Parliament were on the Boards of All India Medical Institutions of different Universities. Why not we take Members of Legislature to be on the Executive Committees of the Universities? That is why I request the Government to have some provision to accommodate Council Members as well. Thank you very much.

సా. 5.40

శ్రీ ఆర్. చెంగా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయాన్ని కాకినాడ, అనంతపురం, హైదరాబాద్‌లలో మూడు యూనివర్శిటీలుగా విభజించాలనే ప్రభుత్వ నిర్ణయానికి, హర్షాన్ని వ్యక్తం చేసినందుకు వారికి నా తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. చాలా మంది గౌరవ సభ్యులు మంచి, చక్కటి సలహాలు కూడా ఇచ్చారు. చాలా మంది సభ్యులు ముఖ్యంగా సామాజిక న్యాయం కలగాలని, యస్.సి., యస్.టి.ల కందరికి కూడ

మంచి స్థానం కల్గించాలనే ఉద్దేశాన్ని మాట్లాడారు. మిగతా సభ్యులు కూడా మౌలిక సదుపాయాలైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గాని, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ గాని, తరువాత ఫోకస్ తదితర వాటిని ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో ఏ, ఏ టాలెంట్స్ వున్నాయో వాటిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇది కూడా మంచి సలహా. మీకందరికి తెలుసు. ఇంతకు ముందే మొన్న ఒక రోజు నేను చెప్పాను. ఆక్స్‌ఫర్డ్ గాని, కేంబ్రిడ్జి గాని, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీలు గాని ఏర్పాటు చేసిన రోజే అభివృద్ధిలోకి రాలేదు. దానికి కావల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంత కూడ ప్రభుత్వం చాలా ఎంతో ఆసక్తితో చేయాలని, ఈ మూడు యూనివర్శిటీలను కూడా ఆర్కిటెక్చర్ యూనివర్శిటీతో సహా అన్నింటికి మౌలికమైన సదుపాయలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృత నిశ్చయంతో వుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అందుకే ప్రత్యేకంగా దీన్ని 'సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్సీ', జె.ఎన్.టి.యు. లో 'ది సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ' అన్ని యూనివర్శిటీల్లో కూడా పెట్టి దీనికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ధృడ సంకల్పంతో ఉన్న విషయం సభ్యులకందరికి కూడా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మీకందరికి తెలుసు. యూనివర్శిటీలో ఏమైనా అవకతవకలు జరిగినా, అక్కడ వున్న వారిపై ఏమైనా ఫిర్యాదులందినా, వైస్ ఛాన్సలర్ గాని లేక ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో గానీ, వాటిని రివ్యూ చేయడం కోసం ఛాన్సలర్, ఛాన్సలర్‌తో పాటు ప్రభుత్వం కూడా వుంటుంది కాబట్టి సెక్షన్ 42 ఆఫ్ ది యాక్ట్ ప్రకారం విచారణ కూడా కండక్టు చేయవచ్చును. తరువాత యు.జి.సి. గురించి గౌరవ సభ్యులు, శ్రీ చేరుపల్లి సీతారాములు గారు మాట్లాడారు. యు.జి.సి.లను కూడ అప్రూవ్ చేయడం జరుగుతుంది. యు.జి.సి. యాక్ట్‌లోని సెక్షన్ 52 (బి)ప్రకారం యు.జి.సి. యాక్ట్ దీనికి రికగ్నిషన్ ఇవ్వడానికి అన్ని యూనివర్శిటీల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' , 'జవహర్ నాల్డెజ్ సెంటర్స్' ను కూడా పెట్టడం జరుగుతుంది. ఎందుకు జె.యన్.టి.యు. అనే పేరు పెడుతున్నారు, పేరు మార్చ కూడదా అని కొంత మంది సలహా ఇచ్చారు. భారత దేశంలోని మన రాష్ట్రంలో వున్న హైద్రాబాద్ లో ఏర్పాటు చేసినటువంటి జె.యన్.టి.యు.కు మంచి పేరు ప్రతిష్టలున్నాయి. అటువంటి పేరు ప్రతిష్టలను అదే పేరుతో ఏర్పాటు చేసినటువంటి కాకినాడ జె.యన్.టి.యు.కు గాని, అనంత పురం జె.యన్.టి.యు.కు గాని, హైద్రాబాద్ జె.యన్.టి.యు.కు గాని అన్నింటికి మంచి విలువ వస్తుందనే ఉద్దేశంతో జె.యన్.టి.యు. అని నామకరణం చేయడం జరిగింది. ఎందుకంటే ఈ సందర్భంగా మనం ఒకటి గుర్తుకు తెచ్చుకోవాలి. ఏమిటంటే మన దేశ మొట్ట మొదటి ప్రధాని, జవహర్ లాల్ నెహ్రూ వంటి మహానుబావుడు గారి ఆలోచనలకు, ఆశయాలకనుగుణంగా ఈ పేరు పెట్టడం జరిగింది. Section 39 provides 'Right of appeal against the decision of any officer'. తరువాత మండలి సభ్యులకు ఎకడమిక్ కౌన్సిల్‌లో అంటే 'సెనెట్' లో ప్రాతినిధ్యం ఉండాలని చెప్పి గౌరవ సభ్యులు కోరారు. ఎట్లాగు శాసన సభ్యులకు చాలా మందికి కూడా యూనివర్శిటీల్లో ప్రాతినిధ్యం ఇవ్వబడింది. తప్పకుండా ఈ విషయాన్ని కూడా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి: సార్, పరిశీలన స్థాయి దాటి పోయింది. తప్పక చేస్తామనే విషయాన్ని సభకు తెలియజేయండి. అమెండ్‌మెంట్ పెట్టండి.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేదేమిటంటే తప్పక సెనెట్‌లో సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించబడుతుంది. This is my assurance. (సభలో నవ్వులు,

చప్పుట్లు). తరువాత అమెండ్‌మెంట్ చేయడం జరుగుతుంది. We can bring any number of amendments at any time. Architecture, Fine Arts University ల్లో ఏ,ఏ సబ్జెక్టులు పెట్టాలని సభ్యులు అడగడం జరిగింది. Architecture లో, అర్బన్ ప్లానింగ్, ఇంటర్న్యూ డిజైన్, ఇంకా ఎన్విరాన్‌మెంట్ ప్లానింగ్, యానిమేషన్ ఇవన్నీ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇదివరకే చెప్పడం జరిగింది. ఇంకా ఫిల్మ్ ఆటోగ్రఫీ, పెయింటింగ్ వంటి సబ్జెక్టులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఏర్పాటు చేయడమే కాకుండా ఆర్కిటెక్చర్ యూనివర్శిటీగా మంచి పేరు, ప్రఖ్యాతులు సాధించాలని ప్రభుత్వ ముఖ్యోద్దేశం. ఈ విధంగా సభ్యులు ఇచ్చినటువంటి చక్కని సలహాలను కూడా ప్రభుత్వం పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటుందని సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. చాలా సంతోషంగా వుంది. ఈ నాలుగు యూనివర్శిటీలైనటువంటి జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చరల్ యూనివర్శిటి, జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటి, హైద్రాబాద్, కాకినాడ, అనంతపురం మనకు పేరు ప్రఖ్యాతులు సాధించిపెట్టడానికి ప్రభుత్వం పెద్ద యెత్తున కృషి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తూన్నాను. ముఖ్యంగా గౌరవ ముఖ్య మంత్రి గార్కెన డా.వై.యస్.రాజశేఖరరెడ్డి గారి ముఖ్యోద్దేశం కూడా జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ దేశంలోనే మంచి పేరు సంపాదించాలనే ఆకాంక్షతో ఉన్నారు కాబట్టి తప్పక ఇది జయప్రదం అవుతుందని ఆశిస్తూ గౌరవ సభ్యులు దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is :-

"That the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill 2008 (L.C. Bill No. 4of 2008) be taken into consideration"

( Pause)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 47, Schedule, Clause 1 , Enacting Formula and Long Title**

MR. CHAIRMAN : There are no amendments to Clauses 2 to 47 , Schedule, Clause 1, Enacting Formula and Long Title.

The question is:--

"That Clauses 2 to 47, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

Motion moved.

( Pause)

The Motion was adopted and Clauses 2 to 47, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. CHAIRMAN : I shall now request the Minister for Law & Courts to move the motion for passing the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008 (L.C. Bill no. 4 of 2008)

SRI R. CHENGA REDDY : Sir, I beg to move:-

“That the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008( L.C. Bill no. 4 of 2008) be passed.

MR.CHAIRMAN : Motion moved. The question is:--

“That the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill 2008 (L.C Bill no. 4 of 2008) be passed. “

( Pause )

The motion was adopted and the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill 2008 (L.C. Bill no. 4 of 2008) was passed.

**సా.5.50**

MR.CHAIRMAN: The question is :

“That the Jawaharlal Nehru Technological Universities Bill, 2008 be taken into consideration”.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.CHAIRMAN: I shall now put the Clauses to vote.

**CLAUSES 2 TO 47, SCHEDULES I & II, CLAUSE 1. ENACTING FORMULA AND LONG TITLE.**

MR.CHAIRMAN: The question is:

“That Clauses 2 to 47, Schedules I&II, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill”.

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 47, Schedules I&II, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI R.CHENGA REDDY: Sir, I beg to move:

“That the Jawaharlal Nehru Technological Universities Bill 2008, be passed”.

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Jawaharlal Nehru Technological Universities Bill 2008 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: Now, there are three Bills, L.A.Bill No. 23 of 2008; L.A.Bill No. 24 of 2008 and L.A.Bill No. 25 of 2008.

(iii) 2008, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారితపన్ను (2వ సరవరణ) బిల్లు.

(శాసన సభ ఆమోదించిన విధంగా.)

(iv) 2008, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను విధింపు (సవరణ) బిల్లు.

(శాసన సభ ఆమోదించిన విధంగా.)

(v) 2008, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ) బిల్లు.

(శాసన సభ ఆమోదించిన విధంగా.)

THE ANDHRA PRADESH VALUE ADDED TAX (SECOND AMENDMENT) BILL, 2008 L.A.BIIL NO. 23 OF 2008.

Sri KONATHALA RAMAKRISHNA (Minister for commercial taxes) : Sri, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved.

Now Minister will move the Bill L.A. 24 of 2008.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now salient features of the three bills.

శ్రీ కొణతల రామకృష్ణ (వాణిజ్య పన్నుల శాఖా మంత్రి) ః అధ్యక్షా, ఈ మూడు బిల్లులు చాలా చిన్న బిల్లులు. వాటి విషయంలో డెఫినిషన్, టర్నోవర్ మరియు ఏజంట్స్‌కు సంబంధించి, తరువాత స్పెషల్ ఎకనమిక్ జోన్ ఏదైతే వుందో దానిని జీరో రేటెడ్‌కి ఎగ్జెంప్టెడ్‌గా మార్చే ఒక ప్రొవిజన్ తీసుకురావటం, అదేవిధంగా ట్యాక్స్ కలెక్షన్ సోర్స్, వర్క్స్ కాంట్రాక్ట్స్‌కి సంబంధించి వెసులుబాటు కల్పించాలని, ఇంకాసింప్లిఫై చేయాలనిచట్టంలో కొన్ని మార్పులు తీసుకురావడం, తరువాత ఓవర్‌డ్రాఫ్ట్ ఫెసిలిటీ వున్న వారికి దానిని అటాచ్ చేయటం, అన్‌రిజిస్టర్డ్ డీలర్స్‌కి వ్యాట్ ట్యాక్స్ రీఫండ్ ఇవ్వాల్సివుందో అది సాధ్యపడేవిధంగా చేయటం కోసం ఎమెండ్‌మెంట్ తేవటం, తప్పుడు డిక్లరేషన్ ఇచ్చిన వారిపై పెనాల్టీ చేయటానికి అవసరమైన క్లాజులు పెట్టటం, దానితో పాటు డొమెస్టిక్ ఇండస్ట్రీస్‌ను ప్రొటెక్ట్ చేయాలన్న ఆలోచనతో అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ అంటే స్ప్రేయర్స్ వంటి వాటి కెపాసిటీ కంటే ఎక్కువ కెపాసిటీ వున్నవాటిని ఎగ్జెంప్ట్ చేయాలని, బ్యాటరీ ప్రొడక్ట్స్‌తో పాటు కోకోనట్, కోప్రా వంటి వాటికి ట్యాక్స్ రద్దు చేయాలని,మరియు ఈస్ట్, జెల్ వంటి వాటికి ప్రస్తుతమున్న ట్యాక్స్ 12.5శాతం నుంచి నాలుగు శాతానికి తగ్గించే అమెండ్‌మెంట్....... ఇటువంటి ముఖ్యమైనవి బిల్లు నెంబర్ 23 ద్వారా గ్వౌరవ సభ్యుల ఆమోదానికి తీసుకురావటం జరిగింది. అంతేకాకుండా బిల్లు నెంబర్ 24 ద్వారా ఇప్పుడున్న మెటార్ వెహికల్ ఎంట్రీట్యాక్స్, 1996 చట్టం ప్రకారం వారు చెల్లించిన ఎంట్రీట్యాక్స్‌లో వారు కట్టిన వ్యాట్‌ట్యాక్స్‌ను దానితో పాటు సెంట్రల్ సేల్స్ ట్యాక్స్‌ను అడ్జస్ట్ చేయటానికి కావలసిన ప్రొవిజన్స్ ఈ బిల్లు నెంబర్ 24 ద్వారా ద్వారా చేపట్టటం జరిగింది. ఇక బిల్లు నెంబర్ 25లో ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌కు సంబంధించి ఒక అమెండ్‌మెంట్ తీసుకురావటం జరిగింది. పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ స్థానిక సంస్థలకు వచ్చేవిధంగా రెవిన్యూను ప్రొటెక్ట్ చేయాలని, అంతేకాకుండా ఎన్‌ఫోర్సింగ్ ఏజన్సీస్‌కి రెవిన్యూ కలెక్ట్ చేసే అధికారాలతో పాటు రెవిన్యూ రికవరీ యాక్ట్ క్రింద ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌ను కూడా ప్రొవిజన్ కల్పించటం కోసం మార్పులు తీసుకురావటం జరిగింది. ఆర్ ఆర్ యాక్ట్ క్రింద గతంలో కలెక్టర్లకు వున్న అధికారాల స్థానంలో ప్రస్తుతం కమర్షియల్ ట్యాక్సెస్ డిప్యూటీ కమీషనర్లకు, తాసీల్దార్ల స్థానంలో డెప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లకు ఆథరైజ్‌చేస్తూ మార్పులు తీసుకురావటం జరిగింది. వీటన్నిటినీ గౌరవ సభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.ఈ బిల్లులను చర్చ లేకుండా ఆమోదిస్తే సంతోషిస్తాను.

శ్రీ దాడి వీరభద్ర రావుః సార్, మంత్రి గారు చెప్పినదానితో మేం కన్విన్స్ అయ్యాం.

SRI B.KAMALAKER RAO: I support these Bills because they are the need of the hour for balancing the Act of the Commercial Taxation. The first Bill ie., Bill No. 23 of 2008 is the necessity because the Central Government has created a new policy.

(INTERRUPTION)

MR.CHAIRMAN: Minister has to answer this not myself.

SRI B.KAMALAKER RAO: Sir, there are points to be seen, if opposition does not have the points, one cannot help them. I would like to make some suggestions.

MR.CHAIRMAN: Any useful suggestions you can give.

SRI B. KAMALAKER RAO: Certainly Sir.

SRI MALKUD MANIK RAO: There are so many loopholes. Can the Department set them right? I requested the Minister to open a D.C. Office at Tandur. This is the suggestion, how best can you set the things right.

SRI B. KAMALAKER RAO: I come with some point of views supporting the Government Bill No. 23 of 2008, created by the Central Government for creation of Special Economic Zones. Because of this Act, all the states got the necessity of amending their respective commercial tax activities and our Government has added one more provision of contract into this. The industrial people should engage workers through the Contract labourers . This is the very good Act, because this Act is utilizing the undue advantage taken by the labour contractors and the work contractors. Coming to Bill No. 24, I would like to give my point of view, because it has got avenues. For eg. If you take Maruti Manufacturing Company it has got its manufacturing unit in Gurgoan, there the sales tax is very very less. People go to Gurgoan purchase there and get it to the A.P. But people at Delhi purchase at lesser tax and get it transferred here. I got my experience Sir. I purchased a car in Delhi about 10 years back. Got it here. I was to pay life tax there as well as Rs. 40,000 here. It was double taxation. This Act neutralizes that. That's why it is necessary. One more ambit is there. There are manufacturing units, if you take corolla, they got manufacturing units in Karnataka (Bangalore). People from Andhra Pradesh book cars in lumpsum in Bangalore and get them here and pay tax here. This is one Act, where the Commercial Tax Department further have to see, whether people getting the cars from there are they paying the tax here, or not. This is one issue, I would like to get to Government to examine. But, otherwise, it is very good Act for use of Motor Vehicle for common people. This is the balancing Act. Third point is related to exhibitors Sir. I have to remind that, I have raised this issue earlier. Minister was forthcoming with so many replies. Exhibitors were enjoying the tax benefits because of the anamoly. Now, there is more focus on cinema people. In Cinema field people come through different avenues. The exhibitors and the cinema theatre owners, they try to be smart in avoiding taxes to Commercial Department. Thus, we have to conduct a seminar on this aspect. Cinema Industry Vs. Commercial Taxes. What sort of malpractices cinema industries following? What sort of remedial measures the Government is applying? Sir, five to ten minutes time is not sufficient to discuss this point. So, I request the Minister to conduct a Seminar on this subject, may be in due course of time. Thank you Sir.

సా. 6.00

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, 23 వ బిల్లుకు సంబంధించి, తెలుగు ప్రతి 20 వ పేజీలో – "కొన్ని ప్రయోజనాల నిమిత్తం ఏదేని ప్రత్యేక ఆర్థిక మండలిలో నెలకొల్పిన యూనిట్‌కు సరుకుల అమ్మకంపై పన్ను మినహాయింపు"– అని వున్నది. ఇప్పటికే సెజ్‌లకు అనేక రాయితీలు ఇస్తున్నాం . ఇప్పుడు మళ్లీ అది ఎందుకు ఇవ్వాలన్నది నా అభిప్రాయం . మిగతావన్నీ ఓ.కె. దీని గురించి పునరాలోచించవలసిందిగా నాకున్న అభిప్రాయం .

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్సుకు సంబంధించిన బిల్లు నెంబర్ – 25 ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఇంతకు ముందు మంత్రిగారు చెప్పారు . లోకల్ బాడీస్‌కు ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్సులో 90 శాతం, 7 శాతం ఫిల్మ్ కార్పోరేషన్‌కు , కలెక్షన్ ఛార్జెస్ క్రింద 3 శాతం కమర్షియల్ డిపార్టుమెంటుకు కేటాయించారు. మొత్తం మీద లోకల్ బాడీస్‌కు మంచిగా నిధులు వచ్చేలా చేశారు. దీని మీద కొన్ని సవరణలు తీసుకొచ్చారు. మీకు తెలియందేమీ లేదు అధ్యక్షా . సినిమాకు వచ్చిన వాళ్లు చెత్తాచెదారం ఆ థియేటర్‌లోనో , బయటో పడేస్తే, లోకల్‌గా వుండే మున్సిపాలిటీస్ దాన్నంతా శుభ్రం చేసి, ఆ చెత్తను దూరంగా తీసుకెళ్లి పోయడానికి డబ్బులు అవసరం . లోకల్ బాడీస్‌ను సపోర్ట్ చేస్తూ, వాటిని బలోపేతం చేసే చర్యగా నేను భావిస్తున్నాను. అందులో మూడు యాక్ట్‌లు ఇన్వాల్వ్ అయ్యాయి. ఎంటర్‌టైన్‌మెంటు యాక్ట్‌ను 1939 లో తీసుకొచ్చినప్పటికీ, 1864 లో చేసినటువంటి రెవెన్యూ రికవరీ యాక్ట్‌లో వున్న ప్రొవిజన్స్‌ను దీంట్లో కల్పించడానికి బిల్లు తీసుకొచ్చారు. దీంట్లో 10–ఎ, 10–బి, 10–సి లను తీసుకొచ్చారు. 10–ఎ లో తహసీల్దారు స్థానంలో డిసిటిఓ ను వేస్తున్నారు. 10–బి లో collection of arrears from the third party, 10-సి లో ఎవరైతే బాకీ వున్నారో , అతని ఆస్తుల మీద ఫస్ట్ పర్సన్ ప్రయారిటి వుండేలా తీసుకొస్తున్నారు. లోకల్‌బాడీస్‌కు వచ్చే నిధులను పెంచడానికి తీసుకొచ్చినటువంటి యాక్ట్ కాబట్టి, కమర్షియల్ డిపార్టుమెంటు యొక్క హ్యాండ్స్‌ను స్ట్రెంగ్తెన్ చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కనుమూరి బాపిరాజు : ఛైర్మన్ సార్, ఈ హౌస్ యునానిమస్‌గా ఈ బిల్లులను పాస్ చేయాలని కోరుకుంటున్నాను. మంత్రిగారు సింపుల్ బిల్స్ అన్నారు, యూజ్‌ఫుల్ బిల్స్ అని అన్నారు. అది అక్షరాలా నిజం . రెండు దశాబ్దాల క్రితం ఈ మంత్రి పదవి నేను చేసి వున్నాను కాబట్టి నేను పర్సనల్‌గా లెగడం ధర్మమని లేచాను. మంత్రిగారు ఈ పదవిని టేకప్ చేసినప్పటి నుంచీ ట్యాక్స్ పెంచకుండా, వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్‌తో చక్కగా ఆదాయం పెంచుకుంటూ వచ్చారు. నేను మంత్రిగా వున్నపుడు కేవలం రూ. 2వేల కోట్లు మాత్రమే ఉండేది, ఇప్పుడు అది రూ. 20 వేలకు పైగా వచ్చింది. ఎవ్వరినీ వేధించకుండా, కొబ్బరి మీద ఆరోజు నేను తగ్గించాను. First time in the country, existing tax ను 50 శాతం తగ్గిస్తూ, effective vigilance will give more revenue అని కేబినెట్‌లో ఒప్పించి చేయడం జరిగింది. ఒక ప్రక్క బెంగుళూరులో ఎలక్ట్రానిక్ గూడ్స్ మీద ట్యాక్స్ రెండు శాతం వుంటే మనది 13 శాతం వుండేది. దాన్ని తర్వాత మనం కూడా రెండు శాతానికి తగ్గించడం జరిగింది. నేను ఆయనలాగా చదువుకోలేకపోయినా, కేవలం యస్‌యస్‌యల్‌సి స్టూడెంట్‌ను అయినప్పటికీ, కామన్ సెన్స్‌తో ఆనాడు ముఖ్యమంత్రి, అధికారులు సహకారంతో హైయస్ట్ రెవెన్యూ సంపాదించిన క్రెడిట్‌ను సంపాదించుకోగలిగాను. ఈరోజు రాజశేఖర్ రెడ్డిగారి కేబినెట్‌లో వున్న ఈ మంత్రిగారు, నేను తగ్గించిన దాని కంటె కూడా టోటల్‌గా తగ్గించుకుంటూ, honest minister గా పేరు పొందారు. నీతి, నిజాయితీ గల వ్యక్తులను వెలుక్కోవడం(వెతుక్కోవడం) కష్టమైన ఈరోజుల్లో, నీతిమంతుడుగా వుంటూ ఎక్సైజ్ మరియు కమర్షియల్ వంటి డిపార్టుమెంట్లను నిర్వహిస్తున్న మహానుభావుడు రామకృష్ణ గారు. నేను సెపరేటుగా ఈ రెండు శాఖలను నిర్వహించాను. కానీ ఈయన రెండింటినీ ఒకేసారి నిర్వహిస్తున్నాడు. నీతి, నిజాయితీ గల వారు బూతద్దం పెట్టి వెతికినా దొరకని ఈ రోజుల్లో ఒక honest minister ను నియమించిన రాజశేఖర్ రెడ్డిగారిని అభినందిస్తూ, ఈ గవర్నమెంటుకు కీర్తి

తీసుకొస్తున్నందుకు మినిష్టర్‌గారిని మనస్ఫూర్తిగా అప్రిషియేట్ చేస్తున్నాను. అధ్యక్షా, గతంలో అపోజిషన్ పార్టీలో డెప్యూటీ లీడర్‌గా వుంటూ, గవర్నమెంటులో ఈ డిపార్టుమెంటును నిర్వహించిన ముద్రగడ పద్మనాభం, అశోక్ గజపతిరాజుల నీతి, నిజాయితీలను అప్రిషియేట్ చేశాను. నైతిక విలువలుండి వారిని అప్రిషియేట్ చేయగలిగాను. ఈరోజు నా అదృష్టం, మా గవర్నమెంటులో ఒక మహానుభావుణ్ణి అప్రిషియేట్ చేసే అదృష్టం నాకు కలిగింది. దాడి వీరభద్రరావుగారు ముందే సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. సీతారాములు గారు మాట్లాడుతూ ఈ కొంత మినహాయింపు కూడా ఎందుకు ఇవ్వాలని అంటున్నారు . మీరు(కమ్యూనిస్టులు) ఎప్పుడైనా ఎక్కువ ట్యాక్స్ వేస్తే ఏడుస్తారు గానీ, ట్యాక్స్ తగ్గిసే కూడా ఏడ్వడం మొదటిసారి చూశాను. ఈ మంత్రి వున్నంత కాలం, సజావుగా ఏదైనా డిస్‌కషన్ చేసే అవకాశం వచ్చినందుకు హృదయపూర్వకంగా సభకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, అలాగే మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, బాపిరాజుగారు చెప్పినట్లు మంత్రిగారు చాలా సింపుల్‌గా వుంటారు . సింపుల్ బిల్స్‌ను ప్రవేశపెట్టారు. నేను ఈ బిల్స్‌ను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. అయితే చివరి పేజీలో – రూ. 10 లక్షల రెవెన్యూ నష్టం వాటిల్లవచ్చునే అంచనా వేయడం జరిగిందని పేర్కొన్నారు . కొంచెం నాకు అర్థం కాలేదు., వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

సా. 6.10

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ మరొకసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు. అందరూ ఏకగ్రీవంగా ఈ బిల్లును అంగీకరిస్తూ కొన్ని ముఖ్యమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్ని పార్టీల సభ్యులు పార్టీలకు అతీతంగా అంగీకరించారు. అంతేకాకుండా ఈ హౌసులో నా కంటే ముందు ఈ శాఖను చూసిన నాగేశ్వరరావు గారు, బాపిరాజు గార్ల అనుభవాలను తప్పనిసరిగా తీసుకుంటాము. వారు చూపిన మార్గంలోనే ఇప్పుడు కూడా వెడుతున్నాము. నాగేశ్వరరావు గారు చెప్పింది తప్పకుండా తీసుకుని, తాండూరుకు సంబంధించి, లాప్సెస్ ఏవైతే ఉన్నాయో, వాటిని సరిచేసి, సెంట్రలైజ్ చేయాలనే ఆలోచనతో ఆఫీసెస్ తగ్గించి, ట్రేడర్సుకు సాధ్యమైనంతవరకూ డిపార్టుమెంటు దూరం ఉండాలనే ఆలోచనతో ఇంటరేక్షన్ డీలర్సుకి డిపార్టుమెంటుతో తగ్గించాలన్న ఆలోచనతో ఆన్‌లైన్ కనెక్టివిటీ పెట్టుకుని టాక్సు పేమెంట్, ఫారమ్సు డౌన్‌లోడ్ చేసుకునే ఫెసిలిటీతో ఇది చేశాము. అక్కడ ఉన్న చెక్‌పోస్టును స్ట్రింగ్దెన్ చేయాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా స్ట్రింగ్దెన్ చేయడం జరుగుతుంది.

కమలాకరరావు గారు మాట్లాడుతూ ఎస్‌ఇజడ్‌లకు సంబంధించి, ఏవైతే చర్యలు తీసుకున్నామో వాటిని వెల్‌కమ్ చేశారు. సీతారాములు గారు వీటికి సంబంధించి, ఫరదర్‌గా ఇవ్వడం అనవసరమేమో అన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది యూనిఫామ్‌గా దేశం అంతా పెట్టిన యాక్టు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు అనుగుణంగా ఇక్కడ కూడా సవరించాల్సిన అవసరం ఉంది. అన్ని రాష్ట్రాలలో ఒకే ప్రాతిపదిక మీద ఎస్‌ఇజడ్‌లు ఉన్నాయి. వాటికి అనుగుణంగా ఈ సవరణలు తీసుకురావడం జరిగింది.

ఎస్ఇజడ్‌ల వల్ల స్థానికంగా ఉన్న 100% పై దేశాలకు ఎగుమతి చేసేవి తప్ప డొమెస్టిక్ మాన్యుఫేక్చరర్‌కి ఇబ్బంది లేకుండా పోటీ పడే పరిస్థితి, ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవడం జరిగింది.

ఎంట్రీ టాక్సు ఏ రాష్ట్రంలో ఎక్కడా టాక్సు కట్టినప్పటికీ సిఎస్‌టి సెటాఫ్ ఇచ్చే అవకాశాన్ని కల్పించడం జరిగింది. దీని వల్ల డబుల్ టాక్సేషన్ లేకుండా ఉండే విధంగా వెహికిల్సు కొన్నవారికి గాని, ఓనర్సు గాని, అది ట్రాన్స్‌ఫర్ చేసే వారికి గాని దీని వల్ల మేలు జరుగుతుంది.

ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు విషయంలో కొంతమందికి ఎక్స్‌ప్లాయిటేషన్ జరుగుతోంది, కొంత టాక్సు రెవిన్యూ ఎఫెక్ట్ అవుతుందని చెప్పారు. అది వాస్తవమే. ఈ ప్రభుత్వం వచ్చేక ఎంటర్‌టైన్‌మెంటు టాక్సు సమూలమైన మార్పులు తెచ్చి, శ్లాబ్ సిస్టం పెట్టి, టాక్సు రేట్సు పెట్టడం జరిగింది. ఇప్పుడు కూడా టాక్సు రేట్సు పెట్టేటప్పుడు, కొత్త సినిమాలు వేసి, పాత సినిమాలని చెప్పి, టాక్సు తగ్గించమనడం వాళ్ల వల్ల స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయం తగ్గిపోయే ప్రమాదం కలుగుతోంది. అందువల్ల దీనిలో సమూలమైన మార్పులు తెచ్చి, టాక్స్ రెవిన్యూ కాపాడుకోడానికి ఎంటర్‌టైన్‌మెంటు టాక్సులో కాపాడుగలిగితేనే స్థానిక సంస్థలు బాగా పని చేసే అవకాశం ఉంటుంది. త్వరలోనే వీటికి సంబంధించిన సమగ్రమైన మార్పులతో ఎంటర్‌టైన్‌మెంటు టాక్సు మార్పులు తెచ్చే కార్యక్రమం తీసుకోవడం జరుగుతుంది.

మోహనరెడ్డి గారు మాట్లాడుతూ ఫైనాన్స్ స్టేట్‌మెంట్ పది లక్షలు నష్టం వస్తోందని వివరణ ఇవ్వమని తెలియబరిచారు. బహుశా ఇది అంచనా మాత్రమే. ఫైనాన్సు స్టేట్‌మెంటులో ఇప్పుడు తీసుకున్న చర్యల వల్ల ఓవరాల్‌గా డిపార్టుమెంటుకి ఎంత రెవిన్యూ తగ్గుతుందని అంచనాలున్నాయి. వాటితో రెవిన్యూ పెరగడానికి, రెవిన్యూ తగ్గడానికి కొన్ని ఉన్నాయి. ఇవన్నీ నెట్‌గా రూ.10 లక్షల రెవిన్యూ నష్టం వస్తోందని తెలియజేశారు. రెవిన్యూ తగ్గుతుంది ఓవరాల్ ఎఫెక్టు వల్ల ఈ సవరణ తీసుకురావడం వల్ల. అంచనాగా రూ.10 లక్షలు పెట్టాము గాని, అది ఇంకా ఎక్కువ కావచ్చు, తక్కువ కావచ్చు. ఇవి ముఖ్యమైన మార్పులు.

బాపిరాజు గారు కొన్ని విషయాలు చెప్పారు. వారికి, గౌరవ సభ్యులకు మరొకసారి మీ ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఈ విధంగా ఉండాలని గౌరవ పెద్దల ఆశీస్సులు ఉండాలని కోరుతున్నాను.

MR.CHAIRMAN: The question is:

That "the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.CHAIRMAN: I shall now put the Clauses to vote.

**CLAUSES 2 TO 14, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: The question is:

"That Clauses 2 to 14, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

"The motion was adopted and Clauses 2 to 14, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill".

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment ) Bill, 2008 be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment ) Bill, 2008 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.CHAIRMAN: I shall now put the Clauses to vote.

**CLAUSE 2, CLAUSE 1, ENCTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

"The motion was adopted and Clasue 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill".

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Adnhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill 2008 be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Adnhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill 2008 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.CHAIRMAN: Now, I shall put the Clauses to vote.

**CLAUSES 2& 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

"The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill".

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: Now Minister for Co-operative will move the bill

(vi) 2008, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) బిల్లు.

(ఎల్.సి. బిల్. నెం. 6)

SRI MOHD. FAREEDUDDIN (MINISTER FOR CORPORATION) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now sailent features of the bill.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : సార్, ఇది చాలా సింపుల్ బిల్. చిన్న బిల్లు. 2000 వ సంవత్సరం నుంచి కంటిన్యూస్‌గా ఎమెండు చేసుకుంటూ వస్తున్నాము. గ్రామీణ విద్యుత్ సరఫరా, సహకార సంఘాలకు సంబంధించిన బిల్లు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం సెక్షను 32.7 ప్రకారం పర్సన్ ఇన్‌ఛార్జిని 3 సంవత్సరాల వరకూ ప్రభుత్వ పూర్వ అనుమతితో రిజిస్ట్రార్ మొత్తం 6 సంవత్సరాల వరకూ తగిన కారణాలు చూపుతూ ప్రభుత్వం నియమించే వీలుంది. ఈ 6 సంవత్సరాల గరిష్ట పరిమితి దాటినందున యాక్ట్ నెం.32/1998లో ఆంధ్రప్రదేశ్ రూరల్ ఎలక్ట్రిసిటీ కోఆపరేటివ్ సొసైటీస్ టెంపరరీ ప్రొవిజన్ చట్టం ద్వారా సెక్షను 32.7 నుంచి మినహాయింపు నిచ్చారు. తద్వారా పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీ పదవీ కాలం తేది 31-3-2000 సంవత్సరం నాటికి పూర్తి అయింది. దాని తర్వాత కాలపరిమితిని సంవత్సరాల వారీగా పొడిగిస్తూ, చట్టం తీసుకురావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరు ద్వారా ఆర్డినెన్సు నెం.4/2008 తేది 12-6-2008 ద్వారా ఆంధ్రప్రదేశ్ రూరల్ ఎలక్ట్రిసిటీ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్టు 1998కు సవరణ తీసుకువస్తూ, పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీ పదవీ కాలాన్ని తేది 31-3-2009 వరకూ పొడిగింపు చేశారు. ఇట్టి ఆర్డినెన్సుకు చట్టబద్ధతను తీసుకురావడానికి గాను ప్రస్తుత బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. సభ్యులను కోరుతున్నాను. దయచేసి చర్చ లేకుండా దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

సా. 6.20

**శ్రీ ఆర్. వెంకట్రామిరెడ్డి : అధ్యక్షా, గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలు మన ప్రాంతంలో అన్ని చోట్లా బాగా నడుస్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకొన్న చర్యలను సమర్థిస్తున్నాను. అధికారేతర పర్సన్ ఇన్‌ఛార్జిలను పెట్టారు. రెస్కోల్లో ఎన్నికలు జరగడం లేదు.** వారు కోర్టుకి వెళుతున్నారు. స్టే తెస్తున్నారు. **కానీ** functioning of the society itself will be in

danger, if the Government does not act in this way. So, I fully support the bill. **ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల మంచి జరుగుతుందని ఆశిస్తూ, ఈ బిల్‌ని సమర్థిస్తున్నాను.**

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ బిల్‌ని మేము వ్యతిరేకిస్తున్నాము. ఎన్నికలు లేకుండా చేయడం చేయడమన్నది ప్రజాస్వామ్య విరుద్ధం. ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారం ఎన్నికలు జరగాలి. అందులో లోపాలు జరుగుతున్నాయని ఎన్నికలు జరగకుండా ఆర్డినెన్స్‌ని తీసుకురావడం దారుణమైన విషయం. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్‌ని మేము సమర్థిస్తున్నాము. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్ని 'రెస్కో'లు ఉన్నాయి? వాటిలో ఎన్ని లాభాల్లో, ఎన్ని నష్టాల్లో నడుస్తున్నాయి? వీటన్నిటిని ట్రాన్స్‌కో లో విలీనం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? లేక లాభాలు వచ్చిన వాటినే కలుపుతారా? లేక నష్టాలు వచ్చిన వాటిని కలుపుతారా ? ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఈ ప్రభుత్వం ఎన్ని రోజుల్లో విలీనాన్ని పూర్తి చేస్తారు. 2004 నుండి వీటిని రెన్యువల్ చేస్తూ వస్తున్నాము. దీనికి తొందరగా ఫుల్‌స్టాప్ పెట్టే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా?

SRI B.KAMALAKER RAO :It is a very simple and intermediate Bill Sir. This is a transition bill, because the Government is considering the important issue of having the RESCOS (Rural Electrical State Cooperative Societies) as independent institutions or to merge them with the A.P.Transco. Therefore, as the said issue is under the active consideration of the Government, the Government has come forward with a suitable amendment before this august House. For that purpose, they need some more time to take a decision either this side or that side. Once, the Government takes a decision, they should come with a comprehensive bill in this regard. Till then, this is the amendment. That's why, there is no need of anymore discussion on this. I request the Hon'ble Members, through you, to support this Bill unanimously.

శ్రీ మహమ్మద్ ఫరీదొద్దీన్ : అధ్యక్షా, రాష్ట్రంలో స్థాపించబడిన 9 గ్రామీణ విద్యుదీకరణ సహకార సంఘాలలో ఐదు సంఘాలు ఆత్మకూరు, కదిరి (తూర్పు), కదిరి (పడమర), జోగిపేట, రాయచోటి రెస్కోలను ఏ.పి. ట్రాన్స్‌కోలో విలీనం చేయబడినవి. మిగిలిన నాలుగు కుప్పం చిత్తూరు జిల్లా, అనకాపల్లి విశాఖపట్టణం జిల్లా, చీపురు పల్లి, విజయనగరం జిల్లా రెస్కోలు సహకార శాఖ అధీనంలో పర్సన్ ఇన్‌ఛార్జీలతో నడుస్తున్నాయి. సెస్ సిరిసిల్లా సంఘానికి 2007లో ఎన్నికలు కాబడి పాలకవర్గంతో నడుస్తోంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : టోటల్ ఎన్ని సొసైటీలు లాభాల్లో ఉన్నాయి?

శ్రీ మహమ్మద్ ఫరీదొద్దీన్ : అధ్యక్షా, 9.3.2007న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నాలుగు విద్యుత్ సహకార సంఘాలను సంబంధిత డిస్కామ్, ఎ.పి. ట్రాన్స్‌కోలో విలీనం చేయడానికి నిర్ణయించి మెమో నెం. 213 తేదీ 9.3.2007 సహకార శాఖ జారీ చేయడం జరిగింది. విలీనానికి సంబంధించి నియమ నిబంధనలను ఎనర్జీ శాఖ వారికి లేఖ పంపగా, వారు డిస్కామ్ వారి అభిప్రాయాలను తెలియజేయాల్సిందిగా లేఖ వ్రాశారు. It is under process. వారి రిపోర్టు వచ్చిన తరువాత ఫైనల్ రిపోర్టు చేస్తారు. కొన్ని సొసైటీలో ఆల్‌రెడీ జాబ్స్ రెగ్యులరైజ్ చేశారు. టెంపరరీ జాబ్స్‌పై కొంత మంది

ఉన్నా, ఆల్‌రెడీ వారు జాబ్స్ రెగ్యులరైజ్ చేస్తున్నారు కాబట్టి సొసైటీలు విలీనం చేసే చర్య అది కూడా ప్రాసెస్‌లో ఉంది. దాని ఫైనల్ రిపోర్టు రాగానే తగు విధంగా చర్యలు తీసుకొంటాము.

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) Bill, 2008 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.CHAIRMAN: Now, I shall put the Clauses to vote.

CLAUSES 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.CHAIRMAN: The question is:

"That the Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

"The motion was adopted and Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI MOHD. FAREEDUDDIN: Sir, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) Bill be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) Bill be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: The House adjourned to meet again tomorrow at 10 a.m.

(THEN THE HOUSE WAS ADJOURNED TO MEET AGAIN AT 10.00 A.M. i.e. ON TUESDAY THE 2ND OF SEPTEMBER, 2008)

- - - - -